

అంతర్జాతీయ లగోరీ పోటీలను వికారాబాద్‌లో శనివారం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సంజీవరావు

ఈనాడు
వికారాబాద్
ఆదివారం 20 ఆగస్టు 2017 16 పేజీలు

అభివృద్ధికే ప్రభుత్వ ప్రాధాన్యం

☛ రాష్ట్ర మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి
☛ ఉమ్మడి రంగారెడ్డి జడ్పీ సమావేశం



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, చిత్రంలో జడ్పీ అధ్యక్షురాలు సునీతారెడ్డి, పాలనాధికారులు ఎంవీ రెడ్డి, దివ్య తదితరులు

జిల్లా పరిషత్, న్యూస్‌టుడే: జిల్లాల్లో అభివృద్ధి పనుల నిర్వహణకు కోట్లాది రూపాయలను కేటాయిస్తున్నామంటూ రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి తెలిపారు. జడ్పీ అధ్యక్షురాలు పట్నం సునీతారెడ్డి అధ్యక్షతన శనివారం హైదరాబాద్‌లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మంత్రి హాజరవగా... వికారాబాద్, మేడ్చల్ జిల్లాల పాలనాధికారులు దివ్య దేవరాజన్, ఎంవీ రెడ్డి, మేడ్చల్ జిల్లా సంయుక్త పాలనాధికారి సుందర్ అబ్నార్ పాల్గొన్నారు. ముఖ్య వివరాలు ఇలా ఉన్నాయి...

- ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో రూ. రెండు వేల కోట్ల వ్యయంతో మిషన్ భగీరథ పనులు సాగుతున్నాయని, నిర్ణీత గడువులోగా ఇంటింటికీ రక్షిత నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామంటూ మంత్రి మహేందర్‌రెడ్డి వెల్లడించారు.
- రూ.367 కోట్ల వ్యయంతో 113 విద్యుత్తు ఉప కేంద్రాల నిర్మాణాలు చేపట్టి నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేస్తున్నామన్నారు.
- ఏకంగా రూ.1836కోట్ల నిధులతో రోడ్లు, భవనాలు, రూ.536 కోట్లుతో పంచాయతీరాజ్ సంస్థ రహదార్ల అభివృద్ధి సైతం చేపట్టామన్నారు.
- మిషన్ కాకతీయ పనుల్లో భాగంగా మూడు జిల్లాలోని 1,400 చెరువులను రూ.450 కోట్లతో పునరుద్ధరిస్తున్నట్లు వెల్లడించారు. సమావేశం ప్రారంభంలో కాంగ్రెస్ పార్టీ సభ్యుల ఆందోళనతో ఇరవై నిమిషాలపాటు చర్చ స్తంభించింది. సమావేశంలో ఎమ్మెల్యేలు మంచిరెడ్డి కిషన్ రెడ్డి(ఇబ్రహీంపట్నం), సుధీర్‌రెడ్డి(మేడ్చల్), ప్రకాశ్ గౌడ్(రాజేంద్రనగర్), కాలె యాదయ్య(చేవెళ్ల), సంజీవరావు(వికారాబాద్), ఎమ్మెల్సీలు నరేందర్ రెడ్డి, జనార్దన్‌రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు పలు అంశాలను ప్రస్తావించారు.

స్థానిక సంస్థల నిర్వీర్యం తగదు

వికారాబాద్: ప్రజాస్వామ్యబద్ధంగా స్థానిక సంస్థలకు చెల్లించాల్సిన నిధులను ప్రభుత్వం దారి మళ్లించి ఇతర అవసరాలకు వినియోగించుకుంటోందని ప్రతిపక్ష జడ్పీటీసీ సభ్యులు ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ చర్యల ఫలితంగానే జిల్లా పరిషత్తు, మండల పరిషత్తుల్లో పైసా లేకుండా ఖజానా ఖాళీ అయిందంటూ జడ్పీలో కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ ఏనుగు జంగారెడ్డి ఆధ్వర్యంలో జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు నినాదాలు చేస్తూ బైఠాయించారు. మంత్రి వారిని సముదాయించి తీర్మానం చేస్తామని వెల్లడించినా... అక్కడి నుంచి వెళ్లకపోవడంతో పోలీసులు రంగప్రవేశం చేశారు. దీంతో వారు ..మిగతా 2లో



బైఠాయించిన జడ్పీటీసీ సభ్యులు



పెసలు... రాలని పైసలు

విపణిలో వ్యాపారుల కుమ్మక్కు

రైతులకు దక్కని మద్దతు ధర

న్యూస్‌టుడే, తాండూరు

జిల్లాలో పెసల కొనుగోలులో వ్యాపారులు సిండికేట్ దందాకు తెరలేపారు. వానాకాలంలో సాగు చేసిన పెసల దిగుబడులు మూడు రోజుల నుంచే విపణిలకు విక్రయానికి వస్తున్నాయి. పరిమితంగా వస్తున్న సరకును కొనుగోలు చేయడానికి పోటీ పెరిగితేనే రైతులకు కాస్త ఎక్కువ ధర లభిస్తుంది. అయితే వ్యాపారులు కుమ్మక్కు కావడంతో.. వారు కూడబలుక్కుని నిర్ణయించిన ధరనే చెల్లిస్తున్నారు. ఈపరిణామం రైతులకు ఆర్థికంగా నష్టం కలిగిస్తుంది. మరోవైపు పంట సాగుకు పెట్టుబడి కోసం అప్పులు ఇచ్చిన వారికి డబ్బులు చెల్లించాల్సిన ఒత్తిడి ఉండడంతో విధి లేని పరిస్థితిలో అయిన కాడికి విక్రయించక తప్పడం లేదు. తాజా పరిస్థితిలో ప్రభుత్వం పెసల కొనుగోలుకు మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దింపితేనే ప్రయోజనం ఉంటుంది. ఇవీ వివరాలు...

జిల్లావ్యాప్తంగా 18 మండలాల్లోని రైతులు జూన్‌లో తొలకరి వర్షాలు కురవగానే 20 వేల ఎకరాల్లో పెసల విత్తనాలు వేశారు. పొలాల్లో తేమ శాతం అనుకూలంగా ఉండడంతో పైర్లు ఏపుగా పెరిగాయి. అయితే... పూత, కాత వచ్చే జులై మూడో వారం నుంచి వర్షాలు లేకపోవడంతో మొక్కలు వాడిపోవడం మొదలయ్యాయి. తర్వాత అడపాదడపా కురిసిన వర్షాలు కాస్త మేలు చేయడంతో పూత, కాత వచ్చింది. అంతకు ముందున్న వర్షాభావంతో పైర్లను చీడపీడలు ఆశించగా తెగుళ్ల బారిన పడ్డాయి. నివారణకు రైతులు రసాయన మందులను పిచికారీ చేయడంతో కోలుకున్నాయి. చీడపీడల ఉద్ధృతికి అనుగుణంగా రసాయ మందులను పిచికారీ చేయడానికి ఎకరాకు రూ.3000 వరకు ఖర్చు చేశారు. అయితే దిగుబడులు మాత్రం ఆశించిన స్థాయిలో ..మిగతా 7లో



ఎక్మాయి గుట్టలో నాపరాయి తవ్వకాలు చేసిన కోత యంత్రాలను పోలీసు ఠాణాకు తరలిస్తున్న రెవెన్యూ, పోలీసు సిబ్బంది

గుట్టల్లో గుట్టు రట్టు!

● ఠాణాకు చేరిన కోత యంత్రాలు ● కంగుతిన్న అక్రమ తవ్వకందారులు

న్యూస్‌టుడే, బషీరాబాద్

నాపరాయి అక్రమ తవ్వకందారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. బషీరాబాద్ మండలం ఎక్మాయిగుట్టపై ఉపపాలనాధికారి సందీప్‌కుమార్ శుక్రవారం దాడులు చేసి అక్రమ గనుల్లోని కోత యంత్రాలను జప్తు చేసిన విషయం తెలిసిందే. మొత్తం 25 కోత యంత్రాలను భారీ యంత్రం సహాయంతో ట్రాక్టర్లలో అమర్చి, బషీరాబాద్ ఠాణాకు తరలించారు. అధికారులు రావడం... వెళ్లడం పరిపాటేనంటూ అనుకున్న అక్రమార్కులు ఈ పరిణామంతో కంగుతిన్నారు. ఉపపాలనాధికారి ఆదేశాల మేరకు తహసీల్దార్ వెంకటయ్య, ఎస్సై షరీపుద్దీన్, వీఆర్‌ఓలు, వీఆర్‌ఏలంతా రాత్రి నాపరాయి గుట్టపైనే మకాం వేసి కోత యంత్రాలకు కాపాలాగా ఉన్నారు. ఉదయం నుంచే యంత్రాలను ఠాణాకు తరలించే పనిలో నిమగ్నమయ్యారు. గనుల్లో ఉన్న వాహనాలు, యంత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

అప్రమత్తమైన అక్రమార్కులు

ఎక్మాయి నాపరాయి గనుల్లో దాడుల చేసి యంత్రాలను స్వాధీనం చేసుకోవడంతో ఇదే తరహాలో తమ వద్ద కూడా ..మిగతా 7లో

'వికారాబాద్'పై సమగ్ర చర్చ

చొరవ తీసుకున్న మంత్రి మహేందర్‌రెడ్డి

వికారాబాద్: 'వికారాబాద్ జిల్లా గ్రామీణ ప్రాంతంతో కూడుకున్నది. అక్కడ అటవీ సంపదను అభివృద్ధి చేయాలి. హరితహారంలో భాగంగా లక్ష్యాలకు మించి మొక్కలు నాటాలి. వాతావరణ ఆధారిత పంటలపైనా రైతుల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వికారాబాద్ జిల్లాలో ఈ ఏడాది పత్తి పంట అధిక విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు. అందుకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి. దీనికి సంబంధించి ముందస్తుగా సిద్ధంగా ఉండాలి. గొర్రెల పంపిణీ కార్యక్రమం బాగానే జరుగుతోంది. కానీ... మత్స్య, ఉద్యాన శాఖల సిబ్బంది క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని ఫిర్యాదులు అందుతున్నాయి. జాగ్రత్త వహించండి. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజల్లోకి తీసుకెళ్లాల'ంటూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశాన్ని మంత్రి మహేందర్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం వివిధ శాఖలను సమీక్షించారు. ముందుగా వ్యవసాయ శాఖాధికారులు వికారాబాద్ జిల్లాకు సంబంధించి వివరాలు చెబుతుండగా ఖరీఫ్ సీజన్ జూన్‌లో ప్రారంభం అవుతుంది. ఇప్పటివరకు పంట రుణాలు ఇవ్వడంలో జాతీయ బ్యాంకులు మొండిచేయి చూపిస్తున్నాయన్నారు. పంటల బీమా చేసుకున్న రైతులకు పరిహారం చెల్లింపుల్లో జాప్యం జరుగుతోందన్నారు. అందువలనే రైతులు పంటల బీమాపై ఆసక్తి చూపడం లేదని పలువురు జడ్పీటీసీ సభ్యులు పేర్కొన్నారు. ఈ క్రమంలో ప్రతిపక్ష జడ్పీటీసీ సభ్యులు నిధులు ఇవ్వడం లేదంటూ నిరసన తెలిపారు. వారికి మంత్రి, ఎమ్మెల్యేలు నచ్చజెప్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. తర్వాత వారంతా సమావేశం నుంచి వాకౌట్ చేసి బయటకు వెళ్లిపోయారు. అనంతరం సమావేశం సాఫీగా సాగిపోయింది. వికారాబాద్ జిల్లాలో రహదారులు, భవనాల శాఖ ఆధ్వర్యంలోని కొనసాగుతున్న పనులు నెమ్మగా నడుస్తున్నాయని, ప్రజలు, ప్రజాప్రతినిధులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని మంత్రి హెచ్చరించారు. త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. టేకుల్‌పల్లి-జన్‌గుర్తి, నవాబ్‌పేట్ తారు రోడ్డు, నారాయణపూర్ వంతెన, చెన్‌గోముల్, పులుమద్ది, ఎర్రవల్లి గ్రామాల రహదారుల నిర్మాణంలో ఇబ్బందులను సభ్యులు సమావేశంలో ప్రస్తావించారు. గతంలో చేసిన పనులకు బిల్లులు రాలేదని, అందుకే ప్రస్తుతం గుత్తేదారులు పనులు



జడ్పీ సమావేశంలో పాల్గొన్న సభ్యులు

నిలిపేశారని పీఆర్ ఈఈ వివరించారు. అటవీ శాఖ భూముల నుంచి వెళ్లే రహదారులకు శాఖాపరమైన అడ్డంకులు ఎదురవుతున్నాయన్నారు. వెంటనే స్పందించిన మంత్రి ముందుగానే అనుమతులు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. కేసీఆర్ కిట్లు అందించిన నాటి నుంచి ప్రభుత్వ ఆసుపత్రుల్లో సుమారు 15 నుంచి 20 శాతం ప్రసవాలు పెరిగాయని వైద్యారోగ్య శాఖాధికారులు తెలిపారు. ఎం.ఆర్ కార్యక్రమంలో భాగంగా మొదటి విడతలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు టీకాలు వేస్తునామని, కొన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు దూరంగా ఉంటున్నారంటూ వైద్యారోగ్య శాఖాధికారులు మంత్రి దృష్టికి తెచ్చారు. వాటి జాబితాను తమకు అందిస్తే జేసీ ప్రత్యేకంగా వారితో మాట్లాడి పథకాన్ని అమలు చేయడానికి ఏర్పాట్లు చేస్తారని మంత్రి సూచించారు. 24 గంటలపాటు పనిచేయాల్సిన ఆసుపత్రుల్లో వైద్యులు అందుబాటులో ఉండటం లేదని, యాలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గతంలో ఉన్న వైద్యురాలు మంచిగా సేవలందించే వారని, ప్రస్తుతం అక్కడ మూడు నెలలుగా వైద్యులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని సభ్యుడు ఫిర్యాదు చేశారు. జిల్లా పాలనాధికారిణి దివ్య మాట్లాడుతూ జిల్లాలో రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు భవనం, ఇతర మౌలిక సదుపాయాల కల్పన పూర్తయ్యిందని, సిబ్బంది లేకపోవడంతో వాటిని ప్రారంభించలేకపోతున్నామన్నారు. వారం రోజుల్లో పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తామని ప్రకటించారు. ఉపాధి హామీలో 100 పనిదినాలు కల్పించడంలో రాష్ట్రంలోనే వికారాబాద్ జిల్లా మొదటి స్థానంలో కొనసాగుతోందని డీఆర్‌డీఓ జాన్సన్ తెలిపారు. హరితహారంలో ఇప్పటి వరకు 42 లక్షల మొక్కలు నాటామని వివరించారు. జిల్లాలో డంపింగ్ యార్డులు, శ్మశానవాటికలకు సంబంధించి స్థల సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. పోస్టల్ సిబ్బంది ధర్నా చేస్తున్నందున ఈనెల పింఛన్లు ఆలస్యమవుతున్నాయని వివరించారు. వ్యక్తిగత శౌచాలయాల బిల్లు బకాయిలు ఉన్నాయని పలువురు ప్రస్తావించగా గత నెల 20 వరకు చెల్లింపులు పూర్తయ్యాయని, అంతకంటే ముందు బిల్లులు ఉంటే ప్రత్యేకంగా మా దృష్టికి తీసుకురావాలని అధికారులు సూచించారు. 2019 సెప్టెంబరు 2 నాటికి రాష్ట్రం మొత్తం బహిరంగ మల, మూత్ర విసర్జన రహితంగా తీర్చిదిద్దుతామని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం వ్యవసాయానికకి తొమ్మిది గంటల విద్యుత్తు అందిస్తున్నామని, భవిష్యత్తు కాలంలో 24 గంటలు సరఫరా చేస్తామని విద్యుత్తు శాఖాధికారులు వివరించారు. దీన్‌దయాల్ గ్రామీణ యోజనలో భాగంగా రూ.125కే విద్యుత్తు మీటరు అందిస్తున్నామన్నారు. పరిగిలో రోజుకు పదిసార్లు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని, ఫీడర్లు, ఏ, బీ, సీ స్విచ్చులు ఏర్పాటు చేయాలని, వికారాబాద్‌లో మూడో ఫేజ్ విద్యుత్తు లైను లేకపోవడంతో 24 గంటలు వీధి లైట్లు వెలుగుతున్నాయని జడ్పీటీసీ సభ్యులు సభలో ప్రస్తావించారు. తగిన చర్యలు తీసుకుంటామని విద్యుత్తు శాఖాధికారులు పేర్కొన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో మొత్తం కొత్తగా 55 ఉపకేంద్రాలు వస్తున్నాయని ఇవి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే ఇబ్బందులు తొలగుతాయని వారు తెలిపారు.



వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించుకుంటున్న ఎస్పీ అన్నపూర్ణ

ఆరోగ్యంగా ఉంటేనే సరిగ్గా విధులు నిర్వహిస్తారు

జిల్లా పోలీసు అధికారిణి అన్నపూర్ణ

వికారాబాద్, న్యూస్‌టుడే: పోలీసులు ఆరోగ్యంగా ఉంటేనే ఏకాగ్రతతో విధులు నిర్వహించే అవకాశం ఉంటుందని, అందుకే పోలీసుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా పోలీసు అధికారిణి అన్నపూర్ణ తెలిపారు. శనివారం స్థానిక పోలీసు కార్యాలయం ఆవరణలో హైదరాబాద్ యశోద ఆస్పత్రి వైద్యుల బృందంతో నిర్వహించిన ఉచిత ఆరోగ్య శిబిరంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ.. పని ఒత్తిడితో సతమతమయ్యే పోలీసులకు ఆరోగ్యపరమైన సమస్యలు ఉత్పన్నమవుతాయని, విధులు నిర్వహించడం ఎంత ముఖ్యమో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని అన్నారు. ప్రతి పోలీసు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించుకోవడానికి పోలీసులతో పాటు వారి కుటుంబ సభ్యులు బారులు తీరారు. కార్యక్రమంలో డీఎస్పీ స్వామి, ఎస్బీ సీఐ బుర్రి శ్రీనివాస్, ఎస్ఐలు పాల్గొన్నారు.



బారులు తీరిన పోలీసు కుటుంబ సభ్యులు

అభివృద్ధికే ప్రభుత్వ ప్రాధాన్యం

(మొదటిపేజీ తరువాయి) సమావేశాన్ని బహిష్కరించి.. నినాదాలు చేస్తూ బయటికి వచ్చేశారు. తర్వాత ప్రతిపక్ష జడ్పీటీసీ సభ్యులు పటేళ్ల రాములు(ధారూర్), స్వరూప(పెద్దేముల్), జంగారెడ్డి(కందుకూరు), జల్లెన నరేందర్‌రెడ్డి(సరూర్‌నగర్) విలేకరులతో మాట్లాడుతూ... '14వ ఆర్థిక సంఘం, టీడీసీ, సీనరేజి, స్టాంప్ డ్యూటీ, మైనింగ్ తదితర పన్నుల్లో స్థానిక సంస్థలకు వాటా చెల్లించాల్సి ఉన్నప్పటికీ వాటిని విడుదల చేయడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తోంది. ఇదే సమస్యపై ఎన్ని సమావేశాలు నిర్వహించినా జిల్లా పరిషత్తు ఛైర్‌పర్సన్ మాట్లాడటం లేదు. ఎమ్మెల్యేలు వచ్చి ఇక్కడ దబాయిస్తున్నారు. మేమేమైనా మా సొంత ఇంటికి నిధులు అడుగుతున్నామా. ప్రజా ప్రతినిధులుగా ఎన్నికయ్యాం. వారికి కనీస మౌలిక సదుపాయాలు కల్పించడానికైనా నిధులు కావాలి. అందుకు ప్రతిపాదనలు పంపితే నిధులు లేవంటున్నారు. గ్రామాల్లో తలెత్తుకుని తిరగలేకున్నాం. మరోవైపు ప్రతిపక్షంలో ఉన్నామనే నిర్లక్ష్యంతో ప్రొటోకాల్ పాటించడం లేదు. వివిధ అభివృద్ధి పనులకు కనీసం ఆహ్వానం ఉండటంలేదు. శిలాఫలకాలపై అసలు మా పేర్లనే రాయడంలేదు. అదేమని అడిగితే పోలీసులతో బలవంతంగా గెంటేస్తామని బెదిరిస్తున్నారు. అందుకే సమావేశాన్ని వాకౌట్ చేశాం. కనీసం నిరసన తెలిపే హక్కు లేకుండా చేస్తున్నార'ని వాపోయారు.

గ్రామం యూనిట్‌గా బీమా ఇవ్వాలని కోరాం

– దివ్య, జిల్లా పాలనాధికారి, వికారాబాద్

పంటల బీమా పథకంతో రైతులందరికి ప్రయోజనం చేకూరేలా గ్రామం యూనిట్‌గా గుర్తించాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశాం. కేంద్రం ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంలో వ్యక్తిగతంగా రైతులు ప్రీమియం చెల్లిస్తున్నా.. పంట నష్టపోతే మండలం యూనిట్‌గా గుర్తిస్తారు. వ్యక్తిగతంగా నష్టపోయే రైతులకు బీమా వర్తించేలా పాలసీలో మార్పులు తేవాలని, గ్రామం యూనిట్‌గా గుర్తించాలని కేంద్ర ప్రభుత్వానికి నివేదించాం.

వ్యక్తిగత శౌచాలయాలు తప్పనిసరి

– ఎంవీ రెడ్డి, జిల్లా పాలనాధికారి, మేడ్చల్

మురుగుదొడ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు పాటించాలి. రెండు గుంతలు తీస్తేనే వందశాతం చెల్లింపులు జరుగుతాయి. స్థలం లేని పేదల ఇళ్లల్లో ఒకే గుంతలో రెండు భాగాలుగా చేసి నిర్మిస్తే బిల్లులు ఇచ్చే వెసులుబాటు ఉంది. సంపూర్ణ పారిశుద్ధ్య జిల్లాగా మేడ్చల్ ఇటీవల గుర్తింపు సాధించింది.

తెలంగాణ పునర్ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

పరిగి, న్యూస్‌టుడే: తెలంగాణ పునర్ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని మాజీ ఉప సభాపతి కొప్పుల హరీశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక తితిదే కల్యాణ మండపంలో రాష్ట్రోపాధ్యాయ సంఘం 70 వసంతాల సంబరాల్లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న వృత్తిపరమైన సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామని చెప్పారు. ఉపాధ్యాయులు మాత్రం ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకునే బాధ్యతను తీసుకోవాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలే బలోపేతంగా మారి మెరుగైన విద్యను అందిస్తున్నాయని చెప్పారు. అంతరించిపోతున్న నైతిక విలువలను కాపాడాలని ఉపాధ్యాయులను కోరారు. అనంతరం ఎస్టీయూ రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి జి.సదానంద్‌గౌడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో అన్ని సంఘాల కంటే ఎస్టీయూ ముందుంటుందని చెప్పారు. సర్వీస్ రూల్స్ వచ్చినందున ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు పూర్వ జిల్లాల స్థాయిలో చేపట్టాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు ఎం.బసిరెడ్డి మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉప సంహరించుకోవాలని చెప్పారు. సీపీఎస్ అంతమొదించే వరకు ఎస్టీయూ అవిశ్రాంత పోరు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో విపణి ఛైర్మన్ ఆర్.ఆంజనేయులు, ప్రాదేశిక సభ్యుల సంఘం మాజీ సంఘం అధ్యక్షుడు సురేందర్‌కుమార్, సంఘ జిల్లా, మండల బాధ్యులు సి.మాణిక్యరెడ్డి, ప్రమోద్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, రహీంఖాన్, షఫి, దయాకర్, ఖయూం, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న హరీశ్వరెడ్డి

లారీ - కారు ఢీ ఐదుగురికి గాయాలు

బొంరాస్‌పేట, న్యూస్‌టుడే: హైదరాబాద్ - బీజాపూర్ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి గాయాలయ్యాయి. ఎస్సై వెంకటేశ్వర్లు కథనం ప్రకారం. . మండల పరిధిలోని జాతీయ రహదారిపై మెట్లకుంట శివారులో గుల్బర్గ నుంచి చిలుకూరు వెళ్తున్న కారు ఎదురుగా వస్తున్న లారీని ఢీకొంది. దీంతో విశ్వనాథం, శాంతాబాయి, నర్సమ్మలకు తీవ్ర గాయాలు కాగా వినయ్‌కుమార్, యామినిలకు స్వల్పంగా గాయాలయ్యాయి. కేసు నమోదు చేసి చికిత్స కోసం 108 వాహనంలో ఆస్పత్రికి తరలించినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.



ప్రమాదానికి గురైన కారు

రుణం పెంపు.. రైతన్నకు ఊరడింపు!

ఆర్బీఐ ప్రకటనతో వేలాది మందికి ఎంతో ప్రయోజనం

న్యూస్‌టుడే, పరిగి



వరి సాగుకు సన్నద్ధం



రుణ పంపిణీ గురించి తెలుసుకుంటున్న పాలనాధికారిణి దివ్య

పంట రుణాలను పెంచేందుకు రిజర్వు బ్యాంకు దృష్టి సారించింది. ఇప్పటివరకు కొనసాగుతున్న నిబంధనలను సడలించేందుకు కసరత్తులు జరుగుతున్నాయి. స్వల్ప కాలిక పంట రుణం కింద ఇది వరకు రూ.లక్ష వరకే పరిమితి ఉంది. ఇకపై దీనిని రెండు రెట్లు పెంచబోతోంది. కేంద్రం నిర్ణయం మేరకు 2017-18 రైతులకు రాయితీతో కూడిన వడ్డీపై ఒక్కొక్కరికి రూ.3లక్షల వరకు స్వల్ప కాలిక పంట రుణాలను అందజేయనుంది. వార్షిక వడ్డీ రేటును ఏడు శాతం నిర్ణయించగా సత్వరం రుణాలు తిరిగి చెల్లించే వారికి అది నాలుగు శాతం వరకు తగ్గుతుందని ప్రకటించింది. ఈ పథకం కింద ఎలాంటి ఇబ్బందులు లేకుండా అర్హులైన రైతులందరూ ప్రయోజనం పొందేలా చూస్తోంది. ఈ సందర్భంగా పథకం వల్ల కలిగే ప్రయోజనాలు తదితర అంశాలపై న్యూస్‌టుడే అందిస్తున్న కథనం.

ఇప్పటిదాకా రూ.లక్షకే అనుమతి

చిన్న, సన్న కారు రైతులకు ఇప్పటిదాకా రూ.లక్ష వరకు మాత్రమే రుణ పరిమితి ఉంది. ఇస్తున్న రుణంలో మూడు శాతం ప్రభుత్వం అందజేస్తుండగా నాలుగు శాతం మేరకు రైతులు భరిస్తున్నారు. ఉదాహరణకు ఒక రైతు రూ.3లక్షలు పంట రుణంగా తీసుకుంటే ఆరు నెలల కాల వ్యవధిలో చెల్లించాలి. ఇందుకు వడ్డీ మొత్తం రూ.10,414 అవుతుండగా అందులో నాలుగు శాతం రాష్ట్ర ప్రభుత్వం మరో మూడు శాతం కేంద్ర ప్రభుత్వం భరిస్తోంది. నిర్ణీత గడువులోగా చెల్లించిన రైతులకు మాత్రమే ఈసదుపాయం వర్తిస్తుందని బ్యాంకర్లు చెబుతున్నారు. అయితే ప్రస్తుతం మొత్తం వడ్డీని తీసుకుని ప్రభుత్వం నుంచి వచ్చిన తరువాత రైతుల్లో ఖాతాల్లో జమవుతున్నాయి. కానీ ఈవిషయం పట్ల రైతులకు అవగాహన లేకుండా పోయింది.

ఆధార్‌తో అక్రమాలకు అడ్డుకట్ట

రుణ మంజూరులో జరుగుతున్న అవకతవకలకు అడ్డుకట్ట వేసేందుకు పనిలో పనిగా ఆర్బీఐ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇప్పటికే ఇతర జిల్లాల్లో కోట్లాది రూపాయల కుంభకోణం చోటు చేసుకుంది. ఇలాంటి వాటిని క్షేత్రస్థాయిలో నిలువరించేందుకు ఆధార్‌ను అనుసంధానించానున్నారు. దీంతో బినామీ ఖాతాలు లేకుండా పోతాయని భావిస్తున్నారు. జిల్లా అచ్చంగా వ్యవసాయాధారిత ప్రాంతం కావడంతో 1.73లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో సాధారణ సాగు ఉంది. సుమారు రెండున్నర లక్షల మేరకు సన్న, చిన్నకారు రైతులు ఉన్నారు. రూ.3లక్షల వరకు రుణం తీసుకునే రైతుల సంఖ్య కూడా 50 వేల వరకు ఉండవచ్చని వ్యవసాయ శాఖ అధికారుల అంచనా. వరి, పత్తి, పసుపు, చెరకు పంటలకు పెట్టుబడి వ్యయం అధికంగా ఉంటోంది. ప్రధాన పంటలు కూడా ఇవే కావడంతో పేద రైతులకు ప్రయోజనం కలగనుంది. తీసుకున్న రుణాలపై వడ్డీని మొదట మొత్తంగా తీసుకుంటున్నా తాము వారి వ్యక్తిగత ఖాతాల్లో జమ చేస్తున్నామని బ్యాంకర్లు చెబుతున్నా తమకు మాత్రం అందడం లేదని ఈవిషయంలో బ్యాంకర్లే స్పష్టత ఇవ్వాలని అన్నదాతలు కోరుతున్నారు. రుణాలు క్రమం తప్పకుండా చెల్లిస్తున్న వారి వద్ద నుంచి ప్రభుత్వం అందించే వాటాను ముందుగానే మినహాయించి తీసుకోవాలని పలువురు రైతులు పేర్కొంటున్నారు. రుణమాఫీ జరిగినా అప్పులు మాత్రం అలాగే మిగిలి ఉంటున్నాయని వాపోతున్నారు.

వడ్డీలేనివి అందించాలి..

–బాబయ్య, ఉత్తమ రైతు



వ్యవసాయం పండగ కావాలంటే వడ్డీ లేని పంట రుణాలను మంజూరు చేయాలి. ఇప్పటికే రాయితీల విషయంలో కోత పెట్టడంతో రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. కూలీల కొరత, పెట్టుబడి మోత, ప్రకృతి వైపరీత్యాలు సహకరించకపోవడంతో వ్యవసాయం చేసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. భూయజమానులు సైతం కూలీలుగా మారిపోతున్నారు. తీసుకున్న రుణం క్రమం తప్పకుండా చెల్లించే వారికి ఉచితంగా లేకపోయినా ఒక శాతం వడ్డీతో రుణాలు అందించి ప్రోత్సహించాలి. ఈవిధానంతో బ్యాంకులు పనిచేస్తే రుణాల చెల్లింపు నూటికి నూరు శాతం జరుగుతుంది.

పుణ్యకాలం గడుస్తుంది

– బి.సుభాష్‌రెడ్డి, ఉత్తమ రైతు



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బ్యాంకులకు ఎప్పటికో వడ్డీని అందిస్తున్నాయి. అవి విడుదలయ్యాక బ్యాంకులకు చేరి బ్యాంకుల నుంచి రైతుల వ్యక్తిగత ఖాతాల్లోకి మార్చే సరికి పుణ్యకాలం గడుస్తోంది. ఈలోపు బ్యాంకులు వడ్డీని రైతుల వద్ద నుంచి ముక్కుపిండి వసూలు చేస్తున్నాయి. ఈ గందరగోళంతో రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. కేంద్రం ప్రకటించిన వడ్డీకి సంబంధించి త్వరగా జీఓను విడుదల చేయాలి. జీఓ వచ్చేంత వరకు బ్యాంకర్లు రైతులను వదలరు. దీంతోనే ఇటు బ్యాంకులు అటు రైతుల మధ్య గల సత్సంబంధాలు దెబ్బతింటున్నాయి. సకాలంలో రుణం చెల్లించిన రైతులకు వడ్డీ అన్న సమస్య లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. ఇలాంటి సుహృద్భావ వాతావరణం రైతులు, బ్యాంకుల మధ్య ఏర్పడితేనే ఆర్థిక ప్రగతి సాధ్యపడుతుంది. బ్యాంకులు కూడా ఎన్‌పీఏ (నిరర్థక ఆస్తులు) నుంచి బయటపడతాయి.

సక్రమంగా చెల్లించే వారికి చక్కటి అవకాశం

– వీవీఎన్.శాస్త్రి, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్



రైతులకు ఏడు శాతం వడ్డీతో పంట రుణాలు అందించడం చాలా మంచిది. ఇందులో ఇటు కేంద్రం నుంచి అటు రాష్ట్రం నుంచి తమ వాటాను బ్యాంకులకు అందజేస్తుంటాయి. తీసుకున్న రుణం నిర్ణీత గడువు ముగిసే లోపు రెన్యూవల్ చేసుకునే రైతులకు ఇదో చక్కటి అవకాశం. జీఓ విడుదలైన వెంటనే దీనిని తక్షణం అమల్లోకి తీసుకువస్తాం. ప్రస్తుతానికి రైతుల నుంచి వడ్డీని వసూలు చేసి తరువాత వారి ఖాతాల్లో జమ చేస్తున్న మాట వాస్తవమే. కానీ ఈవిషయంలో వారికి అవగాహన లేకపోవడంతో సమన్వయం దెబ్బతింటోంది. తమకు బ్యాంకర్లు తిరిగి వడ్డీని అందజేస్తున్న అనుభూతి లేకుండా పోతోంది. అక్టోబరు ఒకటి నుంచే క్షేత్రస్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించతలపెట్టాం. రబీలో ఆశించిన మేరకు రుణాలను అందించాలన్నది లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతాం.

రుసుంలపైనే దృష్టి.. సౌకర్యాలు నాస్తి

ప్రైవేటు కళాశాలల్లో భోజనం చేసేందుకు ఏర్పాట్లు కరవు

న్యూస్‌టుడే, వికారాబాద్ టౌన్

తల్లిదండ్రులు వేలాది రూపాయలను రుసులుగా చెల్లిస్తూ తమ పిల్లలను ప్రైవేటు కళాశాలలకు పంపిస్తున్నారు. ప్రవేశాల సమయంలో అన్ని వసతులు ఉన్నాయని, ఏమి అవసరమున్న వెంటనే అందుబాటులోకి తెస్తామంటూ హామీ ఇస్తున్న విద్యా సంస్థల యాజమాన్యాలు ఒకసారి విద్యా సంవత్సరం ప్రారంభమయ్యాక మిన్నకుంటున్నారు. కనీసం మధ్యాహ్న భోజనం చేసేందుకు కూడా ఏర్పాట్లు లేకపోవడం గమనార్హం. జిల్లాలో ప్రయివేటు రంగంలో 52 జూనియర్, 16 డిగ్రీ కళాశాలలు నడుస్తున్నాయి. చాలావాటిల్లోనూ పరిస్థితి ఒకేలాగుంది. యాజమాన్యాల నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులు మధ్నాహ్నం సమయంలో కళాశాలల బయటి వస్తూ మైదానాలు, శిథిల డాబాలపైన, మెట్లమీద, గ్రంథాలయాల సంస్థలు... ఇలా ఎక్కడ ఖాళీ స్థలం ఉంటే అక్కడ కూర్చొని భోజనాలు చేసే పరిస్థితి నెలకొంది. శిథిల దశలో ఉన్న భవనాలతో ముప్పు పొంచి ఉన్నా వారు పట్టించుకోవడంలేదు. సంబంధిత శాఖ అధికారులు సైతం ప్రయివేటు కళాశాలల్లో సౌకర్యాలు ఉన్నాయా లేదా అనేకోణంలో పరిశీలించడంలేదు. వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



వికారాబాద్‌లోని బ్లాక్ గ్రౌండ్‌లో మధ్యాహ్న భోజనాలు చేస్తున్న విద్యార్థులు

26న జిన్‌గుర్తికి కేంద్ర మంత్రుల రాక

తాండూరుగ్రామీణ: ఈ నెల 26తేదీన తాండూరు మండలం జిన్‌గుర్తికి కేంద్ర మంత్రులు రానున్నారు. ఏకలవ్య ఫౌండేషన్, ఓఎన్‌జీసీల భాగస్వామ్యంతో జిన్‌గుర్తి శివారులోని సేంద్రీయ వ్యవసాయ పరిశోధన, శిక్షణ కేంద్రానికి సంబంధించి శిలాఫలకాన్ని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్ ఆవిష్కరించనున్నారు. కార్యక్రమానికి కేంద్ర కార్మికశాఖ మంత్రి బండారు దత్తాత్రేయ, రవాణా శాఖ మంత్రి పి.మహేందర్‌రెడ్డి, ఆర్ఎస్ఎస్ ప్రతినిధి భాగయ్య, నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి హాజరవుతారని ఏకలవ్య ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు.

జిల్లా కబడ్డీ జట్టుకు బాలికల ఎంపిక

పెద్దేముల్: జిల్లా స్థాయిలో జరిగే బాలికల అండర్ -14, అండర్ -17 కబడ్డీ పోటీలకు పెద్దేముల్ జోనల్ స్థాయిలో ఎంపిక ప్రక్రియ పూర్తి చేసినట్లు జోనల్ కారదర్శి రాధాకృష్ణ తెలిపారు. తెలంగాణ క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో పెద్దేముల్ మండలంలోని కందనెల్లి ఉన్నత పాఠశాల మైదానంలో బాలికల విభాగానికి సంబంధించిన ఎంపికలు శనివారం జరిగాయి. రెండు విభాగాల్లో కలిపి 14 మంది చొప్పున 28మంది విద్యార్థునులను ఎంపిక చేశారు. ఎంపికైన వారిలో పెద్దేముల్, ధారూర్, కోట్‌పల్లి మండలాల విద్యార్థులు ఉన్నారు. వీరిని వికారాబాద్‌లో జరిగే జిల్లా పోటీలకు తీసుకువెళ్తామని వ్యాయామ ఉపాధ్యాయులు హరికృష్ణ, కృష్ణయ్య, గోపిక, శ్వేత, మధు తెలిపారు.

టెక్ మహీంద్ర ఫౌండేషన్ ఉచిత ఉపాధి శిక్షణ

కాచిగూడ: గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని నిరుద్యోగ యువతీ యువకులకు టెక్ మహీంద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత ఉపాధి శిక్షణ ఇస్తున్నట్లు హెచ్‌సీహెచ్‌డబ్ల్యూ సంస్థ కో-ఆర్డినేటర్ శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి, ఇంటర్, డిగ్రీ ఉత్తీర్ణులు/అనుత్తీర్ణులైన 18 నుంచి 27 ఏండ్ల మధ్య వయస్సు ఉన్న వారికి కంప్యూటర్ బేసిక్స్, ఎంఎస్-ఆఫీస్ 2010, స్పోకెన్ ఇంగ్లిష్, ఇంటర్నెట్ కాన్సెప్ట్స్, ఇంగ్లిష్ టైపింగ్, కమ్యూనికేషన్, ఇంటర్వ్యూ స్కిల్స్‌లో 4 నెలల ఉచిత శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. బీకాం ఉత్తీర్ణులకు టాలీ ఈఆర్‌పీ 9, బేసిక్ అక్కౌంట్స్, అడ్వాన్స్‌డ్ ఎంఎస్-ఎక్సెల్, స్పోకెన్ ఇంగ్లిష్ వంటి కోర్సులలో శిక్షణతో పాటు ఉపాధి కల్పిస్తామన్నారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 22లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. ఇతర వివరాలకు ఫోన్ నెంబర్లు: 7674985461, 040-65558777 ను సంప్రదించాలని కోరుతున్నారు.

పరిగి

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

కోస్గి, న్యూస్‌టుడే: విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రిన్సిపల్ శ్రీలతా నరేందర్ సూచించారు. శనివారం స్థానిక స్కాలర్స్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ డేలో ఆమె మాట్లాడారు. విద్యార్థుల మధ్య చక్కని స్నేహభావం ఏర్పడేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. ఇష్టంగా చదవడంతో ఉన్నతంగా రాణించవచ్చని సూచించారు. విద్యార్థులు చేపట్టిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం కళాశాల టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు జ్ఞాపికలు అందించి అభినందించారు.

పనిచేయని చేతిపంపు.. ప్రమాదకరంగా బావి

పంపును అందుబాటులోకి తేవాలి

సోమన్‌గుర్తి, (పూడూరు): మండల పరిధిలోని సోమన్‌గుర్తి ప్రాథమిక పాఠశాల సమీపంలో ఉన్న చేతి పంపును అందుబాటులోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు. గ్రామానికి మంచినీరు సరఫరా అవుతున్నా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినప్పుడు ఉపయోగ పడుతుందని చెప్పారు. గత కొంత కాలంగా పనిచేయక పోవటంతో సమస్య వచ్చినప్పుడు నీటి కోసం ఇబ్బందులు పడాల్సి వస్తుందని వాపోతున్నారు. ఇప్పటికైనా పట్టించుకుని వెంటనే మరమ్మతులు చేయాలని వారు కోరుతున్నారు.



నిరుపయోగంగా మారిన చేతిపంపు ఇదే

ఇళ్లమధ్య నిరుపయోగ బావి

చన్‌గోముల్(పూడూరు): మండల పరిధిలోని చన్‌గోముల్ కింది వైపు వీధిలో పాడుబావి ప్రమాదకరంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో మంచినీటి కోసం ఉపయోగించుకునేదని చెప్పారు. గత కొంత కాలంగా బావి వాడకంలో లేకపోవటంతో నిరుపయోగంగా మారిందని తెలిపారు. బావి పైన ఎలాంటి కప్పు లేకపోవటంతో చిన్నారులు ఆడుకుంటూ ప్రమాదం బారిన పడేందుకు ఆస్కారం ఉంటుందని పేర్కొంటున్నారు. ఇప్పటికయినా పట్టించుకుని పైన కప్పును ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



వాడకంలో లేని బావి

ఫోకస్

వేలాడే తీగలను సరిచేయండి



చర్చి ప్రదేశంలో వేలాడుతున్న తీగలు

పెద్దఉమ్మెంతాల్(పూడూరు): మండల పరిధిలోని పెద్దఉమ్మెంతాల్ లోని వీధుల్లో వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయాలని స్థానికులు కోరుతున్నారు. గత కొంత కాలంగా మరమ్మతులు చేయక పోవటంతో తీగలు పూర్తిగా కిందకు వచ్చాయని పేర్కొంటున్నారు. ఇళ్ల పైన ఉండటంతో ప్రమాదం జరిగే పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకవెళ్లినా పట్టించుకోవటం లేదని చెబుతున్నారు. చేసేది ఒకదానికి ఒకటి తగల కుండా తీగలకు రాళ్లను కట్టి వేలాడకుండా తగిలేసినట్లు చెప్పారు.

ప్రయాణ ప్రాంగణంలో దీపాలు ఏర్పాటుచేయాలి

మన్నెగూడ(పూడూరు): మండల పరిధిలోని మన్నెగూడ ప్రయాణ ప్రాంగణంలో వీధి దీపాలను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. బస్టాండు ఆవరణలో చీకటి పడితే అంధకారం నెలకొంటుందని పేర్కొంటున్నారు. ఇక్కడి నుంచి నిత్యం ఎంతో మంది రాకపోకలు సాగిస్తుంటారని పేర్కొంటున్నారు. గత కొంత కాలంగా లైట్లు సక్రమంగా వెలగక పోవటంతో రాత్రివేళల్లో ప్రయాణికులు ఇబ్బందులు పడాల్సి వస్తుందని చెప్పారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు పట్టించుకుని తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



అలంకారప్రాయంగా ఉన్న లైట్లు

23న బాలికల ఖోఖో పోటీల ఎంపిక



వ్యాయామ ఉపాధ్యాయులు, యువజన సమాఖ్య సభ్యులు

దిర్సంపల్లి(దోమ), న్యూస్‌టుడే: దోమ మండలం దిర్సంపల్లి ఉన్నత పాఠశాలలో ఈనెల 23న జరిగే జోనల్‌స్థాయి స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలకు అన్ని సిద్ధం చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యాదయ్య తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు, ఆ గ్రామ యువజన సంఘాల సమాఖ్య సభ్యులు కలసి మైదానం చదును చేసి చెత్తను తొలగించారు. క్రీడలకు అనువైన స్థలం పరిశీలించారు. అండర్ -14, 17 బాలికల ఖోఖో క్రీడా పోటీల ఎంపిక జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జోనల్ సెక్రెటరీ ఎండీ ఖాజా, పాఠశాల ఛైర్మన్ రవూఫ్, ఎంపీటీసీ సత్యయ్య తదితరులు పాల్గొన్నారు.

రుణ మంజూరుకు కృషి



గుర్తింపు కార్డులను అందజేస్తున్న ఎంపీడీఓ

కుల్కచర్ల: ఫోటోగ్రఫి ఓ కళ. వేల పదాలు చెప్పని భావాన్ని ఒక్క ఛాయాచిత్రం చెప్పగలుతుందని కుల్కచర్ల ఎంపీడీఓ సురేష్‌బాబు పేర్కొన్నారు. ప్రపంచఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటోగ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. సంఘం నాయకులు సీనియర్ ఫోటోగ్రాఫర్లు మిద్దె నర్సింలు, గంగాధర్, మహిపాల్, శ్రీనివాస్ తదితరులు స్థానిక బాలికల పాఠశాలలో ఫోటోగ్రఫీపై వ్యాసచన పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులను ప్రదానం చేసారు. అయ్యప్ప దేవాలయం సమీపంలో ఓ పూరిగుడిసెలో అనాథలు శంకర్, ఆయన తల్లికి బ్లాంకెట్లను అందజేసారు. వైద్యాధికారి మురళీకృష్ణ, ఫార్మసిస్ట్ మల్లేష్ తదితరులతో కలసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఏటా ఉమ్మడి లబ్ధిదారుల శిబిరాలు ఆయా గ్రామాల్లో జరుగుతుంటాయని సంబంధిత గ్రామం నుంచి బ్యాంకుల ద్వారా రుణాలను ఇప్పించేందుకు శ్రద్ధ వహిస్తానని ఎంపీడీఓ అన్నారు. అనంతరం ఫోటోగ్రాఫర్ల సంఘం జిల్లా నాయకులు మిద్దె నర్సింలు తదితరులు మాట్లాడుతూ తాము ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు. గండేడ్, దోమ మండలాల ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

రక్త గ్రూపును తెలుసుకోండి

కుల్కచర్ల గ్రామీణ, న్యూస్‌టుడే : రక్త గ్రూపును తెలుసుకోవడం చాలా అవసరం అని యంగ్ లీడర్స్ మండల కోఆర్డినేటర్ లక్ష్మణ్ అన్నారు. యంగ్ లీడర్స్ ఆధ్వర్యంలో శనివారం పీరంపల్లి గ్రామంలో రక్త గ్రూపు నమూనా పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసర సమయంలో రక్తం ఉపయోగం ఉంటుందన్నారు. సరైన సమయంలో రక్తం అందక చాలా మంది మరణించిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. సరైన సమయంలో బాధితులకు రక్తం అందించడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చునన్నారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని ఆయన కోరారు. రక్తాన్ని తరుచుగా దానం చేయడం ద్వారా మనలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో పీరంపల్లి సర్పంచ్ మల్లమ్మ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



రక్త గ్రూపు గుర్తింపు కార్డును అందిస్తున్న లక్ష్మణ్



జ్ఞాపికను అందిస్తున్న సమాఖ్య ఏపీఎం బందెయ్య, సిబ్బంది

అందరి కృషివల్లే గుర్తింపు

దోమ, న్యూస్‌టుడే: మీ అందరి కృషి వల్లే ప్రభుత్వం జిల్లా ఉత్తమ అధికారిగా గుర్తించిందని ప్రత్యేకాధికారి (పీడీ) జాన్సన్ అన్నారు. మండల కేంద్రం దోమలో మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఉత్తమ పీడీగా ప్రభుత్వం ఎంపిక చేసినందుకు గాను ఆయనకు సన్మానం ఏర్పాటు చేశారు. ఈ సంధ్భంగా మాట్లాడుతూ అప్పగించిన పనులు మనమంతా మరింత నిబద్ధతతో చేసి గుర్తింపు తీసుకొద్దామని సూచించారు. ఆయన సేవలను కొనియాడారు.

గురుకుల పాఠశాల కోసం స్థలం సర్వే

బురాన్‌పూర్, బొంరాస్‌పేట: మండలంలోని బురాన్‌పూర్‌కు మంజూరైన బీసీ బాలికల గురుకుల విద్యాలయం సొంత భవనం నిర్మాణానికి అనువైన స్థలం కోసం అధికారులు సర్వే మొదలు పెట్టారు. ఇటీవల ఉపపాలనాధికారి సందీప్‌కుమార్ ప్రభుత్వ భూమి సర్వేనంబరు 254లో స్థలం పరిశీలించడంతో శనివారం మండల సర్వేయర్ మల్లేశం, గ్రామరెవెన్యూ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామస్థులతో కలిసి పాఠశాల నిర్మాణానికి అవసరమైన 10 ఎకరాల భూమిని గుర్తించి హద్దులు ఏర్పాటు చేశారు. దీనిపై ఉన్నతాధికారులు తుది నిర్ణయం తీసుకోనున్నట్లు వారు వెల్లడించారు.

భూముల సర్వే పక్కాగా నిర్వహించాలి

దోమ, న్యూస్‌టుడే: సర్వేను పక్కాగా నిర్వహించాలని తహసిల్దార్ హాజీ ఉన్నీసా అన్నారు. శనివారం దోమ మండలం పాలేపల్లిలో నిర్వహిస్తున్న సమగ్ర సర్వేను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏళ్ల నుంచి తప్పులు దొర్లి వివాదాలకు కారణమవుతున్న సమస్యలన్నీ పరిష్కరించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. వెబ్‌ల్యాండ్‌లో ఓ రకంగా ఉంటే మ్యాన్యువల్‌లో మరొకటి, ఆన్‌లైన్ పహాణీలో ఇంకో విధంగా తేడాలు ఉండడంతో రైతుల మధ్య తగాదాలు వస్తున్నాయన్నారు. వీటిని సరిచేయడానికి ఇరువురి సమక్షంలో కృషి చేస్తున్నట్లు తెలిపారు. చిన్నపొరపాట్లను వారి ముందే చెప్పి లబ్ధిదారుల అనుమతితోనే సవరిస్తున్నామన్నారు. సమస్యాత్మకంగా ఉన్నవాటిని తరువాత పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. ఇరువురి మధ్య అంగీకార దోరణి ఉంటేనే వాటిని రికార్డు ప్రకారం ఇరువురికి తగు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తున్నమన్నారు. అందుకు ప్రతి రైతు సర్వే సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ సర్వే పక్కాగా అమలవుతే భవిష్యత్‌లో ఎలాంటి భూసమస్యలు రావని వివరించారు. కార్యక్రమంలో సర్వేబృందం సభ్యులు కృష్ణ, అనురాధ, రవిందర్, పాల్గొన్నారు.



సర్వేను పరిశీలిస్తున్న హాజీ ఉన్నీసా

ఘనంగా ఆంజనేయ స్వామికి పూజలు

గొడుగోనిపల్లి(దోమ), న్యూస్‌టుడే: శ్రావణ శనివారం చివరి రోజు దోమ మండల పరిధిలోని గొడుగోని పల్లి మాణిక్యమ్మ ఆశ్రమంలో ఆలయంలోని ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామిని సింధూరంతో అలంకరించారు. ఏటా ఆలయం చుట్టూ ఎద్దుల బడ్లు తిప్పే ఆనవాయితీ ఉంది. ఈసారి ఎద్దుల బదులు ట్రాక్టర్లతో ప్రదక్షిణలు చేయించారు. మొక్కులు తీర్చుకున్నారు. ఆశ్రమంలోని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ప్రదక్షిణ సందర్భంగా గోవింద నామ స్మరణతో ఆలయ పరిసరాలు మారు మోగాయి. ఈ సందర్భంగా సర్పంచి నర్సిములు,. సత్యయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న భక్తులు

మద్దూరులో హరికథా కాలక్షేపం

మద్దూరు, న్యూస్‌టుడే: శ్రావణమాసం ఆంజనేయస్వామి ఉత్సవాల సందర్భంగా మద్దూరులో హరికథా కాలక్షేపం ఏర్పాటు చేశారు. పట్టణంలోని పాతబస్టాండ్‌లో నిర్వహించిన వేదికపై కర్నూల్ జిల్లాకు చెందిన హరికథ కళాకారుల బృందం సభ్యులు రామాయణంలోని అనేక సన్నివేశాలను హరికథ రూపంలో వెల్లడించారు.

పరిగి

ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

పూడూరు: మండల పరిధిలోని ఎన్కెపల్లి శివారులో ఉన్న ఆదర్శ పాఠశాలలో ఇంటర్‌లో చేరేందుకు ఆసక్తిగల విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని పాఠశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఫాతిమా తెలిపారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో ఆయా గ్రూపుల్లో ఖాళీలు ఉన్నాయని చెప్పారు. అర్హులైన విద్యార్థులు తమ ధ్రువీకరణ పత్రాలతో పాఠశాలలో సంప్రదించాలని కోరారు.

తపాలా ఉద్యోగుల సమ్మె... పింఛనుదారులకు ఇక్కట్లు


సమ్మె చేస్తున్న సిబ్బంది


పింఛన్ల కోసం వేచిచూస్తున్న వృద్ధులు

కుల్కచర్ల, న్యూస్‌టుడే: మూడు రోజులుగా తపాలా ఉద్యోగులు తమ సమ్మెను కొనసాగిస్తుండటంతో తపాల కార్యాలయం ద్వారా అందే సేవలు స్తంభిస్తున్నాయి. కుల్కచర్ల మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన పోస్టల్ ఉద్యోగులు మండల కేంద్రంలోని పోస్టాఫీసు ముందు ఆందోళనను నిర్వహిస్తున్నారు. దీనివల్ల ఆసరా పథకం కింద పింఛన్ల పంపిణీ కొనసాగడం లేదు. ఎప్పటి మాదిరి గానే పింఛన్లను తీసుకుపోదామని తపాలా కార్యాలయానికి చేరుకున్న వృద్ధులు తదితరులు గంటల తరబడి వేచిచూశారు. ఈ సందర్భంగా తపాలా ఉద్యోగుల సంఘం నాయకులు వేణు, బుచ్చిలింగం, లక్ష్మణ్ తదితరులు మాట్లాడారు. ఏళ్ల నుంచి అతి తక్కువ వేతనాలతో తమ శ్రమను దోచుకుంటున్నారని అన్నారు. న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని ఎన్నిమార్లు కోరుతున్నా స్పందన లేకుండాపోతోందని అన్నారు. విధిలేని పరిస్థితుల్లో నిరవధిక సమ్మెకు దిగాల్సి వచ్చిందని అన్నారు. నేడు అన్ని రకాల ధరలు పెరిగి ఉన్న నేపథ్యంలో ఏడెనిమిది వేలతో ఎలా నెట్టుకురావాలని ప్రశ్నించారు. 30 ఏళ్ల నుంచి విధుల్లో ఉన్నా ఈ చాలీచాలని వేతనంతో తమ కుటుంబాలను ఎలా నెట్టుకురావాలని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే తమ న్యాయమైన డిమాండ్లపై స్పందించాలని అన్నారు. సమస్య పరిష్కారం అయ్యేంత వరకు రాజీలేని పోరాటం చేస్తామని తపాలా ఉద్యోగులు స్పష్టం చేశారు.

ఏకరూప దుస్తుల కుట్టుపై విచారణ


ప్రధానోపాధ్యాయులతో సమావేశమైన విచారణ అధికారులు

పరిగి, న్యూస్‌టుడే: నిబంధనలకు విరుద్ధంగా ఏకరూప దుస్తులను కుట్టడానికి ఇచ్చారన్న ఆరోపణపై శనివారం ఇరువురు అధికారులు విచారణకు వచ్చారు. జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి తాజ్‌బాబు, సెక్టోరియల్ అధికారి వరలక్ష్మి మండల విద్యా వనరుల కేంద్రంలో ప్రధానోపాధ్యాయులతో విచారించారు. నిబంధనలకు విరుద్ధంగా కుట్టేందుకు ఎందుకు ఇచ్చారని పలువురిని వారు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల యాజమాన్య కమిటీ తీర్మానాల మేరకు హరిశ్చంద్ర రెడీమేడ్స్ హైదరాబాద్ వారికి ఇచ్చినట్లు పీఆర్టీయూ, యూటీఎఫ్, టీపీయూఎస్ నాయకులు తెలిపారు. అధికారులు ప్రధానోపాధ్యాయుల మీద విచారణ చేపట్టడం తమను అవమానించినట్లని ఆయా సంఘాల ప్రతినిధులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పింఛన్ల పంపిణీ తీరుపై ఆరా


ఎంపీడీఓ కార్యాలయానికి వచ్చిన సురేష్‌బాబు

కుల్కచర్ల, న్యూస్‌టుడే: మహబూబ్‌నగర్ జిల్లా డీఆర్‌డీఏ ఏపీఓ శారద కుల్కచర్ల మండల పరిషత్ కార్యాలయానికి వచ్చి పింఛన్ల పంపిణీపై ఎంపీడీఓ సురేష్‌బాబుతో ఆరాతీశారు. మండల పరిషత్ కార్యాలయానికి వచ్చిన ఆమె మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలోకి విలీనం అయిన చాకల్‌పల్లి, కొత్తపల్లి, కన్నన్‌కాల్వ, మల్కాపూర్, మరికల్ తదితర గ్రామాల్లో అర్హులైన వారికి పింఛన్ల పంపిణీపై మాట్లాడారు. ఆ గ్రామాల వారు ఏదైనా సమస్యలు ఉంటే మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జరిగే ప్రజావాణికి అర్జీలను ఇస్తున్నారని చెప్పారు. దీంతో వెంటనే తమ జిల్లా పరిధిలోని ఆయా మండలాల్లో ఉండే సంబంధిత ఎంపీడీఓలు, తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా పాలనాధికారి ప్రజల అర్జీల పరిష్కారంపై తగిన ఆదేశాలను ఇస్తున్నారని వారు తెలిపారు. తద్వారా కొన్ని సమస్యలకు వెంటనే పరిష్కారం లభిస్తుందని అన్నారు. విలీనం అయిన గ్రామాల నుంచి వచ్చే అర్జీలను కుల్కచర్ల మండలానికి తెలుపుతున్నామని అన్నారు.

చిన్నారులకు టీకాలు తప్పనిసరి


టీకాను వేస్తున్న ఏఎన్ఎం ప్రమీల

కుల్కచర్ల గ్రామీణ, న్యూస్‌టుడే: చిన్నారులకు రుబెల్లా టీకాను తప్పకుండా వేయించాలని సీహెచ్ఓ చంద్రప్రకాష్ అన్నారు. శనివారం మండల పరిధిలోని చెల్లాపూర్, సాల్వీడ్, మనాపూర్ గ్రామాలలోని పాఠశాలల్లో చిన్నారులకు టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...9 నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సు కలిగిన ప్రతి ఒక్కరికీ రుబెల్లా టీకాను తప్పకుండా వేయించాలని కోరారు. నేడు ఎక్కడ చూసిన ఎక్కువగా చిన్నారులు పొంగు, తట్టు వంటి వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. ఈ వ్యాధుల నుంచి చిన్నారులను కాపాడటానికి ప్రభుత్వం ఈ టీకాను వేసే కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే మండల పరిధిలోని చాలా వరకు పాఠశాలల్లో చిన్నారులకు టీకాను వేయడం జరిగిందన్నారు. చిన్నారుల వ్యాధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా తగు శ్రద్ధ వహించాలని చిన్నారులను తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఏఎన్ఎంలు మంగమ్మ, జ్యోతి, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

బొంరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో.....

బొంరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నిరంజన్‌రెడ్డి చిన్నారులకు టీకాలను వేయించారు. ఏఎన్ఎం ప్రమీలా మాట్లాడుతూ.... ఎమ్మార్ టీకాతో చిన్నారులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తట్టు, పొంగు వంటి ప్రాణాంతకమైన వ్యాధుల నుంచి చిన్నారులను రక్షించాలంటే టీకాను వేయడం సరైన మార్గమన్నారు. ఎలాంటి అపోహలకు గురికాకుండా చిన్నారులకు తప్పకుండా టీకాలను వేయించుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్త, అంగన్‌వాడీ కార్యకర్త మణెమ్మ, తదితరులు పాల్గొన్నారు.


బండవెల్కిచర్లలో...


ఘనాపూర్‌లో

చట్టాలు తెలుసుకుంటే సమస్యలు దూరం



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి భారతి

నస్కల్(పరిగి): చట్టాల పట్ల విద్యార్థుల్లో అవగాహన పెరగాలని స్థానిక న్యాయమూర్తి భారతి అన్నారు. శనివారం మండలంలోని నస్కల్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో పాల్గొని మాట్లాడారు. చదువుతోనే వ్యక్తి అభివృద్ధి సాధ్యమని ప్రతి ఒక్కరూ సంపూర్ణ అక్షరాస్యత సాధించాలని చెప్పారు. బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టాలని ఎవరైనా ప్రోత్సహిస్తే జైలుకు పంపుతామని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేటట్లు చూడాలని సూచించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదువుకుంటే సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందుతారని అన్నారు. చట్టాలపై అవగాహన పెంచుకుంటే సమస్యలు దూరంగా ఉంటాయని వివరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విజయ్‌కుమార్, ఏజీపీ బాలముకుందం, న్యాయవాదులు ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, కె.శ్రీశైలం, క్రిష్ణ, ఇంఛార్జి ప్రిన్సిపల్ స్వప్న విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా జ్ఞానేశ్వర్ జయంతి

పరిగి, న్యూస్‌టుడే: ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్ 63వ జయంతిని శనివారం మండల ముదిరాజ్ యువసేన నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంచి పెట్టారు. కార్యక్రమంలో యువసేన నాయకులు పి.బాబయ్య, కె.అనిల్‌కుమార్, బి.బాబు, పి.రమేష్, కె.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

21న డీఎస్సీ ముట్టడికి మద్దతు

పరిగి, న్యూస్‌టుడే: తెలంగాణ ఎస్సీ, ఎస్టీ సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 21న చేపట్టతలపెట్టిన డీఎస్సీ ముట్టడికి తెలంగాణ మాదిగ ఉపాధ్యాయ సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు టీఎంయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.వెంకటయ్య, జి.బుచ్చన్న ఒక ప్రకటనలో తెలిపారు. సమస్యల సాధనలో టీఎంయూ ముందుంటుందని పేర్కొన్నారు.

డబ్బాల తొలగింపు - మహిళ ఆత్మహత్యాయత్నం


గుడిసెను తొలగిస్తున్న పంచాయతీ సిబ్బంది

పరిగి, న్యూస్‌టుడే: పరిగి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణ ముందు భాగంలో ఏర్పాటు చేసుకున్న డబ్బాలు, గుడిసెలను పంచాయతీ అధికారులు శనివారం తొలగించారు. కోర్టు సమీపం నుంచి రెవిన్యూ కార్యాలయం వరకు ఇరువైపులా పలువురు పేదలు వీటిని ఏర్పాటు చేసుకున్నారు. అయితే రాకపోకలకు అంతరాయం కలుగుతోందని భావించిన అధికారులు వాటిని తొలగించేందుకు పదిరోజుల క్రితం నోటీసులు జారీ చేశారు. వారి నుంచి స్పందన లేకపోవడంతో ప్రత్యక్షంగా రంగంలోకి దిగారు. పంచాయతీ సిబ్బంది జేసీబీ సాయంతో ఓ గుడిసెను కూల్చివేశారు. దీంతో గుడిసె యజమాని యాదమ్మ ఆత్మహత్యా యత్నంకు ప్రయత్నించింది. గుర్తించిన పంచాయతీ సిబ్బంది, పోలీసులు ఆమెను అడ్డుకున్నారు. జేసీబీ యంత్రంతో తొలగిస్తే వేలాది రూపాయలు నష్టపోతామని మరోసారి అవకాశమివ్వాలని పేదలు కోరారు. దీంతో జేసీబీ వెనక్కి మళ్లిపోవడంతో నిర్వాహకులు స్వయంగా అక్కడి నుంచి తొలగించారు. మిగతా డబ్బాలు కూడా రెండు రోజుల్లోగా తొలగించాలని లేని పక్షంలో తామే స్వయంగా రంగంలోకి దిగుతామని మండల ఇంఛార్జి గ్రామీణాభివృద్ధి అధికారి జయరాం తెలిపారు. తమకు స్థలం చూపాలని ఈసందర్భంగా పేదలు కోరారు.

పూడూరులో వర్షం

పూడూరు: మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో శనివారం వర్షం కురిసింది. గత కొన్ని రోజులుగా వర్షాలు లేకపోవటంతో పంటలు ఎండుముఖం పట్టాయి. వారం రోజులుగా వాతావరణంలో మార్పు రావటంతో పాటు ఓ మోస్తరు వర్షం కురవటంతో పంటలకు జీవం పోసినట్లయింది. దీంతో రైతులు ఎరువులు చల్లేందుకు ప్రయత్నంలో ఉన్నారు. మరుపటి రోజున కూలీలను రప్పించుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఆయా గ్రామాల సమీపంలోని దుకాణాల నుంచి ఎరువులు తెచ్చుకుంటున్నారు.

EENADU CLASSIFIEDS

AUTOMOTIVE

VEHICLES FOR SALE

Value Cars: All types of cars Buying, Selling and Exchange park & Sale also available Srinivasa colony, Mahabubnagar Cont: 9985327274, 9440415599.

BUSINESS SERVICES

BUSINESS OFFER

Learn & Earn in Commodity, Stocks, Forx Trading with Low Brokerage Charges with Free online Technical Analysis Training. Ph: 97038 88872, www.mydemat.com

BUILDING & CONSTRUCTION

WATER PROOFING

ఇంజినీరు పర్యవేక్షణలో శ్లాబ్ లీకేజీలు బాత్‌రూమ్స్ టైల్స్ పగులగొట్టకుండా వాల్‌క్రాక్స్ ట్యాంక్స్ అన్ని రకముల లీకేజీలు శాశ్వతముగా నివారించబడును. ✆ 72879 25265.

EDUCATION

Know Your Child's Inner Talent, Knowledge About Their Aptitude, potential & Personality, Skills. 9949061873.

2017-2018 D.Ed, B.Ed HPT మేనేజ్‌మెంట్ సీట్లు కలవు, నవభారత్ D.Ed& B.Ed కళాశాల కర్నూలు, కరస్పాంటెంట్ Cell: 8885505185, ప్రిన్సిపాల్ 9642657140

REAL ESTATE

FLAT FOR SALE

2BHK Deluxe Flats Jaya Nagar Beside HMT Shatavahana Nagar, (1190 Sft, 1065 Sft, E/F) 1050 Sft, N/F, Accupy Below 6 Months ✆ 9949982727

S.Ft 2,800/- లకే ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు (VJA), IT పార్కు వద్ద కేసరపల్లిలో RO వాటర్, సోలార్‌వాటర్, వాటర్ సాఫ్ట్‌నర్స్, జిమ్, పార్కింగ్ టైల్స్‌తో 2 & 3 BHK అపార్ట్‌మెంట్లు గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. ✆ 94401 20033, 73372 43565.

HOUSE FOR SALE

శామీర్‌పేట దగ్గర విల్లా ప్లాట్స్ & HMDA గేటెడ్ కమ్యునిటీలో 2 BHK ఇండిపెండెంట్ ఇండ్ల ధర రూ॥ 24 లక్షలు. 80% బ్యాంక్ లోన్‌తో సేల్‌కు కలవు. స్కైవే, జీనోమ్ వ్యాలీ, Hyd. 94947 29074.

LAND FOR SALE

5 ఎకరముల భూమి అమ్మబడును. (కమర్షియల్) ఉద్దమర్రి గ్రామం, శామీర్‌పేట్ మం॥ మేడ్చల్ జిల్లా, క్లియర్ టైటిల్. సంప్ర॥ 9666725559/ 9032591865

WANTED

Req Newly Build Indl House/ Land 125-200 S.Yrd near Main Rd, Tarnaka/ Hasuguda/ Uppal/ Nacharam/ Ramanthapur/ Nagole/ Mallapur. Immediate settlement for clear Title. Mb: 9396779708.

TOURS & TRAVELS

ఇండియన్ టూర్స్ & ట్రావెల్స్ గుజరాత్ 4 జ్యోతిర్లింగాల యాత్ర రూ॥ 18500/-, శ్రీలంక రామాయణ యాత్ర రూ॥ 42,000/-, టూర్ మొత్తం అన్ని వసతులతో ✆ 9963984131/ 8790006131



POULTRY

నిన్నటిరోజు NECC, హైదరాబాద్ జోన్ 100 కోడిగుడ్ల ఫారంగేటు ధర రూ॥ 355/- చిల్లర ధర రూ॥ 4.15 ఫోన్: 23240329, కల్‌బర్డ్ ధర రూ॥ 62/-per KG, ఫర్‌బర్డ్ ఫోన్: 9000371404.

Poultry కోళ్ళలో వచ్చే C.R.D. వ్యాధికి 3-5 రోజులలో ఆయుర్వేద నివారణ. హోమ్ డెలివరి, డా॥ శర్మ, గోమాత ఆర్గనిక్స్, వైజాగ్. 8978494227 / 7306219696.



అన్ని రకాల పెట్రోల్ మరియు డీజిల్ కార్లు అమ్మదలచినవారు, కొనదలచినవారు సంప్రదించండి. Mr. శ్రీనివాస్ Ph: 9246343534, ఫైనాన్స్ సౌకర్యం కలదు.

VEHICLES WANTED

Wanted Indica (Taxi Plate) One Year Old For Call Center On Trip & Package Basis. Ph: 9949082602.



WANTED DEALERS / AGENTS

తక్కువ పెట్టుబడితో టీ ప్యాకెట్లు అమ్మడం ద్వారా ఎక్కువ లాభం ఆర్జించండి. MSK Tea Co. 33B, Tvakoilst, Thiruvanmiyvr, Chennai-41, Near RTO Park. 09840072722/ 09003020592

BUSINESS OFFER

Setup your Own Soft Skills Franchise with Min Investment & Earn Regular Income. perfectsoftskills.in ✆ 8639637042/ 9848741400

Do You want Partnership this year in required School from Nursary to X. Which has goodwill in Hyd? Or you want to start a School from Nursary to X. We want Good Partners ✆ 9247805507.

Wanted Invester, Sleeping/ Working Partners with 10 to 25 Lakhs Immediately. 3 Years Old Company For Expansion ✆ 8639437096

Goodnews For Internet Users Learn Affiliate & Youtube Earn 30K (PM) WWW.w3cashflow.com ✆ 9966322278/ 8374601125.

అతితక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్‌లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. కుమార్ ఎంటర్‌ప్రైజెస్, Rjy, ✆ 93933 32227, (నో ఛార్జెస్).

కార్తికేయ ఏజెన్సీస్. ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హ్యాండ్ మౌల్డింగ్ & హైడ్రాలిక్ మిషన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. Rjy, ✆ 99492 36236.

కంచి, ఆరణి, ఉప్పాడ, ఇక్కత్, గద్వాల్, కలకత్తా వర్క్స్, నైటీస్, పెట్టికోట్స్, లెగ్గిన్స్, చున్నీస్, రేమండ్స్, లెనిన్స్, e.t.c. మ్యాన్‌ఫ్యాక్చరింగ్ కాస్ట్‌కు. మహాంకాళి టెంపుల్ Sec-Bad. ✆ 8498900930

మీ ఇంట్లోనే ఉంటూ రో॥ 1000/- to 1500/- సెటప్, ఎల్.ఈ.డి, మొబైల్ బాడి, పేపర్‌ప్లేట్స్, క్యాండిల్, వివరాల కొరకు మీ పేరు, అడ్రస్ SMS చేయండి. కల్పన ఎంటర్ ప్రైజర్స్. 8510998157/ 315

అత్యంత ఆదరణపొంది 31-8-17న ముగియనున్న LIC పాలసీ. 6 రకముల బెనిఫిట్స్, తక్కువ రేటు ఎక్కువ ఇన్సురెన్స్, M.B.తో మళ్ళీ పొందలేని ఆఫర్ కుటుంబ సభ్యులందరికి అనువైనది తప్పక నేడే సంప్ర ✆ 9494611640

"లాభదాయక పరిశ్రమలు" అనే పుస్తకంలో డిమాండ్ ఉన్న వందకు పైగా సరికొత్త పరిశ్రమల వివరాలు కావలసిన అనుమతులు, బ్యాంక్‌లోన్ పొందే విధానం, ప్రభుత్వ సబ్సిడిలు, ముద్రయోజన ధర: 299 ✆ 9908043424

ఫినాయిల్, కాంపౌండ్, హార్పిక్, లైజాల్ టైపు ఫ్లోర్‌క్లీనర్సు, డిటర్జంట్‌పౌడర్సు, షాంపులు, సోప్ ఆయిలు, డిష్‌వాష్, హ్యాండ్‌వాష్ FMCG ప్రోడక్ట్సు తయారు చేయుట నేర్పబడును. SB కెమ్, Hyd. ✆ 9966548095

FOR SALE

మంచి రన్నింగ్‌లో ఉన్న లక్ష్మి శారీ సెంటర్ & డ్రస్ మెటీరియల్స్ అమ్మకమునకు కలదు. స్టాక్ & ఫర్నీచర్. ఫేస్-4, వనస్థలిపురం. 9618219680

XEROX

Pay Rs: 33,000/- Bal. Instalments. New/ R.C. Canon I.R. 3300/ 3225, Xerox 5755, Colour M/Cs Sale/ Exchange/ B.Price ✆ 9849563691/ 9849563681



SOFTWARE

Get Your School App To Manage Attendance, Marks And SMS Reports From Your Mobile@4999/- only. For Details & Demo Call: 9573811540



Inter/ Degree one Sitting Direct 10th B.A, B.Com, M.A, M.Com, B.Tech, M.Tech, MBA, MCA, B.Sc, M.Sc, BBA, BCA, B.Ed, M.Ed, PHD. Contact: 9966028640.

SCHOOLS & COLLEGES

Looking To Purchase Registered Running School In And Around 10 Km Radius Of Secunderabad And Jubilee Hills Area.Call: 9949209068

COACHING CENTRES

స్పెషల్ కోచింగ్ For ఆర్మీర్యాలీ. @ శ్రీ సాయి డిఫెన్స్ అకాడమీ లంగర్‌హౌస్ హైద్రాబాద్ Ex: ఆర్మీ వారిచే అత్యుత్తమ ట్రైనింగ్ (షార్ట్‌టైమ్) ✆ 9704878897/ 9704883837



HOMEOPATHY

మీకు హైపో థెరాయిడ్/ హైపర్ థెరాయిడ్ ఉంది అని గుర్తించబడినదా? అయితే Shine Homeo Cureకి విచ్చేయండి. ఒక్క సంవత్సరంలో మీ సమస్యకు పరిష్కారం చూపబడును. ✆ 9121005727/ 9121006727



ASTROLOGY

క్రొత్తఇంటి ప్లానులు + స్టీల్‌డిజైన్+ ఎలివేషన్ 100% వాస్తు రెస్పాన్సిబిలిటీ నాది అని వ్రాసిస్తున్న ఏకైక ప్లానర్-ప్రకాష్ గౌరు తిరుపతి రెడ్డి గారి శిష్యుడు ✆ 7702013145



OLD AGE HOME

Susheel Foundation Oldage Home. Homely Atmosphere Personal & Medical Care, Veg Food, @ Madinaguda, Miyapur ✆ 9030008981, 9030217194

డాక్టర్లతో with మెడిసిన్స్ శ్రీసాయి అమృత ఓల్డేజ్‌హోం. ఆర్థో, ఫిజియో, సైకోలకు నర్సులతో 24 గం॥ కేర్. భార్యాభర్తలకు బెడ్ పేషంట్స్‌కు ప్రత్యేక రూమ్స్. హబ్సిగూడ, తార్నాక. సంప్ర: 9949362765.

ప్రేరణ ఓల్డేజ్‌హోమ్ & హోమ్‌కేర్ సర్వీస్ వృద్ధులకు మంచాన పడ్డవారికి 24గం॥ మీ ఇంటి వద్దనే సేవలు. చేయుటకు నర్సులు, అటెండర్లను పంపబడును. ✆ 9848432559/ 7658930880



FLAT FOR SALE

Premium 2 & 3 BHK N/E/W Face in Attapur Nr. Mantra Mall, Ready 2 Move, Mini Gated, Car Park, 100% Vasthu. ✆ 7661928927/ 9848441439.

Kondapur, Maseedbanda Deluxe Flats For Sale 3BHK E/F 1680 (Sft), 2BHK W/F 1240 (Sft) As Per GO 86. Ready to Occupy ✆ 9290066954

Pragathinagar Opp: JNTU 2 BHK Ultra Deluxe Flats 1040 (SFT), N/W/F with Car Park, Manjeera. Ready to Occupy ✆ 9866103020

RTC'x'Roads 2&3BHK Flats 1170, 1550 Sft Ready to Occupy, 100% Vastu, Near Devi Theatere ✆ 8466023643/ 9291369426 www.gov.today/tours/ind/sv/sv_signature/index.html

1St Floor Flat For Sale. 2BHK, Lift, Modular Semifurnished, 2 Balconies, 2 Bathrooms, Security Door To Balcony Road Facing Excellent Rent Value. Cellar Parking 950Sft. Matrusri Abode, Rk puram Flyover, Neredmet X Roads. ✆ 9544062036

3 BHK Fully Furnished Super Deluxe Flat for Sale near Chirec Public School, Kondapur. 1881 Sft W/F & 7 years old. 9985558821

Manikonda 2BHK Furnished Dlx Flat 1280sft 5th Floor East Facing 2500/-sft 4yr Old Applied For Brs Negotiable. ✆ 9000444300, 9951778128

East Facing, 1510 SqFt, 3 Bed Room, 3 Bath Room, Vidya Nagar (Reliance Fresh) Contact: 8639664172.

Kothapet 3BHK E/F Corner Flat, Wood Work, Marble Flooring, Roof Ceiling, 1540 Sft 2nd Flr, 2 Car Parking, SwimPool, Gym, Function Hall, Mini Theatre @ 68Lakhs Ph: 9885689903, 9493166116.

మంగళగిరి – తెనాలి రోడ్‌లో నేషనల్ హైవే దగ్గర న్యూలగ్జరీ 2, 3 బెడ్‌రూమ్ ఫుల్‌ఫినిష్డ్ ఫ్లాట్స్ అన్ని అత్యాధునిక వసతులతో చ॥అ॥ 3200/-లకే అమ్మకం. ✆ 92468 84929.

HOUSE FOR SALE

Turkayamjal 2BHK Deluxe Indp. House west facing G+1 for sale at "Ragannaguda" 100% vastu, peace full locality ✆ 9010464646.

Sainikpuri Manik sai Enclave, 4BHK, 160 Sqyds,N/F, G+1/ Duplex, 2400 Sft, 89 Lakhs Nego. G/F @ 75 Lakhs. Ph: 9491031612/7893900800.

Chengicherla, Narapally Delux Indp houses 150, 167sqyd, E/F, W/F, 100%Vastu, Just 1.5km from Wgl Highway.✆ 9949918333, 7799113149.

Sainathapurm. Asrao Nagar South Facing Ind House In 300sq.yds With 1400sft FF+ 700sft GF Total 3 Portions For 130 Lacs. No Brokers Pl. Cont: 9848058841.

New Nagole Road No. 2, Near Saibaba Temple, Walkable Distance From More Supermarket Snehapuri, 250 Sq G+1, West Face, 20 Years Old Building, Road Facing 30X75, Rent Yielding 20 K, Price: 1.18C. No Brokers, Genuine Buyers Contact: 9133764042.

Sec-Bad Padmaraonagar Indp.House 380 Sqy. 280 Sqy. & Plot 300 Sqy. Yadadri 1 Acr Land for Sale. ✆ 7780629893

Nacharam Yerrakunta Indp House, Asbestos Roofing, Renovated (Commercial Bit 40 s.yds 7,50,000/-) (90 s.yds 16Lakhs) (130 s.yds 20Lakhs) ✆ 9676834541/ 9963518027.

House for Sale 150,100 N/F Medipally Ready to Occupy 133, 166 W/F Adarsha Nagar Near Kalyanapuri Booking Vasisth Group ✆ 8466006633/ 9700066693

A.S.Rao Nagar Beside Janapriya Villas East Face 112 Sqyd. 1750 SFT 3BHK with Carpark. New Duplex 44L. 150 Sqy. S/F LRS. Rs. 17000/- Neg. ✆ 9703127766/ 9348187779

Indp House, G+2, Amberpet, Main Rd, Hyd, N/R Gandhi. ST (SBH ATM) 75 Sq.Yds with All Facilities. Panjala Shiva Prasad Goud Ph: 9160712888/ 8247741624.

Nagaram Area New Building G+2 Independent House HUDA Devalaped Colony E/F 300sq.yds Plot All Amenities 30Ft Road, Bus Stop, 100% Vastu, 040-40205382/ 9704299925

LAND FOR SALE

5 Acar Land for Sale Each Acar Rs. 16 Lakhs near Shameerpet (Mandal) Medchal. 25KM From Sec-bad ✆ 9908035177/ 8008855522

24 Acres of NALA Converted Land in Kodangal to Hyderabad Higway having road facing of 0.73kms, With is 2kms away from kodangal town intrested candidates may cont: 9848623513.

అనంతపురం జిల్లా, D.హీరాహాల్ మండలం, గుడిసెలపల్లి గ్రామం దగ్గరలో 40 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకమునకు కలదు. ✆ 94938 30671.

నాగారం విలేజ్ మహేశ్వరం మండల్ ORR కి 3KM, ఫ్యాబ్‌సిటికి 6 KM ఎయిర్‌పోర్టుకి 8 KM, 8 ఎకరముల ల్యాండ్ అమ్మకమునకు కలదు. క్లియర్ టైటిల్ ✆ 9912284203.

మహేశ్వరం రెవిన్యూ గ్రా॥ మం॥ జిల్లా రంగారెడ్డి 2 ఎకరముల అగ్రి కల్చర్ ల్యాండ్ అమ్మకానికి కలదు. ఫ్యాబ్‌సిటికి 5 KM, ORR కి 6 KM, ఎయిర్‌పోర్టుకి 10 KM. క్లియర్ టైటిల్ ✆ 8187047722.

PLOT FOR SALE

Auto Nagar, 320 Yrds, East, Commercial Plot with LRS. Behind H.P Pump. 34,000 Per yard. 9652160007.

237 Square Yards Plot for sale. Opp: Brungi International School, Naskal Roads, Vikarabad. Cell: 8106064723

Warangal Highway Facing -1400 Sq.yds HMDA Plot For Sale @ Bhongir. Bank Loan Available. Call: 7680889982/80

Manikonda- 2050Sq.yds (950+1100) Plot For Sale Near Panchavathi Colony. Good For Apartment. Call: 9849052527

Fabcity - 690Sq.yds HMDA Plot Facing 80ft Road For sale @ Fabcity. Bank Loan Avail. Call: 9849052527, 7680889982.

Adhibatla, Tukkuguda, Pharmacity HMDA Final Approved Gated Community Plots for Sale. with Bank Loans Hyderabad ✆ 8801279050

Sainikpuri Near Kapra Beside Janapriya Villas GHMC Approved Layout East Facing 183 Sqyds West Facing 166 Sqyds. Plots for Sale. Contact: 9703127766/ 9885715039

Plot for Sale at Choutuppal Shamshabad Majeedpur Contact Number: 9985755514/ 8297250084

222 Sq.Yds, S/F, Sairam Nagar Cly, Hydershakote, Opp: Aarmy School, @ 35K & Suncity, 530 Sq.Yds, E/F, @ 25K, Both Huda Layout. Ph: 9346601919

Narapally Korremula 66 sqyds W/F (20x30) @ 12L. & 190 sqy. N/F 12000/- Per Sqy Near to Main Road ✆ 9849414303/ 9949663660.

వనస్థలిపురం, సాహెబ్‌నగర్, మారుతి నగర్‌లో వెస్ట్ ఫేసింగ్, క్లియర్ టైటిల్ గల 267 చ.గ. ఓపెన్ ప్లాట్, గజం 18,000/- No Negotiations, స్పాట్ రిజిస్ట్రేషన్, నో బ్రోకర్స్, ఫోన్: 9133579333

హయత్‌నగర్ తుప్రాన్‌పేట్ గ్రీన్‌సిటి, మల్కాపూర్, చౌటుప్పల్, బాటసింగారం, అబ్దుల్లాపూర్‌మెట్, కోహెడ, పెద్దఅంబర్‌పేట్ పరిసర ప్రాంతాలలో ప్లాట్లు అమ్మ/ కొనబడును ✆ 9885554302

హయత్‌నగర్, పెద్దఅంబర్‌పేట్, పసుమాముల, AL నగర్, భవాణినగర్, మునగనూర్, కొహెడ, అ॥మెట్, బాటసింగారం, తూప్రాన్‌పేట్‌లలో ప్లాట్లు కొనబడును. నరేందర్‌రెడ్డి. 9948946434

నాదర్‌గుల్, అల్మాస్‌గూడ, బడంగ్‌పేట్, మీర్‌పేట్, కోహెడ, ఇబ్రహీంపట్నం, సాగర్ రోడ్, విజయవాడ హైవేల్లో ప్లాట్లు కొనబడును. ✆ 9849041469/ 9346041469

బీబీనగర్ వరంగల్ హైవే NIMS, AIIMS, యాదాద్రి కలెక్టరేట్ Office కి అతి దగ్గరలో HMDA Norms తో గే॥కమ్యూనిటీలో అన్ని Dev.తో 100,150, 300 గ॥ల ప్లాట్లు అతి తక్కువ ధరలో సంప్ర: 9908017659.

రాజమండ్రి దగ్గర పాలచర్ల SVL లే-అవుట్‌లో W/F 2 స్థలాలు 300 చ॥గ॥లు & కోలమూరు-రాయుడుపాకలు రోడ్‌లో N/F 318 చ॥గ॥లు స్థలం అమ్మబడును. ✆ 97047 67610.

డాక్టర్స్ కాలనీ నందిగామ టు అమరావతి రోడ్ 98 కోట్ల జలరవాణా ప్రాజెక్టుకి సమీపంలో CRDA బస్ సౌకర్యంతో 80% బ్యాంక్‌లోన్. (నో బ్రోకర్స్). ✆ 95507 63551.

కేవలం రూ: 1,25,000/- లకే 200 చ॥గ॥ల ఇంటి స్థలం హైదరాబాద్ (రామోజీ ఫిలింసిటి) చౌటుప్పల్ సమీపంలో NH:9, క్లీ॥ టైటిల్ స్పాట్ రిజి॥ ✆ 9948078062, 9848305444.

యాదగిరిగుట్ట దగ్గరలో Mega Township DTCP గేటెడ్ కమ్యూనిటీలో EMI ఫెసిలిటీతో ప్లాట్స్ అమ్మబడును. ఫ్రీ రిజిస్ట్రేషన్. Ph: 8185819920.

సంగారెడ్డి మెయిన్‌రోడ్ ITI "X" రోడ్‌లో కమర్షియల్ కాంప్లెక్స్, షాపింగ్‌మాల్స్‌కు, హాస్పటల్స్‌కు అనువైన 1080 గ॥ల స్థలం అమ్మకమునకు కలదు. 9948764567

LEASE / RENT

Somajiguda Main-Road Total 250 Sft, S/F, Commercial Off., Space, Part of 125 Sft with Partician for Rent-P.M 5000/ 2 Mon- Advc., ✆ 9246584224


WANTED

Required 10000 Sqft to 12000 Sqft Constructed Building in and Around Bachupally, Bowrampet, Kompally, Chintal, Beeramguda, Ashoknagar, Suraram for a Reputed IAS Academy (Hostel) Interested Parties Can Contact 9494274208/ 9885554208.

భూమి కొనబడును. తెలంగాణ జిల్లాలలో 50 నుండి 60 ఎకరములు రిజర్వ్ ఫారెస్ట్‌కు ప్రక్కన ఉన్న వ్యవసాయ భూమి కావలెను. సంప్ర॥ 9390801237/ 9133897766

LEASE / SALE

12 Acres Agri Land with 5 Acres Mango Garden for Lease. Fencing, Bore, Drip, Maali Room, Goushala with Two Cows at Dakur Village near Jogipeta Contact: ✆ 9490118870/ 8008572358.



COMMERCIAL

Hitec City 2100 Sq.Ft. Furnished Office Space available for rent, with amenities. 9885217997

Independent New Building Facing Malakpet to Dilsukhnagar Main Road beside SBI. Having Cellar Plus, 1st, 2nd, 3rd & 4th. Four Floors Measuring about 4000 (SFT) Each Floor available for Rent in Part or Full highly suitable for Show Rooms, Poly Clinic, Diagnostic Centre, Etc ✆ 9849025127/ 9949797466/ 9000094953

WANTED

ఆనంద్‌నగర్ కాలనీ, ఖైరతాబాద్ నందు 2BHK ఫ్లాట్ అద్దెకు కావలెను. (అపార్ట్‌మెంట్/ ఇండిపెండెంట్ హౌస్) ఫోన్: 9000602983.



Wanted: CNC Lathe And Milling Operators Exp 1-5 Yrs and CNC Programmer Cum Supervisor 10-12 Yrs Ex. Pashamylaram ✆ 9908367664

Wanted Operators, Graduate Pass/Failed, for Video Monitoring And Data Entry Near Dr.A.S.Rao Nagar, ECIL. Ph: 9948394750

Required Male/ F accountant with fully Tally Experienced in wholesale firm Kukatpally. Phone: 9849021137.

Asst Cutting Master, Cutting Master & Ladies Tailors. For Ladies Garments Manufacturing Unit @ Malkajgiri Contact Ph: 9701985000.

Urg Req BDM-2, Prod Demons-2, ITI Technician-2 Receptionist-1 For Top Notch Co. Att Sal Pac+ Inc. Good Comm Skills Cont: 9849999901.

Wanted ITI Fitter with 6-7 years experience in Press Tools. M: 8555063753 Area: Jeedimetla, Hyd

Wanted Field Staff min 6 Months Exp for Hyd City Sal: 10-12000 + TA+ DA, MKR International Co. ✆ 9948112204/ 9703355442

Wanted Receptionist & Telecaller, Good Communication Skills in Hindi, Eng& Tel, Office Boy, Helpers & Field Executives, Civil ITI/Polytechnic. BHWAS, New Bowenpally.✆ 8712255639/ 7416471397.

Urgent Req...Production Incharge & Accounts Executive for Flour Mill Accommodation will be provide # Bahadurpura Hyd mail id: balajienterprises2003@gmail.com ✆ 9866682255

EENADU CLASSIFIEDS

JOBS

Solar power jobs ITI/Diploma - All streams walk in - 10 AM - 5 PM 20th and 21 August 2017. Cont: 99593 89401, 88867 38393

LIC ఏజంటుగా పనిచేస్తు కమీషన్‌తో పాటు ల్యాప్‌టాప్, కారు, హౌసింగ్ లోన్, ఇతర సదుపాయములు Rtd, స్త్రీలు, నిరుద్యోగులు అర్హులు. ట్రైనింగ్ ఇవ్వబడును ✆ 9246508126/ 8919727057

వికలాంగులకు మాత్రమే రండి కోర్స్ పూర్తిచేయ్యండి జాబ్‌లో వెళ్ళండి. వయస్సు;18-35.Qly; Ssc ఆపై @Grow. Dr.Reddy Foundation, సికింద్రాబాద్ ✆ 9000714503/ 9177787042

నిరుద్యోగులకు శుభవార్త. హైదరాబాద్‌లో కొత్తగా ఓపెన్ చేసిన MNC కంపెనీలో పర్మనెంట్ జాబ్స్ కలవు (Males). ఎటువంటి పీజు లేదు. వయస్సు 18-26. నెలకు 10-15 వేలు సంపాదన. రూమ్, ఫుడ్ ఫ్రీ. కృష్ణ ✆ 9030225252.

శారీ సెంటర్‌లో పనిచేయుటకు Sales Girls కావలెను. వనస్థలిపురం & B.N.Reddy ఏరియా వారు సంప్రదించగలరు. 9618219680

హైదరాబాద్‌లోని ఇళ్లల్లో 24గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడవారు/ మగవారు కావలెను. జీతం: 9 వేలు భో+ వసతి ఫ్రీ. ✆ 7032025222.

తోటపనివారు కావలెను. తెలంగాణ తోటలో ఉండి వ్యవసాయ పని చేయుటకు. ఫోన్: 9908003300 jobapphyd@gmail.com

సోనాలిక ట్రాక్టర్స్ వారి రాయల్ ట్రాక్టర్స్ షోరూమ్‌లో పనిచేయుటకు సేల్స్ మేనేజర్‌లు, సేల్స్ ఆఫీసర్‌లు, మెకానిక్స్, రిసెప్షనిస్ట్, అకౌంటెంట్స్ కావలెను. విద్యార్హత అర్హతలకు పరిమితి లేదు వెంటనే సంప్రదించగలరు. 8978234568.

పూణేలోని తెలుగు వారి వృద్ధాశ్రమం నందు పనిచేయుటకు హౌస్‌కీపింగ్ స్టాఫ్, ఆయాలు కావలెను. ఆకర్షణీయ జీతం, భోజన వసతి కల్పించబడును. 9960115367.

ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు X to PG అర్హత గల అభ్యర్దులు కావలెను. ఆకర్షణీయమైన జీతం, ఉచిత భోజన వసతి కలదు. Cell. 85109 73559, 85109 73845

రాష్ట్రవ్యాప్తంగా GST ఫ్రాంఛైజీ/ ఉద్యోగ తరహాలో పనిచేయుటకు పురుష అభ్యర్థులు కావలెను. B.Com తో కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి. ఫ్రాంఛైజీ & సాఫ్ట్‌వేర్ ఫ్రీ. ✆ 9866222633

మెస్‌లో పనిచేయుటకు అబ్బాయిలు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. హెల్పర్, వెయిటర్, కౌంటర్ దగ్గర చేయుటకు మంచిజీతం+ వసతి. ✆ 7093597107

3D మ్యాపింగ్ 3 నెలలు ఉచిత శిక్షణ మరియు 5000 జీతం + ఇన్సెంటివ్‌తో ఉద్యోగం. కంప్యూటర్ బేసిక్స్ తెలిసి ఉండవలెను. ఆర్థికంగా వెనుకబడిన మహిళా అభ్యర్ధులకు ప్రాధాన్యత. అర్హత: 10th పాస్ - ఒక సంవత్సరం తరువాత 8000 జీతము + ఇన్సెంటివ్. 2 సంవత్సరాల కమిట్‌మెంట్ బాండు తప్పనిసరి. 9949989420

సదాశివపేటలో అగ్రికల్చర్ పనిచేయుటకు భార్యభర్తలు (4 కుటుంబాలు) కావలెను. సంవత్సరానికి Rs: 1,20,000/- ఉచిత వసతి కలదు. ✆ 9502073224/ 9440845018

వికలాంగులకు ట్రైనింగ్ మరియు ఉద్యోగ అవకాశాలు, Qly: Min SSC, Age: 18-35y @ అమీర్‌పేట్ హైద్రాబాద్ cont; ✆ 7331103924/9100385290

కర్రిపాయింట్‌లో వంటకు మరియు కూరగాయలు కోయటానికి ఆడ లేదా మగవారు కావలెయును. నల్లకుంట. ✆ 9246539854/ 9246193454

ఇంట్లో వంటపని చేయుటకు అనుభవం కల్గిన ఉత్సాహవంతురాలు, ఏ బాదరబందీ లేని స్త్రీ కావలెను. మంచి జీతం, వసతి కలదు. సంప్ర: 9100951149.

మణికొండలోని రెస్టారెంట్‌లో పనిచేయుటకు స్టాల్‌బాయ్స్ కావలెను. జీతం + వసతి + భోజనం కలదు. సంప్రదించండి. ✆ 7075451111

Godown Incharge కావలెను ★ అనుభవం కలిగినవారు సంప్రదించండి. ★ అత్తాపూర్/ రాజేంద్రనగర్/ ఆరాంఘర్ పరిసర ప్రాంతాల వారికి ప్రాధాన్యత ✆ 9848934229

హౌస్ వైరింగ్ కొరకు 10సం॥ల అనుభవం కలిగిన ఎలక్ట్రిషియన్స్ కావలెను. 2సం॥ అనుభవం కలిగిన హెల్పర్స్ కావలెను. చిప్పింగ్ & వైరింగ్ స్లాబ్ పైపింగ్ & బోర్డు ఫిట్టింగ్స్ చేయుట వచ్చి ఉండాలి ✆ 9246541041- KP,Hyd.

MARKETING / SALES

Wanted Sales Exec For Paripoornanda Swamiji's Natural Products. gowdurbar@gmail.com, 9133344325.

FACULTY / TEACHERS

Wanted Lecturer to Teach Physics for Junior College @ Shamshabad (Hyderabad) ✆ 9908375566/ 8019571415

DRIVERS

Wanted Drivers for Cabindians part/ full time with/ without badge no. min 3 years experience call: 9581893229.

శంషాబాద్, రాళ్ళగూడలో కార్లు నడుపుటకు సిటి తెలిసిన, అనుభవం & బ్యాడ్జి నెం. కల్గిన డ్రైవర్లు (2) అర్జెంటుగా కావలెను. సంప్ర: 9010373295

ENGINEERING

A Rep. Engg. Co In Kompally, Urg Req. Telecallers/ Drivers/ Security Guards/ Welders/ Fabricators/ Electricians/ Helpers/ Supervisors Ph.no: 7675989922, 7675989924, 7675989925.

MEDICAL

MBBS, DMO's, RMO's, COS, BAMS, BHMS, Gynecologist, B.Sc Nurse, ANM, GNM, MLT, X-Ray OT. BPT, Hospital Admin, Recp, Accou, Mrk Exe. ✆ 9959494472/ 9399994879

క్యూర్‌వెల్ హాస్పిటల్ వరంగల్ వద్ద పనిచేయుటకు ఫుల్ OBG స్పెషలిస్ట్ MD/ MS/ DGO కావలెను. సంప్ర: 9866565035/ 9440171175

OT/GYN నర్స్, ఆయాలు కావలెను. మెహిదిపట్నం లోని ప్రముఖ హాస్పిటల్ కొరకు ★ జీతం + ఉచిత వసతి + భోజనం సంప్ర ✆ 8686016443

PART TIME

స్పాట్ జాయినింగ్ Part Time Jobs in MNC M/F జీ: 20K EX Emp/ హౌస్ వైఫ్/ స్టూడెంట్స్ Cont: 9121963544.

TOURS & TRAVELS

కావేరిపుష్కరాలు, మొదటిరోజు శ్రీరంగపట్నంలో స్నానమాచరించే గోవా & కర్ణాటక 20 క్షేత్రాల AC యాత్ర Sep 4న & తమిళనాడు శ్రీరంగంలో పుష్కర స్నానమాచరించే రామేశ్వరం 30 క్షేత్రాల AC యాత్ర Sep 15న. ✆ 98662 46466.

2/9 & 24/10 రామేశ్వరం, 17/8 & 28/11 పంచద్వారక, 5/9 & 22/9 చార్‌ధామ్, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు డైలీ పుష్కర యాత్రలు. 22/9 శ్రీలంక. సాయిచరణ్ ✆ 93983 36779.

8/9 కావేరి పుష్కర, కర్ణాటక టూర్ 2/10, 21/10 & 8/11 కాశిలో 9 ని॥ అలహాబాద్ సీతామడి, వింధ్యాచల్, గయా, అయోధ్య, నైమిశరణ్యం 21/10 & 2/11 రామేశ్వరం, కన్యాకుమారి, 20/11 అష్టగణపతులు, అష్టజ్యోతిర్లింగాలు 5 ద్వారకాలు మ॥ప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్ 21/10 షిరిడి ఎ.సంతోష్:- 9666388301

ముంబై & గుజరాత్. 14/9 ట్రైన్ రూ. 5500 గేట్ వే ఇండియా, సిద్ధి వినాయక, ద్వారక, సోమ్‌నాద్, నాగేశ్వర్, పోర్‌బందర్, భావ్‌నగర్ - సముద్రంలో శివలింగాలు. రవి టూర్స్ ✆ 8096513988

22-9-17 వైష్ణో 16 రో॥ 20 క్షే॥, 22-10-17 సౌరాష్ట్ర 16 రో॥ 22 క్షే॥, 18-11-17 రామేశ్వరం యాత్ర రైలులో భో+వ॥తో. మల్లాది శ్రీనివాస్, కొవ్వూరు. ✆ 94934 78175, 98488 28175.

11/9/17 కావేరీ పుష్కర యాత్రలో కలిపి దక్షిణదేశయాత్ర, భవాని, శ్రీరంగం, అరుణాచలం, కన్యాకుమారి, రామేశ్వరం, తిరుపతి 11 రో॥, 25 యా॥ రూ. 12500/- భాస్కరరావు 9848486847

ఏకవీరమహర్షి శక్తిపీఠం 5 యా॥ 1800/- కావేరి పుష్కరాలు, శ్రీరంగం, అరుణాచలం, జంబుకేశవరం, 5 రో॥, 6 వే॥, 10 యా॥, పంచరాములు, అష్టగణపతులు 18 యా॥, కాశీయాత్ర 9063600647

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

అధికారంలోకి రావడమే ధ్యేయం: భాజపా

తాండూరు, న్యూస్‌టుడే: వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో భాజపా అధికారంలోకి రావడమే ధ్యేయంగా పని చేయాలంటూ భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కిరణ్‌చంద్ర స్పష్టం చేశారు. తాండూరులోని సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో శనివారం సాయంత్రం భాజపా కార్యకర్తలకు 'సామాజిక మాధ్యమాలను వినియోగించే విధానం'పై ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలోని ప్రతి శాసనసభ నియోజకవర్గంలో 250 మంది చొప్పున సామాజిక మాధ్యమ కార్యకర్తలను తీర్చిదిద్దాలన్నది లక్ష్యమని వివరించారు. వాట్సప్, ట్విట్టర్, ఫేస్‌బుక్, యూట్యూబ్ వంటి వాటిని సమర్థంగా నిర్వహించేలా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. మొన్నటి ఉత్తర్‌ప్రదేశ్ ఎన్నికల్లో సామాజిక మాధ్యమ కార్యకర్తలు పార్టీ కోసం విశేషంగా ప్రచారం నిర్వహించడంతోనే భాజపా విజయం సాధించిందని గుర్తు చేశారు. 2019 ఎన్నికల్లో దీని ప్రభావం 350 లోక్‌సభ నియోజకవర్గాల్లో మరింతగా ఉంటుందని అంచనా వేశారు. భవిష్యత్తులో స్మార్ట్ ఫోన్‌లో మాట్లాడిన ప్రతి పదం అక్షర రూపం దాల్చే సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రానున్న నేపథ్యంలో సామాజిక మాధ్యమానికి అధిక ప్రాధాన్యం ఉంటుందన్నారు. భారతదేశ మొత్తం జనాభాలో 35 ఏళ్లలోపు వయస్సున్న ప్రతి నలుగురిలో ఒకరు సామాజిక మాధ్యమాన్ని వినియోగిస్తున్నారని వివరించారు. యువతే లక్ష్యంగా భాజపా కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో భాజపా కార్యవర్గ సభ్యులు నాగేంద్ర, కృష్ణముదిరాజ్, జిల్లా భారతీయ జనతా యువమోర్చా అధ్యక్షులు వివేకానందరెడ్డి, జిల్లా ఇన్‌ఛార్జి రమ్యతేజ, తాండూరు పట్టణ భాజపా అధ్యక్షులు బంటారం భద్రేశ్వర్, కార్యదర్శి బాలరాజు, యువ మోర్చా నాయకులు గాజుల వివేక్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కిరణ్‌చంద్ర

పంద్రాగస్టున పచ్చి అబద్ధాలు: తెదేపా



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి

కొడంగల్, న్యూస్‌టుడే: నిరుద్యోగులకు 84వేల ఉద్యోగాలను కల్పిస్తామని పంద్రాగస్టు రోజు సీఎం కేసీఆర్ పచ్చి అబద్ధాలను అడారని ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారం కొడంగల్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 1.20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి నేటికి కేవలం 5954 ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారని విమర్శించారు. కేవలం టీఆర్ఎస్ పార్టీ కోసం, రాజకీయ లబ్ధి కోసం జిల్లాల విభజన చేసి నేడు 31 జిల్లాల ప్రాతిపదికన పిలవాల్సిన ఉద్యోగాలు 10 జిల్లాల ప్రాతిపదికన పిలుస్తున్నారని అన్నారు. 10 జిల్లాల ప్రాతిపదికన ఉద్యోగాలు భర్తీచేస్తే ఉద్యోగులకు న్యాయం జరగదని 31 జిల్లాల లెక్కలోనే ఉద్యోగ నియామకాలు చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం పిచ్చోడిచేతిలో రాయి పెట్టినట్లు తెలంగాణ రాష్ట్రపరిస్థితి నెలకొందని ఆరోపించారు. బీడీ కార్మికులకు, చేనేత కార్మికులకు, నాపరాయి గనులకు టాక్స్‌లను పడుతున్నాయని చెబితే ప్రతి పక్షాలను తప్పుపట్టి అసెంబ్లీలో, పార్లమెంటులో జీఎస్టీకి మద్దతు పలికారని నేడు ఆదే జీఎస్టీపై కోర్టుకు వెళతామని చెప్పడం ఆయన పాలనకు నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఎండి. యూసుఫ్, నందారం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

గుట్టల్లో గుట్టు రట్టు!

(మొదటిపేజీ తరువాయి) దాడులు చేస్తారేమోనని మండలంలోని క్యాద్గిరా, నవల్గా, జీవన్గీ, కొర్విచేడ్ గనుల ప్రాంతంతో తవ్వకాలుచేస్తున్న అక్రమార్కులు అప్రమత్తమయ్యారు. శుక్రవారం నుంచి గనుల్లో నాపరాయి తవ్వకాలను నిలిపివేశారు. గనుల్లో కోత యంత్రాలను ట్రాక్టర్ల ద్వార ఇంటికి తీసుకెళ్లారు. ఒక్కో యంత్రం సుమారు రూ.50 వేల నుంచి లక్ష రూపాయల వరకు ఖరీదు ఉంటుందని.. పోలీసులు స్వాధీనం చేసుకుంటే వస్తాయో రావోనంటూ శనివారం ఉదయం నుంచే అక్రమార్కులు గనుల్లోని సామగ్రిని మాయం చేశారు. కార్మికులను సైతం గనుల్లో నుంచి పంపించేశారు. దాడుల వాతావరణం చల్లబడిన తర్వాతనే పనుల్లోకి రావాలని సూచించారు.

మిగిలిన వాటి వివరాల ఆరా

మండలంలో విస్తరించి ఉన్న మొత్తం నాపరాయి గనుల వివరాలను సేకరించే పనుల్లో అధికారులు నిమగ్నమయ్యారు. కొర్విచేడ్‌లో చెరువును కబ్జా చేసి నాపరాళ్లను తవ్వుతున్నట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. వీటితోపాటు క్యాద్గిరా, జీవన్గీ, నవల్గా గ్రామాల్లో ఒకరిద్దరికి అనుమతులు ఒకచోట ఉంటే మరోచోట తవ్వకాలు చేస్తున్నట్లు వారి దృష్టికి వచ్చింది. కొందరికి తవ్వకాలకు అనుమతులు ఉన్నప్పటికీ రాయల్టీ చెల్లించకుండానే నాపరాళ్లను తరలించారు. ఇలా మండలంలో జరుగుతున్న నాపరాయి అక్రమ తవ్వకాలపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెవెన్యూ యంత్రాంగం వివరాలను సేకరిస్తున్నారు. అదేసమయంలో అక్రమార్కులు ఆందోళన చెందుతున్నారు.

పెసలు.. రాలని పైసలు

(మొదటిపేజీ తరువాయి) రావడంలేదు. ఎకరాకు మూడు క్వింటాళ్లు వచ్చే స్థానంలో ప్రస్తుతం ఒకటి నుంచి రెండు క్వింటాళ్లకు మించి రావడం లేదు. పరిమితంగా వచ్చిన దిగుబడులను విపణిలో విక్రయిస్తే వ్యాపారులు పోటీలు పడి కొనుగోలు చేస్తే ధర పెరుగుతుందని రైతులు ఆశించారు. ఇందులో బాగంగా జిల్లాలోని తాండూరు, వికారాబాద్, కోట్‌పల్లి, ధారూర్, పరిగి, బషీరాబాద్, కుల్కచర్ల, మర్పల్లి విపణిలకు పెసలను విక్రయించడానికి తీసుకొస్తున్నారు. తీరా వ్యాపారులు సిండికేట్ దందాకు తెరలేపడంతో మద్దతు ధర కంటే తక్కువ ధరనే లభించడం రైతులను విస్మయానికి గురిచేస్తోంది. క్వింటా పెసలుకు కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం రూ.5,575 మద్దతు ధరను ప్రకటించింది. అయితే వ్యాపారులు మాత్రం రూ. 4,257 నుంచి రూ. రూ. 4,917 వరకు మాత్రమే చెల్లిస్తున్నారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 1500 క్వింటాళ్లకు పైగా పెసలు విక్రయమయ్యాయి. ప్రతి క్వింటా మద్దతు ధర వద్ద రైతులు రూ. 658 నుంచి రూ.1,318 వరకు నష్టపోతున్నారు. వ్యాపారులు ఒక్కోసారి మద్దతు ధరకు రూ.50 నుంచి రూ.100 వరకు తక్కువగా చెల్లించి అయిదు నుంచి పది క్వింటాళ్ల పెసలును కొనుగోలు చేసి ఎక్కువ ధరకే కొనుగోలు చేశామని చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నా రైతులు మాత్రం అసంతృప్తితోనే ఉన్నారు. తాజా పరిస్థితిలో మార్క్‌ఫెడ్ విపణుల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే రైతులకు మద్దతు ధర లభించి ప్రయోజనం ఒనగూరుతుంది.



పెసలు నింపిన బస్తాలను కుడుతున్న కార్మికుడు

గత సంవత్సరం తాండూరులో ఇలా

నిరుడు తాండూరు వ్యవసాయ విపణిలో రైతులు 27,678 క్వింటాళ్ల పెసలును విక్రయించారు. ఏఒక్క క్వింటాకు కూడా ప్రభుత్వం నిర్ణయించిన రూ.5,225 మద్దతు ధర లభించలేదు. ఒక్కో క్వింటాలుకు గరిష్ఠంగా రూ.4,400, కనిష్ఠంగా రూ.4,375, సగటు ధర రూ.4,380 చొప్పున ధర మాత్రమే లభించింది. విషయాన్ని ఆలస్యంగా గమనించిన మార్క్‌ఫెడ్ సీజన్ చివర్లో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఆర్థికంగా ఇబ్బందులు లేని పెద్ద రైతులు మాత్రమే నిల్వ ఉంచిన 2,500 క్వింటాళ్ల పెసలును విక్రయించి లబ్ధి పొందారు. ప్రస్తుతం పెసల విక్రయాల సీజన్ మొదలైన నేపథ్యంలో మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనే డిమాండ్ వినిపిస్తోంది. అయితే దిగుబడుల విక్రయాలు ఎక్కువగా జరిగే తాండూరులో కొనుగోలు కేంద్రం ఏర్పాటు విషయాన్ని ఉన్నతాధికారులకు వివరించామని స్థానిక మార్క్‌ఫెడ్ సిబ్బంది వర్గాలు వెల్లడించారు. అనుమతి రాగానే కేంద్రాన్ని ప్రారంభిస్తామని తెలిపారు.

ఇతర రాష్ట్రాలకు ఎగుమతి

జిల్లాలో వ్యాపారులు కొనుగోలు చేస్తున్న పెసలును ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, ఒంగోలు, మహారాష్ట్రలోని ఉద్గిర్, అకోలా, జాల్నాలకు ఎగుమతి చేస్తున్నారు. అక్కడి మిల్లుల్లో పెసలు పప్పుగా మారగానే ఒడిశా, పశ్చిమ బంగ రాష్ట్రాలకు ఎక్కువగా పంపిస్తారు.

భేషైన యోచన.. వ్యయంపై నియంత్రణ!



- నగదు రహితంగా పంచాయతీ ఎన్నికలు
- ఎన్నికల సంఘం నిర్ణయంపై హర్షం

న్యూస్‌టుడే, పరిగి

ఎన్నికలు అనగానే ఎవరికైనా ఠక్కున గుర్తుకు వచ్చేది డబ్బు, మద్యం. ఇవే ఎక్కువగా ఓటర్లను ప్రభావితం చేస్తున్నాయి. వార్డు సభ్యుడు ఎన్నిక మొదలుకుని అనేక ఎన్నికల్లో డబ్బును ఇష్టారీతిగా ఖర్చు చేస్తున్నారు. ఓటర్లను ప్రలోభపరుచుకునేందుకు నేరుగా డబ్బులు పంచుతూ ఏకంగా దొరికిపోతున్న ఉదంతాలు ప్రతి ఎన్నికల్లో చూస్తున్నాం. నిబంధనలకు లోబడి ఖర్చు చేయాలని ఎన్నికల సంఘం సూచిస్తున్నా అడ్డదారులు వెదుకుతూనే ఉన్నారు. వెరసి అభ్యర్థుల విజయాలు తారుమారవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో నగదు రహితం విధానం అమలు చేయడంపై ఎన్నికల సంఘం దృష్టి పెట్టింది. రానున్న పంచాయతీ ఎన్నికలను నగదు రహితంగా మార్చాలని రాష్ట్ర ఎన్నికల సంఘం భావిస్తుండటంతో వివిధ వర్గాల వారి నుంచి హర్షం వ్యక్తమవుతోంది. ఎన్నికల్లో నిలబడే అభ్యర్థులు చెక్కులు లేదా ఆన్‌లైన్ విధానం ద్వారా మాత్రమే చెల్లింపులు జరపాలి. ఈ చెల్లింపుల కోసం నామినేషన్ వేయడానికి కనీసం ఒక రోజు ముందు ప్రత్యేకంగా బ్యాంకు ఖాతా తెరవాలి. నగదు రహితంతో పాటు ఖర్చులపై నిఘా పెట్టే లక్ష్యంతో తెలంగాణ ఎన్నికల సంఘం రాబోయే పంచాయతీ ఎన్నికల్లో ఈ నిబంధనలు అమల్లోకి తీసుకురానుంది. 2018 జులైలో జరిగే పంచాయతీ ఎన్నికల కోసం సిద్ధం కావాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఇప్పటికే లేఖ రాసింది. ఎన్నికల సంఘం తాజా నిర్ణయంతో విద్యావంతులు హర్షిస్తున్నారు.

అభివృద్ధికి అవకాశం

వికారాబాద్, పరిగి, తాండూరు, కొడంగల్ నియోజకవర్గాల పరిధిలోని 18 మండలాల్లో 367 గ్రామ పంచాయతీలు ఉండగా 484 గ్రామాలు 8,94,612 మంది జనాభా ఉంది. వీరిలో 55శాతం యువత ఉండగా జిల్లా అక్షరాస్యత సగటున 63శాతం ఉంది. నగదు రహిత విధానంతో ఎన్నికల నిర్వహణలోనూ మార్పులు చోటు చేసుకుంటాయని ఇది గ్రామాభివృద్ధికి ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ మేలు కలుగుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. విచ్చల విడిగా పెట్టే ఖర్చులపై ఎన్నికల సంఘం పర్యవేక్షణ పెరుగుతుందని వ్యయంలో పారదర్శకత వస్తుందని పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు గ్రామ సర్పంచిగా చక్కటి అవకాశం. గత పంచాయతీ ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా 27 పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. పదవులకు పోటాపోటీ ఉన్న ఈ రోజుల్లోనూ ఆయా పంచాయతీలు ఎన్నిక అన్న పదమే లేకుండా ఏకమై ఇతర వాటికి స్ఫూర్తిగా నిలిచాయి. ఏకగ్రీవ పంచాయతీలకు వచ్చిన ప్రోత్సాహక నిధులతో గ్రామాల్లో అనేక రకాల మౌళిక సదుపాయాలు ఏర్పడుతున్నాయి. ఇదే క్రమంలో నగదు రహిత విధానం కూడా పక్కాగా అమల్లోకి వస్తే ప్రజాస్వామ్యానికి పునాది పడుతుందన్న అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.


మార్పునకు అస్కారం

– కె.విజయప్ప, ఎంపీడీఓల సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు



నగదు రహిత విధానంతో ఎన్నికల్లో ఇష్టానుసారంగా చేసే ఖర్చులకు చాలా వరకు అడ్డుకట్ట పడుతుంది. ఈ కారణంగా ఎక్కువగా విద్యావంతులు పోటీ చేసేందుకు కూడా అవకాశం కలుగుతుంది. నిబంధనలకు లోబడి అభ్యర్థులు ఖర్చు చేస్తే మాత్రం చాలా వరకు అనేక రకాల మార్పులు చోటు చేసుకుంటాయి. దీని ప్రభావం పాలనలోనూ పడి సర్పంచులు బాధ్యతా యుతంగా వ్యవహరిస్తూ తమ పదవులకు వన్నె తెచ్చేందుకు ప్రయత్నిస్తారు.

కుడితే వ్యాధులే.. కట్టడిచేస్తేనే మేలు!



- నేడు దోమల నివారణ దినోత్సవం
- పారిశుద్ధ్య లోపమే ప్రధాన కారణం

న్యూస్‌టుడే, పూడూరు

దోమ కాటు ప్రజల ఆరోగ్యానికి చేటుగా మారింది. గ్రామాల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారటంతో దోమలు విజృంభిస్తున్నాయి. చిన్న రంధ్రం ఉన్నా చాలు ఇళ్లల్లోకి దూరుతున్నాయి. జనాలపైకి దాడిచేస్తున్నాయి. అనారోగ్యం పాలుచేస్తున్నాయి. వర్షాకాలం వచ్చిందంటే చాలు ఎంతో మంది దోమ కాటుకు జ్వరం బారిన పడి ఆసుపత్రుల పాలవుతున్నారు. ఒక్కోసారి మృత్యువాతకూడా పడుతున్నారు. ఇలాంటి తరుణంలోనే మళ్లీ నేడు దోమల నివారణ దినోత్సవం వచ్చింది. ఈ సందర్భంగా దోమల తీవ్రత, కారణాలు, నివారణ చర్యలు తదితర అంశాలపై న్యూస్‌టుడే అందిస్తున్న కథనం.

అందని పారిశుద్ధ్య నిధులు

వర్షాకాలంలో గ్రామాల్లో పారిశుద్ధ్యం నిర్మూలన కోసం ప్రతి ఏటా ప్రభుత్వం ఇచ్చే నిధులు ఈసారి ఇంకా మంజూరు చేయలేదు. దీంతో పల్లెలు అపరిశుభ్రంగా మారుతున్నాయి. జిల్లాలోని పరిగి, కొడంగల్, వికారాబాద్, తాండూరు పరిధిలో 18 మండలాలకు 367 గ్రామ పంచాయతీలున్నాయి. ఇక్కడ సుమారు 9 లక్షలకు పైగానే జనాభా కలిగి ఉంది. వర్షాకాలంలో పారిశుద్ధ్యం నిర్మూలన కోసం ప్రతి పంచాయతీకి రూ.10 వేలు అందుతాయి. ఎక్కడైతే అపరిశుభ్రత నెలకొని పారిశుద్ధ్యం సమస్య ఉంటుందో అక్కడ మరమ్మతులు చేసేందుకు వీలుకలుగుతుంది. గ్రామాలకు మంచినీటి సరఫరా పైపులైన్‌లు లీకేజీలుగా ఉంటే వెంటనే అరికట్టేందుకు స్థానిక సర్పంచులు చొరవ చూపాల్సి ఉంటుంది. సమస్యను తీర్చేందుకు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సంయుక్తంగా ఖర్చు చేసేందుకు ఆస్కారం ఉంది. కానీ నిధులురాకపోవడం, పర్యవేక్ష లేకపోవడంతో గ్రామాల్లోని వీధుల్లో ఎక్కడ చూసినా చెత్తాచెదారం పేరుకు పోతోంది. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటంతో వీధుల్లో పిచ్చిమొక్కలు పెరిగి పోయాయి. అంతర్గత మురికి కాలువలు సక్రమంగా లేకపోవటంతో ఇళ్లలో నుంచి వచ్చే మురికి నీరు గుంతలుగా మారటంతో దోమల ఉత్పత్తి పెరిగేందుకు ఆస్కారం ఉంది. నిధులు లేవనే కారణంతో మురికి కాలువల వద్ద బ్లీచింగ్ పౌడర్ చల్లడంలేదు. తాగునీరు కలుషితం కాకుండా బోరు బావుల వద్ద తగు చర్యలు తీసుకోవడంలేదని కొందరు స్థానికులు తెలిపారు.



పారిశుద్ధ్యం ఇలా ఉంటే దోమలు పెరగవా...

ప్రమాదకరం

దోమ కాటు మనకు ఎంతో ప్రమాదకరమని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వర్షాలకు గుంతల్లో చేరిన మురికి నీటితో దోమలు వృద్ధి చెందుతాయని పేర్కొంటున్నారు. ప్రధానంగా క్యూలెక్స్, అనాఫిలిస్, ఏడిస్‌ఈజిప్టి వంటి దోమలు మనుషలను కట్టడం మూలంగా చికున్‌గున్యా, మెదడువ్యాపు, ఫైలేరియా, డెంగ్యూ, మలేరియా, బోదకాలు వంటి అనేక రకాల వ్యాధులు వచ్చేందుకు ఆస్కారం ఉంది. తీవ్ర జ్వరం వచ్చి ప్రాణాపాయం సంభవించే వీలుకూడా ఉంది. వర్షాకాలం వచ్చిందంటే పర్యావరణ పారిశుద్ధ్య లోపంతో దోమలు తీవ్రంగా వ్యాప్తిచెందుతున్నాయి. ఏ వీధి చూసినా వృథాగా పడేసిన ప్లాస్టిక్ డబ్బాలు, మురికి కాలువల్లో పేరుకున్న చెత్తతో కదలని మురికి, గ్రామాల్లో ఇళ్ల మధ్య ఉన్న మురికి కాలువల్లో పందుల సంచారం తీవ్రం కావడం వంటి కారణాలతో దోమలు తీవ్రంగా వ్యాప్తి చెందుతున్నాయి.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి: సాయి కిరణ్, వైద్యాధికారి, పూడూరు

కాలంతో పనిలేకుండా మనుషులను అనారోగ్యం పాలుచేయడంలో ముందుండేవి దోమలు. ప్రధానంగా వర్షాకాలంలో వీటి వ్యాప్తి ఇంకా ఎక్కువగా ఉంటుంది కాబట్టి వర్షాలు కురుస్తుండటంతో గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించకుండా ప్రజా ప్రతినిధులు జాగ్రత్తలు తీసుకోవాలి. గుంతల్లో మురికి నీరు నిల్వకుండా ఎప్పటికప్పుడు దృష్టి సారించాలి. ఎక్కడయినా మురికి నీరు ఉంటే దోమల సంతానం వృద్ధి చెందుతుంది. దోమ కాటుతో అనేక వ్యాధులు వచ్చేందుకు ఆస్కారం ఉంటుంది. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించటంతో పాటు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ఈగలు, దోమల నివారణకు చొరవ చూపాలి. మురికి నీటి నిల్వలు, కాలువలు, చేతి పంపుల వద్ద పంచాయతీ సిబ్బంది బ్లీచింగ్ పౌడర్ చల్లితే ఎంతో ప్రయోజనం ఉంటుంది.



దోమ నివారణ బత్తిని పెట్టుకుని చదువు కుంటున్న విద్యార్థులు

లీకేజీలు లేకుండా చర్యలు

– అనిత, సర్పంచి మీర్జాపూర్

గ్రామానికి అందించే మంచినీటి సరఫరా పైపులు లీకేజీలు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నాం. గ్రామ పంచాయతీలకు ఆదాయం లేకపోవటంతో పారిశుద్ధ్యం నిర్మూలన పనులు చేపట్టడంలో కొంత జాప్యం జరుగుతోంది. అధికంగా ఇబ్బందులు ఉన్న ప్రాంతాల్లో నివారణ కోసం సొంతంగా డబ్బులు ఖర్చు చేయాల్సి వస్తుంది. ఈసారి నిధులు రాకపోవటంతో పారిశుద్ధ్యం పనులు చేపట్టేందుకు కొంత జాప్యం జరిగింది.

విపరీతంగా పెరుగుతున్నాయి: రాములు, పూడూరు

వర్షాకాలం కావటంతోపాటు పారిశుద్ధ్య చర్యలు లేక దోమలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఇళ్లకు దగ్గరలో కొందరు పెంట కుప్పలు వేస్తుండటంతో పాటు వీధుల్లో మురికి నీరు చేరి దోమలు అధికమవుతున్నాయి. ప్రతి ఏటా వర్షాకాలం వచ్చిందంటే చాలు దోమల బాధను తట్టుకోలేక పోతున్నాం. వ్యాధులు సోకటంతో ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సి వస్తుంది. ఉదయం పొలాలకు వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చేసరిగా దోమల బాధ భరించలేక పోతున్నాం. దీంతో దుకాణాల్లో లభించే దోమల నివారణ బత్తీలు పెట్టి ఉపశమనం పొందుతున్నాం.

కొత్త సొబగుల కస్తూర్బా..!

రూ.కోటికి పైగా నిధుల కేటాయింపు

న్యూస్‌టుడే, వికారాబాద్ టౌన్

ఇప్పటి వరకు సమస్యలతో సతమతం అయిన కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలు (కేజీబీవీ) ఇక సౌకర్యాలతో అలరారనున్నాయి. సమస్యలను గుర్తించిన జిల్లా పాలనాధికారిణి దివ్య వీటిపై ప్రత్యేక దృష్టి సారించారు. అన్ని వసతులను కల్పించేందుకు నిధులను కేటాయించారు. సమస్యలను తెలుసుకునేందుకు కొన్ని రోజుల కిందట పాఠశాల్లో ఎలాంటి అవసరాలు ఉన్నాయనే విషయాన్ని స్వయంగా పాఠశాలలను సందర్శించి గుర్తించారు. పేద, మధ్య తరగతి విద్యార్థినులు ఉండే కేజీబీవీల్లో అవసరమమైన వసతులు కల్పించేందుకు తగిన ప్రణాళికలను ఇప్పటికే రూపొందించారు. జిల్లాలోని 16 కేజీబీవీ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు రూ. 1,05,25000 కేటాయించారు. విద్యార్థినులకు నాణ్యతో కూడిన విద్యతో పాటు సౌకర్యాలు కల్పించడం ద్వారా విద్యను అభ్యసించడంలో మరింత ఆసక్తి చూపే అవకాశం ఉంటుంది. ఇప్పటికే కొన్ని కేజీబీవీల్లో మౌలిక వసతులు కల్పించే పనులు ప్రారంభం అయ్యాయని విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతులతో పాటు మరుగు దొడ్లు, మరమ్మతు పనులను నిర్వహించనున్నారు.



కస్తూర్బా గాంధీ పాఠశాల

3,200 మంది విద్యార్థినిలకు లబ్ధి

జిల్లాలో 16 కేజీబీవీలు ఉన్నాయి. పరిగి, దోమ, కుల్కచర్ల, వికారాబాద్, ధారూర్, బంట్వారం, మోమిన్‌పేట, పెద్దేముల్, తాండూరు బషీరాబాద్, బొంరాస్‌పేట, దౌల్తాబాద్, కొడంగల్, యాలాల్, మర్పల్లి, పూడూరు మండలాలోని అన్ని కేజీబీవీ పాఠశాల్లో 3,200 మంది విద్యార్థినులు ఉన్నారు. పాఠశాలలో గదుల్లో ఫ్లోరింగ్, మరుగు దొడ్లు, భవనానికి మరమ్మతులు, కిటికీలు, విద్యుత్ మరమ్మతు పనులు తదితర వాటిని చేపడుతున్నారు. పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించి మంచి ఫలితాలు రాబట్టేందుకు అధికారులు యోచిస్తోన్నారు.

ఇక సమస్యలు ఉండవు

– డీఈఓ దీపిక

జిల్లాలోని కేజీబీవీ పాఠశాల్లో మౌలిక వసతులను కల్పించేందుకు జిల్లా పాలనాధికారిణి దివ్య నిధులను కేటాయించారు. ఇప్పటికే కొన్ని పాఠశాలల్లో పనులు కొనసాగుతున్నాయి. అన్ని పాఠశాల్లో ఉన్న సమస్యలు నిధుల కేటాయింపుతో తొలగనున్నాయి. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా పాఠశాలల సౌకర్యంగా మారనున్నాయి.

తరగతిలో విద్యార్థినులు



సప్త గుండాల ఈశ్వరుడు.. సర్వమత హితకారుడు!

నేటి నుంచే ఉత్సవాలు

హిందూ, ముస్లింలు కలిసి నిర్వహించడం ఇక్కడి ప్రత్యేకత



ఆలయంలో కొలువుదీరిన శివలింగం

న్యూస్‌టుడే, బషీరాబాద్

చుట్టూ ఆహ్లాదకర వాతావరణం... పచ్చని చెట్లు.. ఎత్తయిన కొండలు...చూడచక్కని ప్రాంతం. ఇలాంటి వాతావరణంలో సప్త గుండాల మధ్యన వెలసిన ఏకాంబర రామలింగేశ్వరుడు... అంతే అనుకుంటే పొరపాటే. సర్వమత సమ్మేళనానికి ప్రతీకగా హిందువులు, ముస్లిం కలిసి జరుపుకొనే ఉత్సవాలు.. అదే ఈ ఆలయ ప్రత్యేకం. నేటి నుంచి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. శ్రావణ మాసం చివరి సోమవారం వచ్చిందంటే చాలు.. కేవలం రాష్ట్రంలోని భక్తులే కాదు, చుట్టుపక్కల రాష్ట్రాల నుంచి కూడా భక్తులు వేలాదిగా తరలి వస్తారు.

త్రేతాయుగంలో నిర్మాణం

కొండా కోనలు.. కోనేరు మధ్యన వెలసిన ఏకాంబర రామలింగేశ్వర దేవాలయం ఎంతో చరిత్రను కలిగి ఉంది. త్రేతాయుగంలో నిర్మించిన ఆలయం ఇది. నాలుగు వందల గజాల విశాలంగా ఉన్న చతురస్రాకారపు కోనేరు మధ్యలో ఆలయం వెలసింది. రావణ సంహారం అనంతరం సప్త రుషుల సలహా మేరకు శ్రీరాముల వారు అతి పవిత్రమైన స్థలంగా ఎంచుకొని ఇక్కడ శివలింగాన్ని స్థాపించారని భక్తులు పేర్కొంటారు. భారీగా ఉన్న శివలింగం.. నంది విగ్రహం, ఉత్తరాన శ్రీ ఆంజనేయ ఆలయం ఉన్నాయి. ఆలయానికి ఎదురుగా 55 అడుగుల ఎత్తున ధ్వజ స్థూపం ఉంది. పూర్వం రాత్రి వేళలో సులభంగా ఆలయాన్ని గుర్తించడానికి దీనిపై దీపం వెలిగించేవారు.



నీళ్లపల్లి ఏకాంబర రామలింగేశ్వరాలయం

ఆలయం పక్కనే దర్గా

శివాలయం పక్కనే శివుడి పరమభక్తుడైన యాకూబ్‌సాబ్ దర్గా ఉంది. ఈ దర్గాను సందర్శించేందుకు ముస్లింలు భారీగా తరలి వస్తారు. ప్రతి ఏడాది శ్రావణ మాసంతో పాటు మిగిలిన పవిత్ర దినాల్లో వందలాది మంది భక్తులు ఆలయాన్ని సందర్శించి మొక్కులు తీర్చుకుంటారు.

అన్ని ఏర్పాట్లు పూర్తి

ఏకాంబర రామలింగేశ్వర స్వామి ఉత్సవాలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సర్పంచి ఉమాసుధాకర్‌రెడ్డి, ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈనెల 20 నుంచి 23 వరకు ఉత్సవాలు జరగనున్నాయి. 20న నీళ్లపల్లి గ్రామం నుంచి ఆలయం వరకు పల్లకీ సేవ, 21న స్వామివారికి ప్రత్యేక అలంకరణ, పూజలు, అభిషేకం, రథోత్సవం, జాతర, 22న లంకా దహనం, 23న జాతర ముగింపు కార్యక్రమం నిర్వహిస్తారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్ఐ షరీఫుద్దీన్ తెలిపారు.



ఆహ్లాదకరమైన నీళ్లపల్లి అటవీ ప్రాంతం

ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

జాతరకు వచ్చే భక్తులకు ప్రయాణ ఇబ్బందులు కలగకుండా తాండూరు బస్టాండు నుంచి ప్రత్యేక బస్సులను నడిపిస్తున్నట్లు ఆర్టీసీ డిపో అధికారులు వివరించారు. భక్తుల సౌకర్యార్థం ఉదయం నుంచి సాయంత్రం వరకు డిపో ఆవరణలో ప్రత్యేక స్థలం నుంచి ప్రత్యేక బస్సులను నడుపుతారు.

అందరూ సహకరించాలి

– ఉమాసుధాకర్‌రెడ్డి, సర్పంచి నీళ్లపల్లి

జాతర ఏర్పాట్లకు అన్ని ఏర్పాట్లు చేశాం. రెండు రాష్ట్రాల భక్తులు జాతరకు రానున్నందున తాగునీటి సౌకర్యం, వసతి, వాహనాల నిలిపేందుకు ప్రత్యేక స్థలం, తదితర పనులన్నీ పూర్తి చేయించాం. సుమారు 50వేల మంది భక్తులు వచ్చే అవకాశం ఉంది. మూడు రోజులపాటు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం.



ఎత్తయిన 55 అడుగుల ధ్వజ స్తంభం



మట్కాతో మటాష్..

పేకాట అడ్డాలపై పోలీసుల దాడులు పెరిగాయి. శివారు ప్రాంతాల్లో సైతం పేకాటపై పోలీసులు ఉక్కుపాదం మోపుతుండడంతో.. ఆ వ్యసనానికి అలవాటు పడిన వారు మరో దారి చూసుకుంటున్నారు. పేకాట, జూదానికి అలవాటు పడిన వారిని ప్రస్తుతం కొందరు మట్కావైపు మళ్లిస్తున్నారు. దీంతో శివారులో మట్కా జాడ్యం ఇటీవల పెరుగుతోంది. శంషాబాద్ ఎస్ఓటీ పోలీసులు ఇటీవల రాజేంద్రనగర్ ముస్తఫానగర్‌లో నలుగురు మట్కా సబ్‌బుకీలను అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా అసలు బుకీలు పురానాపూల్‌లో ఉంటారని తెలిపారు. సదరు బుకీలను విచారిస్తే.. ఈ మట్కాదందా మొత్తం ముంబయి కేంద్రంగా కొనసాగుతోందని తేలడంతో పోలీసులు అవాక్కయ్యారు. కూలీల నుంచి ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు ఈ ఆట ఆడేవారిలో ఉన్నారని తెలిసింది.

- జూదరులంతా అటువైపు మళ్లుతున్నారు..
- శివార్లలో పెరుగుతున్న జాడ్యం
- ముంబయి కేంద్రంగా కొనసాగుతున్న దందా
- కూలీల నుంచి ప్రభుత్వోద్యోగుల వరకు బాధితులే



ఇటీవల పట్టుబడిన సబ్ బుకీలతో ఎస్ఓటీ పోలీసులు (పాతచిత్రం)

హైదరాబాద్, న్యూస్‌టుడే

నగర శివారు ప్రాంతాల్లో ఇటీవల మట్కా జాడ్యం పెరుగుతోంది. గతంలో పేకాట ఆడిన వారిలో చాలా మంది మట్కావైపు ఆకర్శితులవుతున్నట్లు తెలుస్తోంది. పోలీసులు పేకాటపై కఠినంగా వ్యవహరిస్తున్నారు. సరదాగా ఇంట్లో ఆడినా ఎస్‌వోటీ పోలీసులు వారిపై దాడులు నిర్వహిస్తున్న సందర్భాలు ఉన్నాయి. దీంతో ఎక్కడా పేకాట ఆడలేని పరిస్థితి నెలకొంది. కొందరు పేకాట ఆడటానికి ఇతర రాష్ట్రాలకు వెళ్లివస్తుండగా... మరికొందరు ఇక్కడే ఉంటూ మట్కా ఆడుతున్నట్లు సమాచారం. ఇటీవల పట్టుబడిన నలుగురు సబ్‌బుకీలను విచారించగా.. ఇలాంటి సబ్‌బుకీలు నగరంలో పెద్ద సంఖ్యలో ఉన్నారని తెలిసినట్లు సమాచారం. పాతనగరంలోని చాంద్రాయణగుట్ట, బహద్దూర్‌పురా, బార్కాస్, పురానాపూల్, బేగంబజార్, గౌలిగూడ, కోఠి, చాదర్‌ఘట్ ప్రాంతాల్లో మట్కా దందా కొనసాగించే సబ్‌బుకీలు ఉన్నారు. ప్రస్తుతం ఈ ఆటకు అలవాటు పడిన వారిలో కూలీల నుంచి ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉన్నతోద్యోగులు కూడా ఉన్నట్లు సమాచారం. వీరంతా కాకుండా తాజాగా పేకాట ఆడేవారంతా ఈ ఆటకు అలవాటు పడి లక్షల రూపాయలను పోగొట్టుకుంటున్నారు. ప్రస్తుతం మట్కా సబ్‌బుకీలపై కూడా సైబరాబాద్, హైదరాబాద్, రాచకొండ పోలీసులు కన్నేసి ఉంచడంతో కొందరు నేరుగా ముంబయికి చెందిన బుకీలతో సంబంధాలు పెట్టుకొని ఆట కొనసాగిస్తున్నారు. ఇలాంటి వారిని పట్టుకోవడం కూడా కష్టమని పోలీసులు అంటున్నారు. గతంలో పురానాపూల్, బహద్దూర్‌పురా తదితర ప్రాంతాలలో మట్కా ఆటను బహిరంగంగా నిర్వహించే వారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆయా ప్రాంతాలలో ఈ ఆటను బహిరంగంగా నిర్వహించడానికి బుకీలు సాహసించడంలేదు. అయితే ఫోన్లలో ఈ దందా యధేచ్ఛగా కొనసాగిస్తున్నారు.

రోజుకు నాలుగు ఆటలు

ముంబయి కేంద్రంగా కొనసాగే ఈ ఆటలో ప్రధానమైన ఆటలు ముంబై, కళ్యాణ్ పేర్లతో నడిపిస్తున్నారు. ఇందులో ఓపెన్, క్లోస్ అంటూ రెండు రకాల ఆటలు ఉంటాయి. కళ్యాణ్ ప్రతిరోజు మధ్యాహ్నం 3.30గంటలకు ఓపెన్‌గా, సాయంత్రం 5.30 గంటలకు క్లోజ్ అనే పేరుతో సాగిస్తున్నారు. అలాగే ముంబై రాత్రి 9.30, అర్ధ రాత్రి 12గంటలకు ఉంటుంది. ఇవే కాకుండా ఇంకా చాలా రకాల పేర్లతో మట్కా ఆటలు ఉంటాయని ఓ బుకీ పోలీసులకు తెలిపాడు. ఈ ఆటను ఆడేవారు 0 నుంచి 9 వరకు గల అంకెలపై తమ పందెం కాస్తారు. బుకీలకు ఫోన్ల ద్వారా తమ ఇష్టమైన సంఖ్యలను తెలుపుతారు. ఒక్కో సంఖ్యపై కాసే పందెం వివరాలను వివరిస్తారు. లాటరీ మాదిరిగా ఉండే ఈ ఆటలో ఒక సంఖ్యపై రూ.100 కాస్తే అదే సంఖ్య వచ్చినట్లయితే బుకీ వీరికి పదిరెట్లు అధికంగా ఇస్తారు. ఈ ఆటలకు సంబంధించిన పూర్తి సమాచారం అంతర్జాలంలో ఉంటుంది. దీంతో మట్కా ఆడుతున్న వారిని గుర్తించడం పోలీసులకు కష్టంగా మారింది. అయితే బుకీల దగ్గర మాత్రం ఆటగాళ్ల వివరాలు ఉంటాయని, వారిని గుర్తించడానికి అవకాశం ఉంటుందని ఓ పోలీసు అధికారి తెలిపారు. ఇలాంటి సమాచారం ఆధారంగా నగరంలోని పలు ప్రాంతాలలో అప్పుడప్పుడు బుకీలను అరెస్టు చేయగలుగుతున్నామని ఆయన పేర్కొన్నారు.

లక్షలు పోగొట్టుకుంటున్న ఆటగాళ్లు

ముంబయి కేంద్రంగా నడిచే మట్కా ఆటకు సంబంధించిన సంఖ్యలను ఎలా నిర్ణయిస్తారనే విషయం కూడా ఎవరికీ తెలియదు. కాని ఆటగాళ్లు మాత్రం దీనిపై తీవ్రంగా ఆలోచించి పాత రికార్డులను రోజంతా పరిశీలించి ఏ సంఖ్య వస్తుందో ఊహించి పందెం కాస్తుంటారు. ఈ క్రమంలో చాలామంది లక్షల రూపాయలు పోగొట్టుకుంటున్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌కు చెందిన ఓ వ్యక్తి ఈ ఆటకు అలవాటు పడ్డాడు. ఆరు నెలల్లో సుమారు రూ.25లక్షల వరకు పోగొట్టుకున్నాడు. పోయింది రాబట్టడానికి ఇంకా ఆట నుంచి బయటకు రాలేని పరిస్థితిలో ఉన్నాడు. ఇలాంటి వారు నగరంలోనూ ఉన్నారు. ఈ ఆటాడే వారు ముందుగా డబ్బులను బుకీల దగ్గర జమ చేయాల్సి ఉంటుంది. ప్రతిరోజు ఆడేతీరును బట్టి అక్కడ డబ్బులు జమవుతుంటాయి..కరిగిపోతుంటాయి.

కుటుంబ సభ్యులే గమనించాలి

మట్కా ఆటను కొనసాగిస్తున్న బుకీలను పోలీసులు గుర్తించగలుగుతారు. అలాంటి వారిని అప్పుడప్పుడు అరెస్టు చేస్తున్నారు. పోలీసుల నిఘాతో బుకీలు భయపడుతూ ఈ దందాను సాగిస్తున్నారు. కానీ ఆటగాళ్లను గుర్తించడం కష్టంగా మారిందని ఓ పోలీసు ఉన్నతాధికారి తెలిపారు. మట్కా ఆడేవారిని కుటుంబ సభ్యులే గుర్తించాలని పోలీసులు అంటున్నారు. వారి వ్యవహారాన్ని పరిశీలిస్తే గుర్తించడం పెద్ద కష్టంకాదని అంటున్నారు. అయితే కుటుంబపెద్దలే ఈ ఆటకు అలవాటు పడటంతో ఏమిచేయలేని పరిస్థితి నెలకొంటుంది. కానీ వారిని గుర్తించకపోతే కుటుంబం ఆర్థికంగా చితికిపోయే ప్రమాదం ఉంది. ఇలాంటి ఆటల వలన ఆటగాళ్లకు ఎప్పటికీ లాభం ఉండదని సదరు పోలీసు అధికారి వివరించారు. ఈ విషయాన్ని గుర్తించేలోగా వారికి ఈ ఆట వ్యసనంగా మారుతోంది. ప్రధానంగా యువకులు ఉన్న ఇళ్లలో కుటుంబ సభ్యులు వారిపై ఓ కన్నేసి ఇలాంటి ఆటలకు అలవాటు పడకుండా చూసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు.

బండలు మోసి.. కండలు పెంచి



- ఆర్నాల్డ్ చిత్రం చూసి స్ఫూర్తి పొందిన ఏకే.రారి
- అయిదు సార్లు మిస్టర్ ఇండియా విజేత

ఒకప్పుడు బండలు మోసిన చేతులు.. ఇప్పుడు కండల వీరుడు. అప్పటికి ఇప్పటికి ఆయనలో ఉంది ఒకటే.. గుండెల నిండా ఆత్మవిశ్వాసం. గెలుపుపై ధీమా. అతని మనోబలమే ఇప్పుడు మిస్టర్ ఆసియా బాడీ బిల్డింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపిక చేసింది. ప్రపంచ స్థాయి ఛాంపియన్‌షిప్ పోటీల బరిలో నిలిపింది. ఇప్పుడు అతను చెప్పే మాట ఒక్కటే.. పతకంతో తిరిగి రావాలి.. పతకం సాధించుకు రావాలి. ప్రస్తుతం దక్షిణ మధ్య రైల్వేలో ఉద్యోగం చేస్తున్న ఏకే.రారి తన కండల వెనుక ఉన్న ప్రయాణాన్ని జూబ్లీహిల్స్‌లోని స్టీల్ జిమ్‌లో వివరించారు.

న్యూస్‌టుడే, జూబ్లీహిల్స్

ఎ.కె.రారి.. కేరళలోని అంబలపూర్ అనే చిన్న గ్రామంలో జన్మించారు. తల్లిదండ్రులు ఇద్దరు వ్యవసాయం మీదనే ఆధారపడేవారు. రారి చదువు అంతంత మాత్రమే. పదో తరగతి వరకు అతి కష్టంగా చదివారు. ఆర్నాల్డ్ లాంటి కండల వీరుడి పోస్టర్లు చూసి తానూ అలా మారాలని అనుకున్నారు. 1988లో త్రస్సంలో సమీపంలోనే ఉన్న పీటర్ అనే శిక్షకుడిని సంప్రదించారు. పరిస్థితిని చెప్పడంతో ఉచితంగా శిక్షణనిచ్చేందుకు అంగీకరించారు. కాని దేహదారుఢ్య పోటీల్లో ఒక్క శిక్షణే కాదు. . మంచి ఆహారం తీసుకోవాలి. అక్కడే ఆయన ఆలోచన మారింది.

పని చేస్తూ.. శిక్షణ

శిక్షణకు అవసరమైన ఆహారం తీసుకోవాలంటే రోజుకు కనీసంగా రూ.25 ఖర్చవుతుందని శిక్షకుడు చెప్పారు. రోజు అరటిపండ్లు, కోడిగుడ్లు, పాలు ఇలా తీసుకోవాల్సి ఉంటుంది. కష్టపడి పనిచేసే తన తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టలేక సమీపంలో ఉన్న టైల్స్ పరిశ్రమలో ఉద్యోగంలో చేరారు. అక్కడ బండలు ఎత్తి ట్రాలీలో పెట్టే పనిలో కుదిరారు. అందుకు రోజుకు రూ.25 ఇచ్చే వారు. ఆటో ట్రాలీలు శుభ్రం చేస్తే మరో రూ.10 ఇచ్చే వారు. రోజుకు రూ. 35 కూడబెట్టి అవసరమైన ఆహారం తీసుకొనేవారు. దాదాపు రెండేళ్లు రారి ఇక్కడ పనిచేశారు.

డార్జిలింగ్ పయనం..

ఎ.కె.రారికి 1990లో తొలిసారిగా డార్జిలింగ్‌లో జరిగిన జూనియర్ స్థాయి మిస్టర్ ఇండియా(అండర్-21)లో ఎంపికయ్యారు. ఎక్కడ లేని ఉత్సాహంతో డార్జిలింగ్‌కు వెళ్లాడు. పోటీలో ఎలాగైనా గెలవాలనే కసితో పాల్గొన్నాడు. తాను కూడగట్టిన కండలను ఆత్మవిశ్వాసంతో ప్రదర్శించారు. అక్కడ మొదటి స్థానాన్ని దక్కించుకున్నాడు. బంగారు పతకాన్ని సాధించారు. ఆ సమయంలో బెన్నీ ఫ్రాన్స్ అనే శిక్షకుడు పరిచయమయ్యారు. ఆయన ద్వారా దక్షిణ మధ్య రైల్వేలో క్రీడాకారుల కోటాలో ఉద్యోగం సంపాదించాను. ఒకపక్క ఉద్యోగం, మరోపక్క లక్ష్యం ఆయనను ముందుకు నడిపించింది. ఇలా 1991 నుంచి 1994 వరకు దక్షిణ భారత దేహ దారుఢ్య పోటీల్లో వరసగా బంగారు పతకాలను సాధించారు. 1995 నుంచి 1999 వరకు వరసగా అయిదుసార్లు 'మిస్టర్ ఇండియా ఛాంపియన్ షిప్' పోటీల్లో విజేతగా నిలిచారు. బంగారు పతకాలను అన్నింటినీ వరసగా తన ఖాతాలో వేసుకున్నారు.

అదే శ్రమ.. అదే పోటీ

ఉద్యోగం పూర్తయిన తరువాత ఖాళీగా ఉండే 46 ఏళ్ల ఎ.కె.రారి ప్రస్తుతం జూబ్లీహిల్స్‌లోని స్టీల్ జిమ్‌లో శిక్షకుడిగా పనిచేస్తున్నారు. ఇక్కడ ఉండి శిక్షణనివ్వడమే కాకుండా తన కండలకు మరింత ఒంపులు తెచ్చుకుంటున్నారు. ఇలా ఈ నెల 20 నుంచి 25 వరకు దక్షిణ కొరియాలోని సియోల్‌లో జరిగే మిస్టర్ ఆసియా బాడీ బిల్డింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు(మాస్టర్స్ విభాగం) ఎంపికయ్యారు. అక్టోబరు 2న మంగోలియాలో జరిగే వరల్డ్ ఛాంపియన్‌షిప్ పోటీలకూ ఎంపికయ్యారు.

పతకాలతో వస్తా.. పేదవారికి సాయం చేస్తా

'సియోల్‌లో, మంగోలియాలలో జరిగే పోటీల్లో తప్పనిసరిగా బంగారు పతకం సాధించాలనేదే నా కోరిక. చిన్నప్పుడు ఆర్నాల్డ్‌ను చూసి అలా కావాలని అనుకున్న కోరిక ఇలా నా ప్రయాణాన్ని నడిపించింది. ఆ రెండు పతకాలను సాధించి నా కోరికను నెరవేర్చుకోవాలని అనుకుంటున్నా. చాలా మందికి ఇలా నేర్చుకోవాలని ఉంటుంది. అలాంటి వారికి శిక్షణను ఇవ్వడానికి నేనెప్పుడూ సిద్ధం.' అంటున్నారు రారి.



వ్యాయామ శిక్షకులతో ఎ.కె.రారి



చైతన్యం.. చేతనం



● ఉత్సాహం కోసం పరుగు

● ఏడో మారథాన్‌కు నగరం సిద్ధం

పూర్తి మారథన్..	1500 మంది
సగం మారథాన్	6000 మంది
10కి.మి. పరుగు	6000
5.కి.మి పరుగు	6500

మారథాన్‌లో పాల్గొనే వారంతా ఇప్పటికే తమ పేర్లు నమోదు చేసుకున్నారు. శనివారం 5.కి.మి. సన్నాహక పరుగులో ఔత్సాహికులంతా పాల్గొనడానికి అవకాశం ఇచ్చారు. అయితే 20వ తేదీన జరిగే 7వ మారథాన్‌లో మాత్రం కచ్చితంగా పేర్లు నమోదు చేసుకున్నవారినే అనుమతిస్తారు.

ఈనాడు–హైదరాబాద్

ఏకబిగిన 42.195 కిలోమీటర్ల పరుగు సాధారణ విషయం కాదు. అయితే నగరంలో ఇప్పుడు అనేక మంది వయసుతో నిమిత్తం లేకుండా పరుగు తీసేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. ఈ భారీ కార్యక్రమానికి నగరం వేదిక అవుతోంది. ఆదివారం పీపుల్స్ ప్లాజా (నెక్లెస్ రోడ్డు) నుంచి గచ్చిబౌలి స్టేడియం వరకు సాగే మారథాన్ (42.195కి.మి)లో సగం(21.095కి.మి) సహా 10కి.మి., 5కి.మి పరుగుకు నగరం వేదికగా నిలవనుంది.

ఐదుగురితో ప్రారంభమై..

హైదరాబాద్ రన్నర్స్.. 2007లో కేవలం ఐదుగురు సభ్యులతో ప్రారంభమైంది. జీవితం క్రియాశూన్యంగా.. నిస్తేజంగా ఉండకూడదనే నినాదంతో హైదరాబాద్ రన్నర్స్ ప్రారంభమైంది. ఊబకాయంతో బాధపడే వారి సంఖ్య పెరగుతున్నా.. గుండెపోటు.. ఒత్తిళ్లు తదితర ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్న తరుణంలో ఇటువంటి కార్యక్రమాలు ఉత్తేజితం చేయనున్నాయి. క్రియాశీలకంగా(యాక్టివ్‌గా) ఉంటేనే ఆరోగ్యమని ఇప్పటికే పలు పరిశోధనలు వెల్లడించాయి. నగర ప్రజలు క్రియాశీలకంగా అవ్వాలంటే.. వారిని ఒక చోటికి చేర్చాలనే ఆలోచన నుంచి ఆచరణ రూపం దాల్చిందే హైదరాబాద్ రన్నర్స్. దాదాపు దశాబ్దం క్రితం కేవలం ఐదుగురు సభ్యులతో ప్రారంభమైన ఈ సంస్థలో ఇప్పుడు సుమారు 20 వేల మంది సభ్యులుగా ఉన్నారు. అంతా ఆన్‌లైన్‌లో తమ పేర్లు నమోదు చేసుకున్నవారే.



శిక్షణ ఇలా.. మారథాన్‌లో పాల్గొనేందుకు నిత్యం ఉదయాన్నే పరుగుతో తమ జీవితాన్ని క్రియాశీలకంగా మలుచుకోవాలనుకునే వారికి హైదరాబాద్ రన్నర్స్ శిక్షణ ఇస్తోంది. దాదాపు 300మంది వలంటీర్లు ఉచితంగానే ఈ శిక్షణ ఇస్తుంటారు. కేబీఆర్ పార్కు, గచ్చిబౌలి స్టేడియం, సికింద్రాబాద్ క్లబ్ సహా వివిధ గేటెడ్ కమ్యూనిటీల్లో 'హైదరాబాద్ రన్నర్స్' శిక్షణ ఇస్తుంటుంది. ఏ ప్రాంతంలో ఉండే వారు ఆ ప్రాంతంలోనే శిక్షణ పొందవచ్చని నిర్వాహకులు చెబుతున్నారు. వారంలో మూడు రోజుల పరుగు, రెండు రోజుల పాటు శరీర దారుఢ్యం పెంచుకునేందుకు మరో రోజు సైక్లింగ్, ఈతలో ఒక రోజు శిక్షణ ఇస్తారు. ఇలా 16 నుంచి 18 వారాల పాటు శిక్షణ తీసుకుంటే క్రమంగా 10కి.మి.. సగం మారథాన్.. ఆ తరవాత ఫుల్ మారథాన్‌లో పాల్గొనేందుకు వీలవుతుంది. ఇలా శిక్షణ పొందాలనుకునే వారంతా వాట్సప్ బృందాలుగా ఏర్పడుతున్నారు. ఎక్కడి వారికి ఆ ప్రాంతంలో ఉండే క్లబ్ పరిధిలోనే శిక్షణ ఇస్తుంటారు. వీరికి ఏ రోజు ఎలా శిక్షణ ఇవ్వాలన్నది హైదరాబాద్ రన్నర్స్ నుంచి ఆదేశాలు వాట్సప్, ఈ మెయిల్ రూపంలో వెళ్తుంటాయి.

ఆత్మవిశ్వాసం పెంపొందుతోంది : కిరణ్మయి

నా 40ఏళ్ల వయసులో (2012) మారథన్‌లో పాల్గొనాలనే ఆలోచన వచ్చి శిక్షణ తీసుకోవడం ప్రారంభించాను. 2013కి వచ్చేసరికి సగం మారథాన్‌లో పాల్గొన్నా.. 2015 నుంచి పూర్తి మారథన్‌లో పాల్గొంటున్నా. అనేక మంది 40ఏళ్లు దాటిన తరవాత పరుగులు పెట్టగలమా అని సందేహిస్తుంటారు. అయితే వయసుతో పని ఉండదు.. క్రమ పద్ధతిలో శిక్షణ పొందితే ఏదైనా సాధ్యమై. ఇలాంటి శిక్షణ వల్ల జీవితం చాలా క్రియాశీలకంగా మారుతుంది. ఆత్మవిశ్వాసం పెంపొందుతుంది. ఎలాంటి అనారోగ్యాలు దరి చేరవు. ఆత్మవిశ్వాసంతో జీవితం గడపవచ్చు.

ఏడో మారథాన్..

నగరంలో ఇప్పటి వరకు ఆరు మారథాన్‌లు జరిగాయి. ఇప్పుడు నిర్వహించబోయేది ఏడోది. ఇందులో మొత్తం 20వేల మంది పాల్గొనున్నారు. సుమారు 3వేల మంది ఇతర ప్రాంతాలకు చెందిన వారు ఈ మారథాన్‌లో తమ సత్తా చాటనున్నారు. మరో 17వేల మంది నగరవాసులు.. చుట్టుపక్కల జిల్లాలకు చెందినవారే కావడం గమనార్హం.

ఉప మార్గం ఉఫ్

● బాహ్యవలయ దారి సర్వీసు రోడ్డు నిర్మాణంలో నిర్లక్ష్యం

● 316 కిలోమీటర్లకు పూర్తయింది 150కిలోమీటర్లే..!

● గుత్తేదారుల వైఖరితో వాహనదారులకు సంకటం





శంషాబాద్ నుంచి గచ్చిబౌలికి వెళ్లే మార్గంలో చెన్నమ్మ హోటల్ వరకు మాత్రమే సర్వీసు రోడ్డు అందుబాటులోకి వచ్చింది.

అప్పా కూడలి నుంచి నార్సింగి కూడలి వరకు మాత్రం ఇరువైపులా రహదారి అందుబాటులో ఉంది.

శంషాబాద్‌లోని తొండుపల్లి జంక్షన్ నుంచి పోశెట్టిగూడ వరకు రోడ్డు పనులు ప్రారంభించలేదు.

న్యూస్‌టుడే, మొయినాబాద్

అంతర్జాతీయ ప్రమాణాలతో హైదరాబాద్ మహానగరానికి మణిహారమైన బాహ్యవలయ రహదారికి ఎంతో కీలకమైన సర్వీసు రోడ్డు(ఉప మార్గం) నిర్మాణంపై తీవ్ర జాప్యం జరుగుతోంది. ఈ రహదారి అతికొద్ది మేర మినహాయించి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చి ఏళ్లు గడుస్తున్నా.. సర్వీసు దారి నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు. రెండేళ్ల క్రితం పనుల ప్రారంభానికి చర్యలు చేపట్టినా.. ప్రస్తుత పరిస్థితి ఒక అడుగు ముందుకైతే.. పది అడుగులు వెనక్కి అన్న చందంగా మారింది. బాహ్యవలయ రహదారికి కుడి, ఎడమ ఇరువైపులా అదే స్థాయిలో సర్వీసు మార్గం నిర్మాణం చేయాల్సి ఉంది. కొద్ది మేర వీటి నిర్మాణాలు చేసినా.. ఆ దారిపై ప్రయాణిస్తే గమ్యానికి చేరుకోలేని పరిస్థితి నెలకొంది. ఆయా రోడ్ల నిర్మాణంపై నెలకొన్న సమస్యలపై 'న్యూస్‌టుడే' పరిశీలనాత్మక కథనం..

సుమారు రూ.6,696కోట్ల నిధులతో చేపట్టిన 158 కిలోమీటర్ల మేర బాహ్యవలయ రహదారి నిర్మాణం దాదాపుగా పూర్తయ్యి అందుబాటులోకి వచ్చింది. కేవలం కండ్లకోయ వద్ద మాత్రమే పనులు మిగిలి ఉన్నాయి. ఈ రహదారి నిర్మాణ సమయంలోనే సర్వీసు రోడ్డు నిర్మాణం చేపట్టాలని గతంలోనే ప్రణాళికలు రూపొందించారు. ఇందుకు సంబంధించి నిర్మాణ పనులు ప్రారంభించారు. బాహ్యవలయానికి సమానంగా రెండు వైపులా రెండు లైన్లలో సర్వీసు దారులు నిర్మించాల్సి ఉంది. దీని ప్రకారం 316 కిలోమీటర్ల పొడవున సర్వీసు రహదారులు ఉండాలి. ఇక్కడ పరిస్థితి భిన్నంగా ఉంది. బాహ్య వలయ రహదారి నిర్మాణ సమయంలో 290 కిలోమీటర్ల మేర సర్వీసు రోడ్డు నిర్మించాలని ఒప్పందం ఉండగా.. కనీసం ఆ మేరకైనా నిర్మాణం చేశారా అంటే..? అదీ లేదు. కేవలం 150 కిలోమీటర్ల వరకు మాత్రమే అక్కడక్కడ దారి అందుబాటులో ఉంది. ఇక 20కిలోమీటర్లలో అసలు నిర్మాణ పనులే చేపట్టకపోవడం చర్చనీయాంశంగా మారింది. శివారు ప్రాంతం బాహ్యావలయ రహదారికి అటు, ఇటుగా ఉండగా వీటికి సర్వీసు రోడ్లే కీలకం. ఉపమార్గం అసంపూర్తిగా మారడంతో ఒకేమార్గంలో వాహనాల రాకపోకల సమయంలో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.


దర్గా వద్ద పూర్తికాని రహదారి

అనుసంధానం కరవు.. అవుట్ రింగు రోడ్డు చుట్టుపక్కల వందల సంఖ్యలో గ్రామాలున్నాయి. వీరు ఒక వైపు నుంచి మరో వైపునకు చేరుకునేందుకు సబ్ వేలు నిర్మించారు. దారికి అనుసంధానంగా ప్రయాణించేందుకు మాత్రం సర్వీసు రోడ్డు లేకపోవడంతో గ్రామాల్లో చిన్నపాటి సందుల్లో నుంచి ప్రయాణించాల్సి వస్తోంది. వాస్తవానికి అవుటర్ రింగు రోడ్డు నిర్మించాక చాలావరకు గ్రామాల్లో లింకు రోడ్లు తెగిపోయాయి. అవన్నీ దాదాపుగా రింగు రోడ్డులో కలిసిపోయాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని అనుసంధానంగా సర్వీసు రోడ్డు నిర్మిస్తామని అప్పటి ప్రభుత్వం హామీ ఇచ్చింది. దీనివల్ల గ్రామాల మధ్య అనుసంధానం ఉంటుందని చెప్పింది. ఈ హామీ నేటికీ నెరవేరని పరిస్థితి నెలకొంది.

ఇదీ పరిస్థితి..

● శంషాబాద్ మండలం కొత్వాల్ గూడ నుంచి హిమాయత్‌సాగర్ జలాశయం ఒడ్డు మీదుగా గతంలోనే ఉన్న పంచాయతీరాజ్ రహదారి మీదుగా హిమాయత్‌సాగర్‌కు చేరుకోవాల్సి వస్తోంది.

● శామీర్‌పేట-కీసర మార్గంలో పది కిలోమీటర్ల మేర ఉప రోడ్డు నిర్మాణ పనులు చేపట్టలేదు.

● ఘట్‌కేసర్ నుంచి పెద్ద అంబర్‌పేట మార్గంలో నాలుగు కిలోమీటర్లు, ఘట్‌కేసర్ నుంచి కీసర మార్గంలో ఆరు కిలోమీటర్ల దూరంలో అసలు నిర్మాణమే కాలేదు.

● ఫైనాన్షియల్ జిల్లా కేంద్రం నుంచి బాహ్య వలయంపై వెళ్లేందుకు మార్గం లేకపోవడంతో అపసవ్య(రాంగ్‌రూట్)లో పైకి ఎక్కాల్సి వస్తోంది.

● కోకాపేట సమీపంలో రెండేళ్ల క్రితం కురిసిన వర్షానికి బాహ్యవలయ రహదారి కొద్దిమేర కూలింది. మరమ్మతు పనులు కొనసాగుతున్నాయి. సర్వీసురోడ్డు మార్గంలోనూ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పనులు చేసిన కొద్ది కాలానికే రోడ్డులో గుంతలు పడ్డాయి.

● సర్వీసుమార్గం పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాకపోవడంతో.. కొంతమంది ద్విచక్ర వాహనదారులు నిబంధనలకు విరుద్ధంగా బాహ్యవలయ రహదారిపైకి వస్తున్నారు. యువకులు బాహ్యవలయంపై రేసుల్లో పాల్గొంటున్నారు.

● బాహ్యవలయ రహదారికి ఇరువైపులా కాల్వల నిర్మాణం చేశారు. వర్షం పడితే బాహ్యవలయ రహదారిపై నుంచి కాల్వల్లోకి నీటిని మళ్లించేందుకు ఏర్పాట్లు చేశారు. శివారు ప్రాంతాల్లోని మురుగునీటిని ఈ కాల్వల్లో కలిపేస్తుండటంతో తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది.

● రహదారికి అటు.. ఇటు పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగిపోవడంతో వాహనదారులకు ఇబ్బందిగా మారింది.

జనరల్ స్టడీస్

భారతదేశ చరిత్ర

భారత జాతీయోద్యమం

1. భారతదేశంలో ఏర్పడిన తొలి రాజకీయ సంస్థ ఏది?
   1) అకడెమిక్ అసోసియేషన్
   2) బెంగాల్ భూస్వాముల సంఘం
   3) బెంగాల్ బ్రిటిష్ ఇండియా సంఘం
   4) బ్రిటిష్ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్

2. అకడెమిక్ అసోసియేషన్‌ను స్థాపించింది ఎవరు?
   1) హెన్రీ డిరోజియో 2) చార్లెస్ డికెన్స్
   3) థియోడర్ డికెన్స్ 4) సురేంద్రనాథ్ బెనర్జీ

3. కింది సంస్థలను, వాటి స్థాపక సంవత్సరాలతో జతచేయండి.
   I) బెంగాల్ బ్రిటిష్ ఇండియన్ అసోసియేషన్ A) 1870
   II) బొంబాయి అసోసియేషన్ B) 1853
   III) మద్రాస్ నేటివ్ అసోసియేషన్ C) 1852
   IV) పూనా సార్వజనిక సభ D) 1851
   1) I-A, II-B, III-C, IV-D
   2) I-B, II-A, III-D, IV-C
   3) I-C, II-B, III-D, IV-A
   4) I-D, II-C, III-B, IV-A

4. లండన్ ఇండియన్ అసోసియేషన్‌ను స్థాపించింది ఎవరు?
   1) సురేంద్రనాథ్ బెనర్జీ 2) దాదాభాయ్ నౌరోజీ
   3) ఎం.జి. రనడే 4) విలియం వెడ్డర్‌బర్న్

5. 1876 లో సురేంద్రనాథ్ బెనర్జీ ఎవరితో కలిసి ఇండియన్ అసోసియేషన్‌ను స్థాపించారు?
   1) జి.వి. జోషి 2) ఆనందమోహన్ బోస్
   3) శిశిర్‌కుమార్ ఘోష్ 4) కె.టి. తెలాంగ్

6. 1884 లో మద్రాస్ మహాజన సభను స్థాపించింది ఎవరు?
   1) సుబ్రహ్మణ్య అయ్యర్ 2) సుబ్రహ్మణ్య భారతి
   3) వాంఛి అయ్యర్ 4) గాజుల లక్ష్మీనరసు

7. ఆధునిక జాతీయతాభావ పితామహుడిగా ప్రసిద్ధిగాంచిన వ్యక్తి ఎవరు?
   1) గాంధీజీ 2) స్వామి దయానంద
   3) స్వామి వివేకానంద 4) దాదాభాయ్ నౌరోజీ

8. 'ఇల్బర్ట్ బిల్లు భారతీయులకు నేర్పిన గుణపాఠాన్ని విద్యావంతులైన భారతీయులెవరూ మర్చిపోరు' అని వ్యాఖ్యానించింది ఎవరు?
   1) క్రిస్టోదాస్ పాల్ 2) సురేంద్రనాథ్ బెనర్జీ
   3) దాదాభాయ్ నౌరోజీ 4) థాంప్సన్ గారట్

9. 1883 లో కలకత్తాలో ఇండియన్ నేషనల్ కాన్ఫరెన్స్ నిర్వహించింది ఎవరు?
   1) ఎ.ఒ. హ్యూమ్ 2) గోపాలకృష్ణ గోఖలే
   3) సురేంద్రనాథ్ బెనర్జీ 4) పండిత అయోధ్యనాథ్

10. భారత జాతీయ కాంగ్రెస్‌కు సంబంధించి సరికానిది?
    1) రక్షక కవాట సిద్ధాంతాన్ని అమలు చేయడానికి హ్యూమ్ కాంగ్రెస్‌ను స్థాపించారు.
    2) కాంగ్రెస్‌ను అల్ప సంఖ్యాక వర్గాల సంస్థగా విలియం వెడ్డర్‌బర్న్ వ్యాఖ్యానించారు.
    3) కాంగ్రెస్ అంతాన్ని చూడటమే తన ధ్యేయం అని లార్డ్ కర్జన్ వ్యాఖ్యానించారు.
    4) భారత జాతీయ కాంగ్రెస్ తొలి కార్యదర్శిగా ఎ.ఒ. హ్యూమ్ వ్యవహరించారు.

11. తొలి జాతీయ కాంగ్రెస్ సమావేశానికి హాజరైన సభ్యుల సంఖ్య?
    1) 76 2) 78 3) 72 4) 79

12. భారత జాతీయ కాంగ్రెస్ చరిత్ర పుస్తక రచయిత?
    1) ఎ.ఒ. హ్యూమ్ 2) డబ్ల్యూ.సి. బెనర్జీ
    3) భోగరాజు పట్టాభి సీతారామయ్య
    4) విలియం వెడ్డర్‌బర్న్

13. కింది అంశాలను జతపరచండి.
    I) జార్జి యూలె A) మద్రాస్
    II) బద్రుద్దీన్ త్యాబ్జి B) అలహాబాద్
    III) సరోజినీ నాయుడు C) నాగ్‌పూర్
    IV) పి. ఆనందాచార్యులు D) కాన్పూర్
    1) I-A, II-B, III-C, IV-D
    2) I-B, II-A, III-D, IV-C
    3) I-B, II-A, III-C, IV-D
    4) I-D, II-B, III-A, IV-C

✪ వందేమాతరం ఉద్యమానికి సంబంధించి కిందివాటిలో సరైన అంశం ఏది?
ఎ) ఆంధ్రాలో కాకినాడ బాంబు కేసు సంఘటన జరిగింది.
బి) తమిళనాడులో చిదంబరం పిళ్లై స్వదేశీ స్టీమ్ నావిగేషన్ కంపెనీని స్థాపించారు.
సి) ఆంధ్రాలో బిపిన్ చంద్రపాల్ ఉద్యమాన్ని ప్రచారం చేశారు.
డి) పి.సి. రే బెంగాల్ స్వదేశీ కెమికల్ స్టోర్స్ స్థాపించారు.
1) ఎ, బి సరైనవి 2) బి, సి సరైనవి
3) బి, సి, డి సరైనవి 4) అన్నీ సరైనవి
జవాబు: 3

ప్రతిభ

'దేశ భక్తుల్లో రాజు'గా పేరుగాంచింది...?



- రచయిత
బి. నాగరాజు
అసిస్టెంట్ ప్రొఫెసర్

14. 'ఇండియా' అనే పత్రికను ప్రారంభించింది ఎవరు?
    1) విలియం వెడ్డర్‌బర్న్ 2) జార్జి యూలె
    3) దాదాభాయ్ నౌరోజీ 4) చార్లెస్ బ్రాడ్‌లా

15. 1924 లో గాంధీజీ అధ్యక్షత వహించిన కాంగ్రెస్ సమావేశం ఏది?
    1) వార్ధా 2) గయ 3) కలకత్తా 4) బెల్గాం

16. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్నదెవరు?
    1) గాంధీజీ 2) నెహ్రూ
    3) జె.బి. కృపలానీ
    4) భోగరాజు పట్టాభి సీతారామయ్య

17. మితవాద యుగానికి సంబంధించి కిందివాటిలో సరైన అంశం?
    1) గోపాలకృష్ణ గోఖలే మితవాద నాయకుడు.
    2) ప్రార్థన, విజ్ఞప్తి, నిరసన విధానాలు అనుసరించారు.
    3) వెల్బీ కమిషన్‌ను నియమించారు.
    4) రొట్టె కోసం పోరాడిన మితవాదులు రాళ్లు కూడా సంపాదించ లేకపోయారని తిలక్ విమర్శించారు.

18. బ్రిటిష్ పాలనను భారతదేశం మీద నిరంతరం సాగుతున్న విదేశీ దండయాత్రగా వ్యాఖ్యానించింది ఎవరు?
    1) దాదాభాయ్ నౌరోజీ 2) బాలగంగాధర తిలక్
    3) లాలాలజపతిరాయ్ 4) బిపిన్ చంద్రపాల్

19. వాయిస్ ఆఫ్ ఇండియా పత్రికను, భారత తంతి సమాచార సంఘాన్ని స్థాపించింది ఎవరు?
    1) దాదాభాయ్ నౌరోజీ 2) ఎ.ఒ. హ్యూమ్
    3) గోపాలకృష్ణ గోఖలే 4) ఆర్.సి. దత్

20. భారత జాతీయ కాంగ్రెస్‌కు ఆ పేరు సూచించింది ఎవరు?
    1) ఎ.ఒ. హ్యూమ్ 2) డబ్ల్యూ.సి. బెనర్జీ
    3) దాదాభాయ్ నౌరోజీ 4) గోపాలకృష్ణ గోఖలే

21. బ్రిటన్ పార్లమెంటుకు ఎన్నికైన తొలి భారతీయుడిగా పేరొందిన దాదాభాయ్ నౌరోజీ ఏ నియోజకవర్గం నుంచి గెలిచారు?
    1) సెంట్రల్ ప్రావిన్సెస్ 2) సెంట్రల్ ప్రిన్స్‌బరి
    3) సెంట్రల్ బ్రిస్టల్ 4) ఏదీకాదు

22. 'స్వదేశీ' అనే పదాన్ని తొలిసారిగా తీర్మానించింది, ప్రతిపాదించింది ఎవరు?
    1) అరవిందో ఘోష్ 2) స్వామి వివేకానంద
    3) దాదాభాయ్ నౌరోజీ
    4) స్వామి దయానంద సరస్వతి

23. 1892 భారత కౌన్సిళ్ల చట్టాన్ని 'బిక్షగాడి జీవితం లాంటిది' అని వ్యాఖ్యానించింది ఎవరు?
    1) దాదాభాయ్ నౌరోజీ 2) సురేంద్రనాథ్ బెనర్జీ
    3) గోపాలకృష్ణ గోఖలే 4) ఫిరోజ్ షా మెహతా

24. 'ఎ నేషన్ ఇన్ మేకింగ్' అనే గ్రంథ రచయిత ఎవరు?
    1) సురేంద్రనాథ్ బెనర్జీ 2) బిపిన్ చంద్రపాల్
    3) లాలాలజపతిరాయ్ 4) దాదాభాయ్ నౌరోజీ

25. మహారాష్ట్ర సోక్రటీస్‌గా బిరుదు పొందిన వ్యక్తి ఎవరు?
    1) నానా ఫడ్నవీస్ 2) తిలక్
    3) ఫిరోజ్ షా మెహతా 4) గోపాలకృష్ణ గోఖలే

26. రాజద్రోహ నేరంపై అరెస్ట్ అయిన తొలి భారతీయుడు ఎవరు?
    1) తిలక్ 2) లాలాలజపతిరాయ్
    3) భగత్‌సింగ్ 4) చంద్రశేఖర్ ఆజాద్



27. 1905 లో 'సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ' అనే సంస్థను స్థాపించింది ఎవరు?
    1) గోపాలకృష్ణ గోఖలే 2) తిలక్
    3) భగత్‌సింగ్ 4) సురేంద్రనాథ్ బెనర్జీ

28. గోపాలకృష్ణ గోఖలేను 'భారతదేశపు వజ్రం'గా పేర్కొన్నది ఎవరు?
    1) గాంధీజీ 2) తిలక్
    3) దాదాభాయ్ నౌరోజీ 4) కె.ఎం. ఫణిక్కర్

29. 1905 లో అతివాదం తలెత్తడానికి కారణం కాని అంతర్జాతీయ సంఘటన ఏది?
    1) ఇటలీ అబిసీనియా చేతిలో ఓడిపోవడం
    2) రష్యా జపాన్ చేతిలో ఓడిపోవడం
    3) రష్యాలో శూన్యవాదం తలెత్తడం
    4) 1905 లో కర్జన్ బెంగాల్ విభజన చేయడం

30. 1858 విక్టోరియా మహారాణి ప్రకటనను భారతదేశంలో మానవ హక్కుల మాగ్నా కార్టాగా పేర్కొన్నది ఎవరు?
    1) ఫిరోజ్ షా మెహతా 2) సురేంద్రనాథ్ బెనర్జీ
    3) గోపాలకృష్ణ గోఖలే 4) దాదాభాయ్ నౌరోజీ

31. 'దేశ భక్తుల్లో రాజు'గా పేరొందిన జాతీయ నాయకుడు ఎవరు?
    1) తిలక్ 2) లాలాలజపతిరాయ్
    3) బిపిన్ చంద్రపాల్ 4) భగత్‌సింగ్

32. అమెరికా నుంచి హోంరూల్ ఉద్యమాన్ని నడిపిన నాయకుడు ఎవరు?
    1) లాలాలజపతిరాయ్ 2) బాలగంగాధర తిలక్
    3) బిపిన్ చంద్రపాల్ 4) దర్శి చెంచయ్య

33. 1906 లో కలకత్తాలో శివాజీ ఉత్సవాలను రాజకీయ పండుగగా నిర్వహించిన వ్యక్తి ఎవరు?
    1) బిపిన్ చంద్రపాల్ 2) అరవిందో ఘోష్
    3) బాలగంగాధర తిలక్ 4) ఎవరూ కాదు

34. వందేమాతరం (ఉర్దూ), పీపుల్ (ఆంగ్లం) పత్రికలను నిర్వహించింది ఎవరు?
    1) బాలగంగాధర తిలక్ 2) బిపిన్ చంద్రపాల్
    3) లాలాలజపతిరాయ్ 4) శిశిర్‌కుమార్ ఘోష్

35. భారతదేశ పారిశ్రామికాభివృద్ధికి 'పైసా ఫండ్' ఏర్పాటు చేసింది ఎవరు?
    1) బాలగంగాధర తిలక్ 2) గోఖలే
    3) లాలాలజపతిరాయ్ 4) సుభాష్ చంద్రబోస్

36. మాజినీ (ఇటలీ)ని తన రాజకీయ గురువుగా పేర్కొన్న అతివాద నాయకుడు ఎవరు?
    1) లాలాలజపతిరాయ్ 2) బిపిన్ చంద్రపాల్
    3) తిలక్ 4) లాలా హరదయాళ్

37. 'మనపై పడే ప్రతీ దెబ్బ ఆంగ్లేయులు స్వయంగా నిర్మించుకుంటున్న శవపేటికలోకి దిగుతున్న ఒక్కొక్క మేకు' అని వ్యాఖ్యానించింది ఎవరు?
    1) ఆంధ్ర కేసరి 2) పంజాబ్ కేసరి
    3) మైసూర్ పులి 4) లోకమాన్య

38. సర్వెంట్స్ ఆఫ్ పీపుల్ సొసైటీని 1921 లో స్థాపించిన నాయకుడు ఎవరు?
    1) మదన్ మోహన్ మాలవీయ
    2) లాలాలజపతిరాయ్
    3) అరవిందో ఘోష్ 4) గోపాలకృష్ణ గోఖలే

39. న్యూ ఇండియా అనే ఆంగ్ల వార పత్రికను స్థాపించింది ఎవరు?
    1) అనిబిసెంట్ 2) బిపిన్ చంద్రపాల్
    3) అరవిందో ఘోష్ 4) అంబేద్కర్

40. పాండిచ్చేరి యోగిగా పేరొందిన అతివాది ఎవరు?
    1) లాలాలజపతిరాయ్ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
    3) అరవిందో ఘోష్ 4) బాలగంగాధర తిలక్

41. వందేమాతర ఉద్యమ కాలంలో 'అమర్‌సోనార్ బంగ్లా' గీతాన్ని రచించింది ఎవరు?
    1) బంకించంద్ర ఛటర్జీ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
    3) అరవిందో ఘోష్ 4) లాలాలజపతిరాయ్

42. ఇండియన్ నేషనలిజం అనే గ్రంథ రచయిత ఎవరు?
    1) తిలక్ 2) అరవిందుడు
    3) రవీంద్రనాథ్ ఠాగూర్ 4) బిపిన్ చంద్రపాల్

43. వందేమాతర ఉద్యమ కాలంలో నెలకొల్పిన బెంగాల్ జాతీయ కళాశాల తొలి ప్రిన్సిపాల్ ఎవరు?
    1) సుభాష్ చంద్రబోస్ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
    3) అరవిందో ఘోష్ 4) రాస్‌బిహారీ బోస్

44. ఏ రోజును జాతీయ సంతాప దినంగా పాటిస్తారు?
    1) 1905 అక్టోబరు 6 2) 1905 అక్టోబరు 16
    3) 1919 ఏప్రిల్ 6 4) 1909 ఏప్రిల్ 16

45. భారతదేశంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1853 2) 1883 3) 1886 4) 1892

46. భారత జాతీయ కాంగ్రెస్ తొలి నామం?
    1) ఇండియన్ యూనియన్
    2) ఇండియన్ అసోసియేషన్
    3) ఇండియన్ నేషనల్ యూనియన్
    4) ఇండియన్ నేషనల్ లీగ్

47. 1909 నాటి ఆలీపూర్ బాంబు కేసులో అరెస్టయిన అరవిందో ఘోష్‌ను నిర్దోషిగా నిరూపించింది ఎవరు?
    1) చిత్తరంజన్ దాస్ 2) మోతీలాల్ నెహ్రూ
    3) జవహర్‌లాల్ నెహ్రూ 4) తేజ్‌బహదూర్ సప్రూ

48. ది లైఫ్ డివైన్, సావిత్రి గ్రంథాలను రచించింది ఎవరు?
    1) అరవిందుడు 2) రవీంద్రుడు
    3) తిలక్ 4) సుబ్రహ్మణ్య భారతి

49. ఢిల్లీలో స్వదేశీ/ వందేమాతర ఉద్యమానికి నాయకత్వం వహించిన వ్యక్తి ఎవరు?
    1) తిలక్ 2) జోగేష్ చంద్ర ఛటర్జీ
    3) సయ్యద్ హైదర్‌రజా 4) మోతీలాల్ నెహ్రూ

50. 1905 జులై 19 న బెంగాల్ విభజన జరిగింది. ఇది ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది
    1) 1905 అక్టోబరు 16 2) 1906 అక్టోబరు 16
    3) 1905 ఏప్రిల్ 6 4) 1906 ఏప్రిల్ 6

51. 1905 లో బెనారస్‌లో జరిగిన మొట్టమొదటి భారత పరిశ్రమల సమావేశానికి అధ్యక్షత వహించింది ఎవరు?
    1) లాలాలజపతిరాయ్ 2) ఎన్.ఎం. లొఖాండే
    3) రమేష్‌చంద్ర దత్ 4) దాదాభాయ్ నౌరోజీ

జవాబులు

1-2	10-2	19-2	28-2	37-2	46-3
2-1	11-3	20-3	29-4	38-2	47-1
3-4	12-3	21-2	30-2	39-2	48-1
4-2	13-2	22-3	31-1	40-3	49-3
5-2	14-3	23-4	32-1	41-2	50-1
6-1	15-4	24-1	33-3	42-4	51-3.
7-3	16-3	25-4	34-3	43-3	
8-4	17-4	26-1	35-1	44-2	
9-3	18-1	27-1	36-1	45-3	

- Reddi Guruswamy

Q: Sir, I want to improve myself in good English. Please tell me the essay writing skill (is there any tricks).

A: First, plan your essay. That is, write down all the points you wish to include in your essay. Look at all the points carefully. If you find two or more points of the same kind, put them all together at one place, and renumber all the points. Then prepare a rough copy of the essay you want.

★ **Remember:** It should begin with an introduction of the topic. Suppose you are writing an essay on 'Corruption in India'. You begin with the definition of corruption, write how many forms of corruption can be there. In the next paragraph, explain each form of corruption. Then in the next para, write about the type of corruption that is most prevalent in India. In each paragraph, give specific examples of corruption of each type in India. Discuss them thoroughly. Then in the next paragraph, suggest the ways and means of eradicating corruption in India. Mention further, how long it will take to root out corruption in India. The last para is the concluding para, where you summarize the points you have discussed in detail. This is how you go about writing an essay. It, however, needs a lot of practice.

Pillalamarri Ashok

Q: Sir, where should we use "due to, owing to, because of"?

A: In the present-day English, you can use all of them anywhere you like, including at the beginning of a sentence.

Eg: Due to heavy rain, the college has been closed = Owing to heavy rain the college has been closed = Because of heavy rain, the college has been closed.

ప్రతిభ SPOKEN ENGLISH 954

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to: pratibhadesk@eenadu.net



Writer
- M. Suresan

I would rather die than...



- T. Parshuram, Karimnagar

Q: Sir, kindly explain about would and over. I can't understand both of them how to use.

A: Please note that explain is not followed by about. It is just 'explain'.

Uses of would:

1) In indirect speech, mostly would is used as the past form of will.
   Eg: He said, 'I will come'. Indirect speech: He said that he <u>would come</u>.
2) 'Would' in the question form expresses a formal and polite request (విన్నపం).
   Eg: Would you lend me your pen please?
3) 'Would' is sometimes used with the meaning of wish (కోరిక).
   Eg: I would he were here now. (= I wish he were....).
4) 'Would' sometimes expresses a preference (ఒకదానికంటే ఇంకొకదాన్ని ఎక్కువ ఇష్టపడటం).
   Eg: I would rather die than tell a lie.
5) 'Would' is used for unreal situations (ప్రస్తుతం అసాధ్యమైనవి).
   Eg: I would like to visit America. (not possible right now).
6) It expresses an improbable (ఇప్పుడు జరగని) condition:
   Eg: If he came here now, I would be happy. (No chance of his coming here now, and no chance of my feeling happy)
7) 'Would' with 'not' means refusal to do something.
   Eg: I would never do that in my life (ఎప్పటికీ చేయను).

- Sanjeev Naddunuri

Q: Sir please say in English -
వాళ్లు మా అందరినీ ఔట్ చేశారు.

A: They got / had all of us out.

- Eswar


Q: Sir can we use 'as' after words like elected, considered, called and, appointed?
Ex: Eswar was appointed as CEO.

A: Usually 'as' is not used after, appoint, call, consider, elect and promote. However, nowadays, as is being used after 'appoint, elect and promote'. Strictly speaking it is wrong. The proper sentence is, 'Eswar was appointed CEO'.

Q: Sir can we use gerund after verbs like enjoy, admit, deny, stop, appreciate, regret, avoid and consider?

A: Enjoy, admit, deny and stop - these verbs are usually followed by either a <u>noun</u> or an '-ing' form (gerund).

Eg: I enjoyed the trip (noun).



★ I enjoyed spending (gerund) time with my friend. So is the case with admit, deny and stop.

Eg: a) He admitted his mistake (noun) / He admitted committing (gerund) the crime.

b) He denied participation (noun) in the party. He denied participating (gerund) in the crime. Sometimes 'deny' is followed by a clause beginning with 'that'.

Eg: He denied that he had stolen the book.

c) He has stopped his morning walks (noun). He has stopped taking (gerund) walking in the mornings.

★ Same is the case with appreciate, regret, avoid, and consider.

- Ashok Pyarasani

Q: Sir, why don't we use " to" in this sentence I am going to home?

A: That is a matter of usage (వాడుక). Usage is more powerful than grammar. Not using 'to' before home is a matter of usage.

Should conveys an...

- Madhusudhan, Chintalapudi

Q: Sir, please let me know the difference between similar and identical. How to use them?

A: If two or more things resemble one another in shape, and not necessarily in size, they are similar. Identical means being similar and of the same size exactly. If a child is similar to either of its parents, it resembles them, but they may not be the same size. Identical means that they are the same appearance, and the same size.

Q: Sir, please explain the following
1) How to use should and could?
2) What is the difference between urge and ask?

A: 1) Should is used i) as the future from the past (direct speech 'shall' becomes 'should' in indirect speech, sometimes would), especially in indirect speech, ii) it conveys an order/ duty/ necessity.

Eg: a) You should do it immediately (Order).

b) I should be at office by 10 (Duty).

c) I should be at the station by 10, or I will miss the train (Necessity).

d) It conveys probability too. **Eg:** He should be knowing about it (probably he knows about it).

✪ ***COULD*** is i) the past form of can. It means being able to do something in the past.

Eg: He could help me (He had the ability to help me. (But he might or might not have helped me).

Eg: I <u>thought</u> that he <u>could help</u> me.

ii) It is used in indirect speech too, in place of can.

Eg: He said, 'I think he <u>can help</u> her'. **Indirect speech:** He said that he <u>could help</u> her.

iii) 'Could' expresses for probability.

Eg: He could be dangerous (= it is probable that he will cause danger).

iv) 'Could' in the question form expresses the politest form of request.

Eg: Could you please help me?

2) **Urge** = Ask very strongly. 'Urge' means encourage too. 'Ask' means simply telling somebody to do something.

Vocabulary

1. Appropriate = proper/ suitable (సరైన).

Eg: The title is appropriate for the movie

✪ Appropriate X Improper/ inappropriate (అనుచితమైన).

Eg: His behaviour at the dinner was very inappropriate.

2. Discriminate = a) recognize the difference between (తేడా కనిపెట్టడం).

Eg: Pets can discriminate between their owners and others.

b) Treat people unjustly on the basis of their religion, sex etc. (మతం, లింగ భేదం లాంటి అంశాలను బట్టి వివక్ష చూపించడం).

Eg: Present employment policies still discriminate against women.


✪ Discriminate X Impartiality/ justice. (నిష్పక్షపాతం/ న్యాయం)

3. Tenant = A person who takes land on lease or a house for rent (కౌలుదారుడు/ అద్దెకున్నవాళ్లు).

Eg: The tenant of the house is refusing to vacate the house.

✪ Tenant X Landlord / owner. (భూస్వామి/ సొంతదారు)

4. Sensible = Wise. (తెలివైన)



Eg: Her decision not to marry him is a sensible one.

✪ Sensible X Foolish.

Eg: His decision to give up the job is foolish.

5. Prestigious = Causing respect and admiration / having high status (ప్రతిష్టాత్మకమైన)

Eg: My friend holds a prestigious post in the government.

✪ Prestigious X insignificant (ప్రాముఖ్యం లేని, / modesty (నిరాడంబరత/ తక్కువైన).

Eg: His earnings are insignificant.

'స్పోకెన్ ఇంగ్లిష్' పాత సంచికల కోసం చూడండి..
www.eenadupratibha.net

హాయ్! బుజ్జీ!!

సాధనలేకుండా విజయాన్ని కోరుకోవడం, ఎండమావిలో నీటికై ఆశించడమే
– గాంధీజీ

జతను పట్టుకోండి

ఇక్కడున్న తెలుగు పదాల జంట పదాల్ని గడుల్లో రాయగలరా?

1. ఇరుగూ
2. తాడో
3. చదువూ
4. ఊరూ
5. అందం
6. చీకూ

- ఎ. శోభాదేవి, హైదరాబాద్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Prison = చెరసాల
- ఆది = మొదలు

నవ్వుల జల్లులు!

టీచర్: రవీ! ఒక నోట్‌బుక్‌లో చేతి రాత బాగుంది. మరో దాంట్లో అక్షరాలన్నీ అర్థం కాకుండా ఉన్నాయేం?

రవి: మా అన్న కన్నా మా అక్క బాగా రాస్తుంది టీచర్!

- **పి.వి.రమణకుమార్,** చిలకలూరి పేట

బిట్టు: నాకు వంద రూపాయలు దొరికాయోచ్...

చింటు: ఆ వంద నాదే...

బిట్టు: నాకు దొరికింది రెండు యాభై రూపాయల నోట్లు...

చింటు: అవునా! నా నోటు కింద పడినప్పుడు రెండు ముక్కలై ఉంటుందిరా!

- **బి.రామారావు,** నిజామాబాద్

అక్షరాల బొమ్మ



చిలిపి ప్రశ్న

బస్సులో టిక్కెట్టు లేకుండా ప్రయాణించేదెవరు?

- వాడపర్తి, నవచరణ్ రాయుడు, గొల్లలవలస

ఏమిటిది?



పదాల అమరికను బట్టి వచ్చే పదబంధాన్ని కనిపెట్టగలరా?

ఇటలీ



పిజ్జాలంటే మనకెంతో ఇష్టం కదా! మరి పిజ్జాలు ఎక్కడ పుట్టాయో తెలుసా? ఇటలీలో. అంతేకాదు ఇటలీలో మరెన్నో ప్రత్యేకతలున్నాయి. అవేంటో చదివేద్దాం రండి!

- **దేశం:** ఇటలీ
- **రాజధాని:** రోమ్
- **జనాభా:** 6,05,99,936
- **విస్తీర్ణం:** 3,01,338 చదరపు కిలోమీటర్లు
- **భాష:** ఇటాలియన్
- **కరెన్సీ:** యూరో

అందమైన నగరాలూ... నోరూరించే పిజ్జాలూ!

విదేశం... విశేషం!



జెండా: ఆకుపచ్చ రంగు దేశంలోని మైదానాలకు, పర్వతాలకు గుర్తు. తెలుపు ఆల్ప్ పర్వతాలపై ఉన్న పొగ మంచుకూ ఎరుపు రంగు ఇటాలియన్ స్వాతంత్ర్య పోరాటాలకు సూచికలు.



- ఇటలీ... ఐరోపాలోని ఓ ప్రముఖ దేశం. మధ్యధరా సముద్రపు మధ్యభాగంలో ఉంటుంది. ఫ్రాన్స్, స్విట్జర్లాండ్, ఆస్ట్రియా, స్లొవేనియా, సాన్ మారినో, వాటికన్ సిటీ దేశాల సరిహద్దుల్ని పంచుకుంటుంది దేశం.
- ఇటలీ అనేపేరు ఇటాలియా నుంచి వచ్చింది. దీనర్థం 'పశువుల నేల'.







- రోమ్, నప్లెస్, మిలాన్ ఈ దేశంలోని అందమైన నగరాలు. పీసా, వెనిస్ అందమైన నగరాలకు పెట్టింది పేరు. ఇక్కడి 'లీనింగ్ టవర్ ఆఫ్ పీసా' గొప్ప పర్యాటక ప్రాంతం.
- ఈ దేశ రాజధాని రోమ్ నగరాన్ని క్రీస్తు పూర్వం 753లో కనుగొన్నారు.
- దీనికి 'బెల్ పెసె' అని పేరు. దీనర్థం అందమైన దేశం.
- ఇటలీ మొత్తంలో మూడు వేలకుపైగా మ్యూజియాలుంటాయి.
- ఇక్కడ ఎలివేటర్ల సంఖ్య చాలా ఎక్కువ. అందుకే అత్యధికంగా ఎలివేటర్లు ఉన్న దేశంగా గిన్నిస్ రికార్డు ఉంది.
- ప్రపంచం మొత్తంలో ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ల సంఖ్య ఇక్కడే ఎక్కువ.
- ఈ దేశంలో 17 సంఖ్యను దురదృష్ట సంఖ్యగా భావిస్తారు. అందుకే హోటళ్లలో, పెద్ద భవంతుల్లో ఈ నెంబరు కనిపించదు.
- వెనిస్‌లో దాదాపు 400 పాదచారుల వంతెనలున్నాయి.
- ప్రపంచంలోనే పురాతనమైన విశ్వవిద్యాలయాల్లో ఒకటైన రోమ్ విశ్వవిద్యాలయాన్ని 1303లో ఏర్పాటు చేశారు.
- మనకు జ్వరం వచ్చినప్పుడు పరీక్షించే 'థర్మామీటర్' తెలుసుగా. ఆ పరికరాన్ని కనిపెట్టింది ఈ దేశానికి చెందినవారే. దీంతో పాటు పియానో, వయోలిన్, టెలిఫోన్ వంటివీ కనిపెట్టారు.
- పర్యాటకులు ఎక్కువగా సందర్శించే దేశాల్లో ఇటలీ అయిదో దేశం. ఏటా అయిదు కోట్ల మంది సందర్శిస్తారు.
- ఇక్కడి 'లాట్స్‌చ్‌బెర్గ్ బెసె టన్నెల్' ప్రపంచంలోనే పొడవైన సొరంగాల్లో ఒకటి. స్విట్జర్లాండ్, ఇటలీలను కలుపుతూ ఉంటుంది. దీని నిర్మాణానికే దాదాపు 17 ఏళ్ల సమయం పట్టిందట.
- దేశం మొత్తంలో ఐదు భాగాల్లో నాలుగో వంతు పర్వతాలే ఉంటాయి. ప్రఖ్యాత ఆల్ప్ పర్వత శ్రేణి ఆస్ట్రియా నుంచి ఇటలీ మీదుగా వ్యాపించి ఉంది.

మేధావుల మెదడు పెద్దదా?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: సామాన్యులకన్నా మేధావుల మెదడు బరువుగా ఉంటుందా?

- **సీప పద్మనాభరావు,** విజయనగరం

జవాబు: మెదడు బరువు, పరిమాణం మాత్రమే మేధావులవడానికి కారణమని చెప్పలేం. దీని పరిమాణం ఎక్కువగా ఉన్న డాల్ఫిన్లు, తిమింగలాలు చాలా తెలివిగలవి. కాని మెదడు పరిమాణం తక్కువగా ఉండే కాకులూ తెలివైనవే. ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ వంటి మేధావుల మెదడు పరిమాణాన్ని కొలిచారు. కాని వారి మెదడు పరిమాణం, బరువుకు; వారి తెలివికి ఎలాంటి సంబంధం కనిపించలేదు. ఒక అధ్యయనంలో ఐన్‌స్టీన్ మెదడులో మామూలుగా ఉండాల్సిన వాటికన్నా గ్లియల్ సెల్స్ ఎక్కువగా ఉన్నాయని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. మెదడులో నాడీ కణాలకన్నా ఈ గ్లియల్ సెల్స్ 90శాతం ఎక్కువగా ఉంటాయి. ఈ కణాలు ఒక వ్యక్తి మేధాసంపత్తికి, ఊహా శక్తికి మూలాలు.



ఇవి నాడీకణాలకు ఆధారంగా ఉంటాయి. వాటికి రక్షణ కల్పిస్తాయి. మరికొన్ని అధ్యయనాల వల్ల తెలిసిందేమంటే మేధావులకు నాడీ సంబంధ అనుసంధానాలు చాలా పొడవుగా, మెదడులోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి చాలా దూరంలో కలిపి ఉంటాయి. కానీ మెదడుకు సంబంధించిన ఏ ఒక్క ధర్మం వల్లనో వారు తెలివైనవారయ్యారన్న విషయం ఇంత వరకు తేలలేదు. నిరంతర కృషి, పట్టుదల, కష్టపడి పనిచేసేతత్వం కూడా ఒక వ్యక్తి యొక్క మేధా సంపత్తిని నిర్ధరిస్తాయి. వాటి కోసం బరువైన పెద్ద మెదడు ఉండాల్సిన అవసరం లేదు.

- **ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు,** హైదరాబాద్

జవాబులు: **జతను పట్టుకోండి:** 1. పొరుగూ 2. పేడో 3. సంధ్యా 4. వాడా 5. చందం 6. చింతా **ఏమిటిది:** Back door **చిలిపిప్రశ్న:** డ్రైవరు, కండక్టరు!

అమ్మాయిలను వేధిస్తే కటకటాలే

పరిగి, న్యూస్‌టుడే: మహిళలు, విద్యార్థులతో అమర్యాదగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు స్థానిక డీఎస్పీ అష్ఫాక్ తెలిపారు. శనివారం విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో 'షీ' టీం నిర్వహణ పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిబంధనలకు ఉల్లంఘించే వారిని జైలుకు పంపుతామని హెచ్చరించారు. కంటిచూపుతో ఇబ్బంది పెట్టినా సరే ఉన్న ప్రదేశం నుంచి ఫోన్ చేస్తే చాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. క్షణాల్లో నిందితులను పట్టుకుని కటకటాల వెనక్కి పంపుతామని హెచ్చరించారు. అనంతరం సీఐ నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ ఎవరికీ భయపడాల్సిన పనిలేదని ఫోన్‌చేసిన వ్యక్తుల పేర్లు కూడా తమకు అవసరం లేదన్నారు. సమాచారం ఇస్తే చాలని వారికి తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పరిగిలోనూ షీం టీమ్స్ చురుకైన పాత్రను పోషిస్తున్నాయని ఎస్సై క్రిష్ణ చెప్పారు. ఎవరైనా ఇబ్బందులకు గురైతే 94406 27360, 94406 27260 చరవాణి నంబర్లకు ఫోన్ చేయాలని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ పి.సదానందం మాట్లాడుతూ విద్యార్థుల్లో అవగాహన ద్వారా ఈవ్‌టీజింగ్, ర్యాంగింగ్ వంటి వాటిని అరికట్టవచ్చన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు జి.వెంకట్రాములు, రవీందర్, అంజయ్య, ఎస్.కుమార్, నర్సిములు, మురళి, కృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం కళాశాల విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న సీఐ నాగేశ్వరరావు

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం... కుటుంబ శ్రేయస్సుకు గృహయజమాని చేయవలసిన దానాలు?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-30: జబర్దస్త్ (కామెడీ షో) (రిపీట్), 11-30: జబ ర్దస్త్ జల్సా టైం (రిపీట్).

మధ్యాహ్నం

12-00: ఆలీతో సరదాగా: హీరోయిన్ రకుల్ ప్రీత్‌సింగ్‌తో.. (రిపీట్), 01-00: ఢీ-10 (డాన్స్ షో) (రిపీట్), 02-30: సండే సూపర్‌హిట్ సినిమా: లక్ష్యం (గోపీచంద్, అనుష్క).

సాయంత్రం

05-00: పుష్పక విమానం: (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్)07-00: స్వరాభిషేకం: సుమధుర కవులకు రమణీయ రాగాంజలి

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతా తీయగా: (చిరుగళాల స్వర సమరం), 10-30: స్పెషల్ ఫిల్మ్‌బేస్డ్ ప్రోగ్రాం: జయహో జానకీ నాయకా.. హీరో శ్రీనివాస్, హీరోయిన్ రకుల్‌ప్రీత్‌సింగ్, దర్శకుడు బోయపాటి శ్రీను చెప్పిన సరదా సంగతులు... 11-00: స్పెషల్ మూవీ: ఇష్టం (చరణ్, శ్రేయ).

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 ఈ-జంక్షన్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'రెండు రెళ్ళు ఆరు'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ యోగమంత్ర (ఉ.6:00)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.06:30, 07:00, 07:30, సా 05:00, 05:30,06:00)
- ★ అమృతం - (ఉ.8:00, 12:30, రా.8:00, 10:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.08:30, 10:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, 10:30, సా.4:00, రా.7:00)
- ★ డా.ఈటీవి - (ఉ.9:30, 11:00, మ. 3:30, సా.6:30)
- ★ మానస (ఉ.10:00, మ.12:00, 1:30, రా. 7:30)
- ★ హోమియో (మ.2:00)
- ★ ఆయుష్ (మ.2:30)
- ★ అందరికి ఆరోగ్యం (మ.3:00)
- ★ బాడీ మైండ్ & సోల్ – అంతరంగం (రా.9:00, 11:00)
- ★ బాడీ మైండ్ & సోల్ – సుఖజీవనం (రా.9:30,11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు 7-00: సన్‌రైజ్ సినిమా: లేడీస్ డాక్టర్ (రాజేంద్రప్రసాద్, కీర్తన), 10-00: మార్నింగ్ షో: పవిత్రప్రేమ (సుధాకర్, జయమాలిని), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: తొలివలపు (గోపీచంద్, స్నేహ), సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో: ఇండియన్ సోల్జర్ (అరుణ్ పాండ్యన్, వినీత), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: భక్తజయదేవ (ఏఎన్నార్, భానుమతి), 10-00: అపురూపచిత్రాలు: నట సామ్రాట్ ఏఎన్నార్, కృష్ణకుమారి నటించిన కమనీయకుటుంబ కథా చిత్రం 'వాగ్దానం' విశేషాలు....

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - గోధుమరవ్వ గారెలు & పచ్చిజొన్న ఓట్స్ టిక్కిస్, ఉ.8.00 : వంటచేయుతరమా – బ్రెడ్ కబాబ్స్, ఉ.9.30: గోరుముద్దలు – మంగుళూర్ బన్స్, ఉ.11.00 : బాబాయ్ హోటల్ – సగ్గుబియ్యం పెరుగు వడలు & టొమాటో రోటి పచ్చడి, ఉ.11.30, రా.10:00: సూపర్ చెఫ్ - పొట్లకాయ వడ కర్రీ, మ.12.00, రా.8:30: సూపర్ భీమ్ - గేమ్‌షో, మ.1.00: ఇంటింటి నేస్తంలా వచ్చేస్తుంది మీ అతిథి, మ.1.30, రా.08.30: ప్రముఖ రెస్టారెంట్‌లో ఆహారవీధిలో, మ.2.00: చోటా చెఫ్ - ఎగ్ పకోడి, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - గుళ్ళ శనగపప్పు జంతికలు & ఆవల్ పుట్టు, మ.2.45: పదండి విందుకు – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15, రా.7.30: డిజైనర్ డిష్ – తెరియాకు చికెన్, సా.5.00: స్నాక్స్ – టొమాటో పాస్తా, రా.7.00: మమ్మీస్ కిచెన్ – మ్యాకోరోని చీజీ బాల్స్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో – ఓట్స్ & వెజిటబుల్ బ్రాత్ & ఓట్స్ లీఫి ఆలూ పరోట, రా.10.15: చోటా చెఫ్ – ఎగ్ పకోడి.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: శ్రీ మహాగణపతి, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: హెపటైటిస్ బి, సి... **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ చింతామణి గణేశ్ స్వామి ఆలయం, ఉజ్జయిని, మధ్యప్రదేశ్, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: హరీష్ హండే, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: శ్రీ మహాగణపతి, 01-00 ఈటీవీ 360⁰, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర: శ్రీ వేంకటరమణ దేవస్థానం, మంజుగుని, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: హెపటైటిస్ బి, సి... 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: హరీష్ హండే, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 20-08-2017

SVBC — **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వెంకటేశ్వర వైభవం, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 అరసవెల్లి - డాక్యుమెంటరీ, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భావయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 భరతోత్సవం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

భక్తి TV — **ఉదయం:** 06-00 శ్రీగణేశసహస్రం, 06-30 శ్రీలక్ష్మీసహస్రం, 07-00 అర్చన, 07-30 మంత్రపుష్పం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 వారఫలం, 09-30 ధర్మక్షేత్రం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం..జీవననాదం, **సాయంత్రం:** 05-30 శ్రీగణేశ సహస్రం, 06-00 శ్రీలక్ష్మీసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 వేదం.. జీవననాదం, 08-00 వారఫలం, 09-00 ధర్మక్షేత్రం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు — ఉదయం: 06-30 టెలీ షాపింగ్, 07-30 శ్రీకరం శుభకరం, 08-00 డా.సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: పూజ, మధ్యాహ్నం: 12-00 శ్రావణ లక్ష్మీ ఈవెంట్ రిపీట్, 03-00 సినిమా: పండగచేస్కో, సాయంత్రం: 06-00 సినిమా: విన్నర్, 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 పెళ్లిపుస్తకం, 10-30 పోలీస్ డైరీ, 11-30 చిత్రపురి.

మా — ఉదయం: 07-00 ఫిల్మ్‌బేస్డ్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: 24, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: జనతా గ్యారేజ్, 03-00 సినిమా: సర్దార్ గబ్బర్‌సింగ్, **సాయంత్రం:** 06-00 62వ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్, 09-00 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ (రిపీట్).

జెమిని — ఉదయం: 06-00 నిత్యారాధన, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 సినిమా: కితకితలు, 10-20 సినిమా: నరసింహ, **మధ్యాహ్నం:** 02-10 సినిమా : కరెంట్ తీగ, **సాయంత్రం:** 04-50 సినిమా: రేస్ గుర్రం, **రాత్రి:** 08-30 నం.1 యారి విత్ రానా, 10-30 సినిమా: శ్రీఆంజనేయం.

HBO — ఉదయం: 06-00 ఆల్‌మోస్ట్ హీరోస్, 07-35 మిషన్: ఇంపాజిబుల్ రోగ్ నేషన్, 09-49 కుంగ్ ఫూ పాండా , 11-25 స్పై కిడ్స్ 2 ఐస్‌ల్యాండ్ ఆఫ్ లాస్ట్ డ్రీమ్స్, 01-21 13 అవర్స్, మధ్యాహ్నం: 03-55 స్టార్ ట్రెక్ ఇన్‌టు డార్క్‌నెస్, **సాయంత్రం:** 06-17 ది డార్క్‌నైట్, **రాత్రి:** 09-00 పాన్, 11-00 ఘోస్ట్ రైడర్ : స్పిరిట్ ఆఫ్ వెంగెన్స్

STAR MOVIES — ఉదయం: 06-15 బ్యాటిల్ ఎర్త్, 07-39 టామ్ యుమ్ గూంగ్ 2, 09-45 ది ఇన్‌క్రెడిబుల్స్, మధ్యాహ్నం: 12-04 ఐస్ ఏజ్: కొలిజన్ కోర్స్, 01-57 మేజ్ రన్నర్: ది స్కార్చ్ ట్రయల్స్, **సాయంత్రం:**04-36 హోమ్ ఎలోన్ 3, 06-51 కుంగ్ ఫూ హస్టిల్, **రాత్రి:** 09-00 ది అమేజింగ్ స్పైడర్ మ్యాన్ 2, 11-59 పెర్సి జాక్సన్& ది ఒలంపియన్స్: ది లైటింగ్ థీఫ్.

WB — **ఉదయం:** 06-00 మార్స్ అటాక్, 07-35 లెతల్ వెపన్, 09-21 గ్రోన్ అప్స్, 11-03 మ్యాడ్ మ్యాక్స్ 2 : ది రోడ్ వారియర్, **మధ్యాహ్నం:** 12-40 బి సమ్‌బడి, 02-16 ఎంటరేజ్, 03-52 రెడ్ 2, **సాయంత్రం:** 05-49 సీడన్ రెక్స్, **రాత్రి:** 07-00 అరౌండ్ ది వరల్డ్ ఇన్ 90 డేస్, 09-00 మిస్టర్ గో, 11-18 స్ట్రీట్ ఫైటర్: ఏసియన్స్ ఫిస్ట్.

StarGOLD — **ఉదయం:** 06-45 జిడ్డి, 09-50 సింగం రిటర్న్స్, **మధ్యాహ్నం:** 12-55 ది ఘాజీ అటాక్, 03-35 షోలే, **రాత్రి:** 08-00 ధ్రువ, 11-20 దబంగ్.

పొద్దుతిరుగుడు సాగులో మెలకువలు

పొద్దుతిరుగుడు పంటను నీటివసతి ఉన్న చోట సంవత్సరం పొడవునా పండించవచ్చని మండల వ్యవసాయ విస్తరణాధికారి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఖరీఫ్‌లో ఆగస్టు చివరి వరకు విత్తుకోవచ్చన్నారు. వేరుశనగ, నువ్వుల నూనె కన్న పొద్దుతిరుగుడు నూనె శ్రేష్ఠమైందన్నారు. వార్నిష్, సబ్బులు, కలప పరిశ్రమల్లో ఈ నూనెను అధికంగా వినియోగిస్తున్నారు. నూనె తీసిన పిండి పశువుల దాణాగా ఉపయోగించుకోవచ్చు. ఇసుక నేలలు, నల్లరేగడి, ఒండ్రు నేలలు అనుకూలంగా ఉంటాయి. నీరు నిల్వని తటస్థ భూములు దీని సాగుకు శ్రేష్ఠం.



రకాలు: మోర్డన్, ఎ.పి.యస్.హెచ్- 8, 11, బి.ఎస్.హెచ్- 1, కె.బి.ఎస్.హెచ్- 1, ఎంయస్.ఎఫ్.హెచ్- 17 అనువైనవి. 85 నుంచి 100 రోజుల్లోపు పంట చేతికి వస్తుందన్నారు. మొక్కలు 120 నుంచి 150 సెం.మీ. ఎత్తు పెరుగుతాయి. 41 నుంచి 43 శాతం నూనె ఉంటుంది. చిరుధాన్యాలు, అపరాలు మొదలైన పంటలతో పంటమార్పిడి చేయవచ్చు. భూమిని నాలుగు, ఐదుసార్లు బాగా దున్ని మెత్తటి దుక్కి తయారు చేసుకోవాలి. ఎకరాకు 2 కిలోల విత్తనం సరిపోతుంది. విత్తనాలను 12 గంటల పాటు నీటిలో నానబెట్టి తదుపరి 12 గంటలపాటు ఆరబెట్టాలి. కిలో విత్తనానికి 2, 3 గ్రాముల థైరమ్ లేదా కాప్టాన్ కలిపి విత్తనశుద్ధి చేయాలి.

విత్తే దూరం: తేలిక నేలలు 45×20 సెం.మీ., మధ్యస్థ నేలలు 45×30 సెం.మీ., బరువు నేలల్లో 60×30సెం.మీ. ఎడం ఉండేలా చూసుకోవాలి.

ఎరువులు : హెక్టారుకు 6 టన్నుల పశువుల ఎరువు వేయాలి. వర్షాధారపు పంటకు 60 కిలోలు వేయాలి ఇందులో 30 కిలోలను అఖరి దుక్కిలో, 30 రోజుల తదుపరి మిగిలిన 30 కిలోలను వేయాలి. భాస్వరం 60 కిలోలు, 30 కిలోల పొటాష్ వేసుకోవాలి.

నీటి యాజమాన్యం : ఎర్ర నేలల్లో 8 నుంచి 10 రోజుల వ్యవధిలో, నల్లరేగడి భూముల్లో 15 రోజుల వ్యవధిలో నీటి తడులు అందించాలి. నీటి తడులను మొగ్గ తొడుగు దశ, పువ్వు వికసించే దశ, గింజ కట్టు దశలో అందించాలి.

అంతరకృషి : పంట విత్తిన 15 నుంచి 20 రోజులు మొదలుకొని రెండు దఫాలు దంతులు తోలుకోవాలి. ఫ్లూక్లోరలిన్, బసాలిన్ లేదా పెండిమిథాలిన్ కిలో చొప్పున 200 లీటర్ల నీటిలో కలిపి మొలకెత్తడానికి ముందు పిచికారి చేయాలి. విత్తిన 10 నుంచి 15 రోజులకు కుదురుకు ఒక మొక్కను ఉంచి పైరును పలుచన చేయాలి.

– న్యూస్‌టుడే, సదాశివనగర్, కామారెడ్డి జిల్లా

వర్షాకాలం పశువుల్లో వచ్చే వ్యాధులు

వర్షాకాలంలో పశువులకు వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. వాటిని త్వరితగతిన గుర్తించగలితే ప్రాణాపాయం నుంచి తప్పించవచ్చని మండల పశువైద్యులు సత్యనారాయణ తెలిపారు. వర్షాలకు లేత పచ్చిగడ్డి విరివిగా లభించడంతో పారుడు వ్యాధి వస్తుంది. దీన్ని గుర్తించగానే సాధారణ మందులు ఇస్తే తగ్గిపోతుంది. వర్షాల ప్రారంభంలో పశువులకు ఎక్కువగా గొంతువాపు, జబ్బవాపు వ్యాధులు వస్తుంటాయి.



గాలికుంటు వ్యాధి

ప్రస్తుత వాతావరణానికి గాలికుంటు వ్యాధి సోకే ప్రమాదం ఉంది. ఈ వ్యాధి సోకిన పశువుల్లో జ్వరం 104 నుంచి 106 డిగ్రీలు ఉంటుంది. నోటి నుంచి స్రావాలు వస్తాయి. కాలిగిట్టలు, నోటిలో పుండ్లు వస్తాయి. దీంతో పశువు సరిగా నడవలేదు. మేత మేయలేదు. వ్యాధి సోకిన పశువును ఇతర పశువుల నుంచి వేరుచేసి ఉంచి టీకాలు వేయించాలి. పశువైద్యాధికారులు ఈ టీకాలను సెప్టెంబర్ నెలలో ఉచితంగా వేస్తారు.

న్యూమోనియా

పశువులు, గొర్రెలు, మేకలు అధిక తేమ ఉన్న వాతావారణంలో ఎక్కువ సమయం ఉండటం వల్ల జీవాలు న్యూమోనియా వ్యాధి బారిన పడుతుంటాయి. ఈ వ్యాధి సోకిన పశువులు, గొర్రెలు, మేకలు ఊపిరి తీసుకోవడానికి ఇబ్బంది పడతాయి. న్యూమోనియా నివారణకు పశువులను, జీవాలను పొడి వాతావరణంలో ఉండేలా చూడాలి. తేమ, చలిగాలులు తగలకుండా చర్యలు చేపడితే పశువులు సాధారణ స్థితికి వస్తాయి.